విశాలాంధ్ర చందా వివరాలు

| | ఏజెంట్లుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| నెల చందా | 9–20 | 9–80 |
| మూడు నెలలు | 27–60 | 29–40 |
| ఆరు నెలలు | 55–20 | 58–80 |
| సంవత్సరం | 110–40 | 117–60 |

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

VISALAANDHRA Phone No. 75301 ★★★★ Regd. No. H/VJ47

# విశాలాంధ్ర

704736

సంపుటి 26 సంచిక 356 | విజయవాడ 23—4—1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

కండ్లకు రక్షణకలిగించి అందమును ఇనుమడింపజేయును
దర్బారు కాటుక (రిజిస్టర్డు)
RAMBIR COMPANY
దర్బారు కాటుక, తిలకం
తయారు చేయువారు :
రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.
ఏజెంట్లు : శ్రీ వెంకటేశ్వర ట్రేడింగ్ ఏజెన్సీస్, విజయవాడ-1. ఫోన్: 71462.

# ప్రభుత్వరంగంపై పెద్దలధ్వజం

## — చంద్రశేఖర్ నిరసన

లక్నో, ఏప్రిల్ 22

ప్రభుత్వ రంగాన్ని పెంపొందించనిదే ఎలాంటి అభివృద్ధి సాధ్యంకాదని జనతాపార్టీ నాయకులు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

ప్రభుత్వరంగం "కొందరు" ధ్వజమెత్తడాన్ని ఆయన నిరసించారు. ఆయా పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదార్లు, గుత్త పెట్టుబడిదార్ల హక్కులను ప్రభుత్వరంగం గుంజుకుంటున్నదన్న అభిప్రాయంసృష్టించే యత్నం జరుగుతోంది. ఇది వాస్తవ విరుద్ధం. ప్రభుత్వరంగమనేది సైద్ధాంతిక రాజకీయ కారణాలవల్ల తెచ్చిపెట్టిందికాదు అని మన ఆర్థికావసరం.

ఆర్థిక రంగంలో ప్రైవేటు పరిశ్రమలు వెనకాముందాడుతున్నచోట ప్రభుత్వరంగం అడుగుపెట్టింది లాభాలు చాలా తక్కువగా ఉన్న పరిశ్రమల్లో భారీ పెట్టుబడి పెట్టింది.

ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి సాయంతో దేశంలోని పారిశ్రామికవేత్తలు తమ సొంత సామ్రాజ్యాలు విస్తరించారు. అంతులేని లాభాలు పొందారు. అయినప్పటికీ ఆర్థిక వ్యవస్థ ప్రతిష్ఠంభనకు ప్రభుత్వ రంగమే కారణమంటూ ఎప్పుడూ నిందిస్తున్నారు.

"కొందరు" ఆనాడుకూడా ఆ పాత పాట పాడడం ఘోరం. ప్రభుత్వ రంగాన్ని అప్రతిష్టపాల్జేయడానికి వారు కృతనిశ్చయులైనట్లున్నారు. ఆ దారుణమైనకుట్రను బహిర్గతం చేయాలి ప్రజాతంత్ర క్రమం ద్వారా, ఆర్థికాభివృద్ధి సామాజిక మార్పు కోరుకునే ప్రభుత్వం ఆ ప్రభుత్వరంగాన్ని విస్తరించలేదు.

మరింత ఉత్పత్తికై శ్రామిక ప్రజలను ఉత్తేజితుల్ని చేయాలంటే ప్రభుత్వరంగ ఆధిపత్యం కొనసాగించడం అవసరం. ప్రభుత్వరంగాన్ని భగ్నం చేసే ఎలాంటి యత్నమైనా విఫలంకాక తప్పదు.

ప్రైవేటు రంగం న్యాయమైన పాత్రను ఎవ్వరూ నిరాకరించరు. అయితే ప్రభుత్వ రంగాన్ని పణంగా పెట్టి ప్రైవేటురంగానికి సౌకర్యాలివ్వడం జాతీయ ప్రయోజనాలగా భిన్నమైనది. పైగా చివరికి ప్రైవేటురంగానికి ఇది నష్టం కలిగిస్తుంది. దీర్ఘకాలిక ఆర్థిక ప్రతిష్ఠంభనకు దారితీస్తుంది.

అత్యవసర సరుకులను న్యాయమైన ధరలకు అందించాలంటే ప్రభుత్వరంగం సహకార రంగం కలిసి వినిమయ సరుకుల ఉత్పత్తిచేయాలి దేశంలో చాలాకాలంవరకూ అత్యవసర సరుకుల కొరత రానీది, ప్రజల కనీసావసరాలు తీర్చాలంటే వినిమయ సరుకుల ఉత్పత్తి ప్రాధాన్యతలను నిర్ణయించాలి అత్యవసర సరుకుల వినిమయం పంపకంలో కొంత క్రమశిక్షణ విధించాలి ఉత్పత్తి వినిమయం, పంపకంపై మనకు ముందుగా పథక ఉండాలి. కేవలం లాభాలు వచ్చే సరుకులనే ఉత్పత్తి చేస్తే ఇది సాధ్యంగాదు.

దురదృష్టకరమేమంటే ప్రైవేట్ రంగం ఇంతవరకూ ఈ పరిగణనను అధిగమించలేదు.

అనువన్న మార్గంలో ఆర్థిక రంగాన్ని నడిపించేందుకు ఆదేశమిచ్చే యంత్రాంగాన్ని ప్రభుత్వం రూపొందించాలని అన్నారు.

# చరణ్‌సింగ్ డిమాండ్ రాజ్యాంగ విరుద్ధం

## —ఇది ఎన్నడూ లేనిదని సిద్ధార్థశంకర్ రే

కలకత్తా ఏప్రిల్ 22

9 రాష్ట్ర శాసన సభల రద్దు, కొత్తగా ఎన్నికలకై కేంద్ర హోంమంత్రి పిలుపివ్వడాన్ని వ్యాఖ్యానిస్తూ "ఇది మున్నెన్నడూ లేనిది, రాజ్యాంగ వ్యతిరేకం. చట్ట విరుద్ధం" అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే అన్నారు.

అయితే కోర్టుకు వెళతారా ? అని ప్రశ్నించగా 'ఇప్పుడేమీ' చెప్ప లేను అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్‌కు సమాధానం రూపొందించి ఆమోదించిన మంత్రివర్గ ప్రత్యేక సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు దేశం ఆకాంక్షలకు భిన్నంగా లెజిస్లేచర్ ఆకాంక్షలున్నపుడు రద్దును అనుమతించాలంటూ శ్రీ చరణ్‌సింగ్ ఆశిస్తున్నారు. 1784లో మూడవజార్జి 1834 లో నాల్గవ జార్జి తమ రాచరిక హక్కులను వాడి యిలా చేశారు.

కానీ మంత్రివర్గం సలహాలేకుండా, లేక దానికి వ్యతిరేకంగా ఒక పార్లమెంటును రద్దు చేయడమనేది ఆధునిక చరిత్రలోనే లేదు

రాష్ట్రంలో కేంద్రం జోక్యం చేసుకోవడానికి ఆర్టికల్ 356 కింద అవకాశం వుంది.

అయితే రాష్ట్ర ప్రభుత్వం కొనసాగలేని పరిస్థితిలోనే కేంద్రం జోక్యం చేసుకోవాలి రాష్ట్రపతి గవర్నర్లకు అధికారమిచ్చేది కేవలం రాజ్యాంగమే. ఇక్కడ రాచరిక హక్కులకు తావులేదు.

మంత్రివర్గానికి లెజిస్లేచర్లో మెజారిటీ ఉన్నప్పటికీ ప్రజలు దానికి వ్యతిరేకమయితే మంత్రివర్గాన్ని తొలగించవచ్చునని చరణ్‌సింగ్ తెచ్చిన సిద్ధాంతాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం కేవలం లెజిస్లేచర్‌కే బాధ్యత వహిస్తుందనీ మరెవ్వరికీ కాదని ఆర్టికల్ 164 స్పష్టంచేస్తుంది. స్పష్టమైన మెజారిటీ ఉన్నంత కాలం దాన్ని రద్దు చేయడానికి ఆస్కారం లేదన్నారు.

చరణ్‌సింగ్ సిద్ధాంతం చాలా ప్రమాదకరం ఎందుకంటే కేంద్ర మంత్రివర్గానికి లోక్‌సభకూ ప్రజల మద్దతు లేదని చెప్పి రాష్ట్రపతివాటి రద్దు చేయవచ్చు గవర్నర్లు కూడా అంతే చేయవచ్చు. చరణ్‌సింగ్ సిద్ధాంతంవల్ల తీవ్ర రాజ్యాంగ సమస్యలు తలెత్తాయి వచ్చే ఆగస్టులో రాష్ట్రపతి ఎన్నికకు కీలకమైన ఎలక్టోరల్ కాలేజ్‌గా ఉన్న రాష్ట్ర శాసనసభలను కేంద్రప్రభుత్వం రద్దు చేస్తుందని ప్రజలంటున్నారు. ప్రస్తుత శాసన సభల కాలాన్ని ఆరేళ్ళ నుండి ఐదేళ్ళకు తగ్గించడానికి ఇటీవల వారు చేసిన రాజ్యాంగ సవరణనే వారు కాలదన్నడానికి యత్నిస్తున్నారు

లోక్‌సభ ఎన్నిక సమస్యలు జాతీయ స్థాయివి కాగా శాసనసభ ఎన్నిక సమస్యలు కేవలం స్థానికమైనవి. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ లేక రాష్ట్ర ప్రభుత్వం ఉండాలా వద్దా అన్న సమస్య లోక్‌సభ ఎన్నికలో ఉత్పన్నం కాలేదు కనుక ఈ సమస్యను ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టుకు నివేదించాలి

ఒకనాడు చట్టరాహిత్యం రు 40 కోట్ల లోటు బడ్జెటులు ఈ రాష్ట్రం యిప్పుడు శాంతి భద్రతలతో వరుసగా మూడు మిగులు బడ్జెట్లతో ఆర్థిక పునరుజ్జీవం పొందిందన్నారు

### ఎండల్లో ఎన్నికలా ?

మండు టెండల్లో ఎన్నికల కోసం జనతా పార్టీ ఎందుకు తొందర పడాలని కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ వి. పి. సాఠే నిన్న నాగపూర్‌లో అన్నారు.

అసెంబ్లీలు, పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఇంకా పూర్తి కావలసి వుంది.

ముఖ్య ఆర్థిక కార్యక్రమాలను కేంద్రం రూపొందించాల్సి వుంది.

జనతా ప్రభుత్వాన్ని ఏ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమూ వ్యతిరేకించడంలేదు. రాష్ట్రపతి ఎన్నికలలో కూడా ఒక అవగాహనకు రావచ్చు. కేంద్రంలో రాష్ట్రంలో విభిన్న రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నపుడు ఆరోగ్యకరమయిన కేంద్ర రాష్ట్ర సంబంధాల ఫెడరల్ స్వరూపంపై ఏర్పరచవలసిన తరుణమిది. కాంగ్రెసుపార్టీ సహకరిస్తూంటే జనతాపార్టీ సంఘర్షించడం విచారకరం. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలలో జనతాపార్టీ మెజారిటీ కోల్పోతే కేంద్రంలో వారు రాజీనామా చేస్తారా ? అని ప్రశ్నించారు.

### కృష్ణకాంత్ సమర్థన

అసెంబ్లీల రద్దు తప్పు కావచ్చు కానీ, ప్రస్తుత పరిస్థితిలో అది సమర్థనీయమేనని జనతాపార్టీ నాయకులు శ్రీ కృష్ణ కాంత్ నిన్న చండీగఢ్‌లో అన్నారు.

ఎన్నికయిన కాలానికి మించి ప్రస్తుత అసెంబ్లీలు ఉన్నాయన్నారు రాష్ట్రపతిపాలన విధిస్తే అది ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికే గాని గతంలో కాంగ్రెసు చేసినట్లు తాము జనతా పాలన విస్తరించడానికి కాదన్నారు. భవిష్యత్‌లోకూడా రాష్ట్రపతి పాలనను దీర్ఘ కాలికంగా విధించబోమన్నారు.

దక్షిణరాష్ట్రాల్లో కూడా ఎన్నికలజరపాలి. వెల్లువ తమకు అనుకూలంగా ఉందని ముఖ్యమంత్రులనుకునే పక్షంలో ప్రజల తీర్పును కోరడానికి వారు వెనకాడ రాదన్నారు.

### ధర్మవీర సిన్హా విమర్శ

చరణ్‌సింగ్ ప్రతిపాదన ప్రజలను దగా చేసే దుష్టయత్నమనీ జనతాపార్టీ రాజకీయ అవసరాలు తీర్చుకోవడానికి అడ్డొక సన్నాగమనీ కేంద్ర సమాచార ప్రసారశాఖ మాజీ మంత్రి ధర్మవీర సిన్హా నిన్న పాట్నాలో అన్నారు.

దేశవ్యాపితఎన్నికల్లో ఘనవిజయంసాధించినపుడు అమెరికా అధ్యక్షుడుకేనడీ రూజ్వెల్ట్ గానీ ఐసన్‌హోవర్ గానీ రాష్ట్ర గవర్నర్లను రాజీనామా చేయాలని కోరలేదన్నారు.

# లక్నోలో యూత్‌కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసులదాడి

లక్నో, ఏప్రిల్ 22

ఢిల్లీ నుంచి నిన్న యిక్కడికి వచ్చిన హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు మెమొరాండం ఇచ్చేందుకు వెళ్ళిన తమ కార్యకర్తలను పోలీసులు కొట్టి అరెస్టు చేసినందుకు ఉత్తరప్రదేశ్ యూత్ కాంగ్రెసు నిరసన తెలిపింది.

రాష్ట్ర శాసనసభల రద్దును ఆ మెమొరాండం వ్యతిరేకించింది. అరెస్టులు కాని, కొట్టడంగాని ఎక్కడా జరగలేదని జిల్లా అధికార్లు ప్రకటించారు. శ్రీ చరణ్‌సింగ్ కారుకు దారి ఏర్పరిచేందుకు యువకులను పక్కకు నెట్టామనీ, ఒక కార్యకర్తను ప్రశ్నించామనీ అన్నారు.

### శ్రీ బారువాకు హైకోర్టు నోటీసు

జమ్మూ, ఏప్రిల్ 22

భారత న్యాయవ్యవస్థపై దూషణలతో కూడిన వ్యాఖ్యలు చేసినందుకు కోర్టు ధిక్కారణ క్రింద ఎందుకు చర్యలు తీసుకోరాదో తెలియజేయాలని కాంగ్రెస్ మాజీఅధ్యక్షులు శ్రీ డి కె. బారువాకు జమ్మూకాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జె కె. కొత్వాల్ నోటీసులు జారీచేశారు. మే31న శ్రీ బారువా కోర్టు ముందు హాజరుకావలసి వుంది.

స్థానిక అడ్వొకేట్ శ్రీ జి డి శర్మ 1976 నవంబరులో దాఖలుచేసిన పిటిషన్‌పై న్యాయ స్థానం ఈ నోటీసులు జారీ చేసింది.

అత్యవసర పరిస్థితి కాలంలో 1976 అక్టోబరులో శ్రీ బారువా ఢిల్లీలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ భారత న్యాయ వ్యవస్థ అవినీతికి ఆలవాలంగా వుందని, న్యాయ స్థానాలు అవినీతికంటే హీనంగా తయారయ్యాయని వ్యాఖ్యానించారు.

# ఎమర్జెన్సీకాలంలో చేర్చుకోబడిన యువజన కాంగ్రెస్ సభ్యత్వం రద్దు

## —శ్రీ దాస్‌మున్షీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

అత్యవసరపరిస్థితి కాలంలో చేర్చుకోబడిన మొత్తం యువజన కాంగ్రెస్ కార్యకర్తల సభ్యత్వాన్ని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రియరంజన్‌దాస్‌మున్షీ నిన్న రద్దు చేశారు.

ప్రతి రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న సభ్యత్వ పరిశీలనకమిటీ సభ్యత్వాన్ని పరిశీలించేదాకా ఈ రద్దు అమలులో వుంటుందని ఇక్కడ విడుదలచేసిన ప్రకటనలో తెలిపారు.

సభ్యత్వ పరిశీలన కమిటీలలో సీనియర్ యువజన కాంగ్రెసు నాయకులు, కాంగ్రెస్ నాయకులు వుంటారని ప్రకటన తెలియ చేసింది.

కార్యకర్తల వ్యక్తిగత జీవితం, సైద్ధాంతిక నిబద్ధత, నాయకత్వ లక్షణాలను దృష్టిలో వుంచుకొని మొత్తం యువజన కాంగ్రెసును పునర్వ్యవస్థీకరించడం జరుగుతుందని ప్రకటన తెలిపింది.

రాజస్థాన్, బీహార్, ఒరిస్సా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, జమ్మూ - కాశ్మీర్‌లలో యువజన కాంగ్రెసులు సక్రమంగా పని చేయడం లేదని అందుచేత మొత్తం పరిస్థితిని వెంటనే సమీక్షించవలసిన అవసరం ఏర్పడిందని ప్రకటనలో తెలిపారు.

ఏప్రిల్ 25 తరువాత శ్రీ మున్షీ పై రాష్ట్రాలన్నింటికి పరిశీలకులను పంప నున్నదని తెలిపింది. రాజస్థాన్‌కు పంపిన పరిశీలకుని నుండి ప్రాథమిక నివేదిక అందింది. మరికొన్ని రాష్ట్రాలనుండి యువజన కాంగ్రెస్ కేంద్ర కార్యాలయానికి ఫిర్యాదులు అందాయని వాటిని త్వరలో సామరస్య పూర్వకంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపింది.

### సంజయ్ గాంధీ సభ్యత్వంపై వివరణ

సంజయ్‌గాంధీ కాంగ్రెసు పార్టీ ప్రాథమిక సభ్యుడు కూడా కానందున యువజన కాంగ్రెసు నేషనల్ కౌన్సిల్‌కు ఆయన నామినేషన్ చెల్లదని యువజనకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాస్‌మున్షీ నిన్న వెల్లడించారు.

అత్యవసర పరిస్థితి కాలంలో భారత యువజన కాంగ్రెసు పేరును దుర్వినియోగపరచి తద్వారా పార్టీకి, అప్పటి ప్రభుత్వానికి అత్యధిక హాని కల్గించిన వ్యక్తులను, కారణాలను కనుగొనేందుకు యువజన కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం విచారణ నిర్వహించాలని కూడా ఆయన ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

దీనికి సంబంధించి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ నెల 25 న ప్రకటించడం జరుగుతుందన్నారు.

అందువల్ల శ్రీ గాంధీకి యువజన కాంగ్రెసుతోను, దాని కార్యకలాపాలతోను ఎటువంటి సంబంధం లేదన్నారు.

### ప్రత్యక్ష పన్నుల బోర్డు అధ్యక్షులుగా నారాయణ్

న్యూఢిల్లీ. ఏప్రిల్ 22

ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు సభ్యులు శ్రీ సురేంద్ర నారాయణ్ బోర్డు అధ్యక్ష పదవిని నిన్న స్వీకరించారు

శ్రీ నారాయణ ఇండియన్ రెవిన్యూ సర్వీసుకు చెందినవారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. యన్. వాంఛూ అధ్యక్షతన గల ప్రత్యక్ష పన్నుల పరిశీలన కమిటీ కార్యదర్శి.

### బంగ్లా ప్రభుత్వంచే 11మంది రాజకీయ డిటెన్యూల విడుదల

ఢాకా, ఏప్రిల్ 22

బంగ్లాదేశ్ పార్లమెంటు మాజీ స్పీకర్ అబ్దుల్‌మాలెక్ ఉకిల్‌తోసహా 11 మంది రాజకీయ డిటెన్యూలను తక్షణం విడుదల చేస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది

అవామీలీగ్ ప్రముఖ నాయకులు, కీ॥ శే॥ షేక్ ముజిబుర్ రహమాన్ మంత్రివర్గ సభ్యులు అయిన శ్రీ ఉకిలిను గత సంవత్సరం నవంబరులో అరెస్టుచేశారు.

నేడు విడుదలచేయబడిన వారిలో అవామీ లీగ్ మాజీ పార్లమెంటు సభ్యులు సంపత్ బాహ, బేగం మతియాచౌదరి (ముజఫర్ వర్గం) లు ఉన్నారు.

బంగ్లాదేశ్ ఆవిర్భవించినవెంటనే సైనిక తిరుగుబాటుకు నాయకత్వం వహించిన పెకింగ్ అనుకూలవర్గం నాయకుడు నిన్న విడుదలచేసినవారిలో వున్నారు. వారిలో అబ్దుల్ మాటిన్, వహీదుల్ రహమాన్, ఆయన భార్య వున్నారు.

### పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి మద్రాస్ రాక

మద్రాసు, ఏప్రిల్ 22

పశ్చిమ జర్మనీ విదేశాంగశాఖ మంత్రి హన్స్. డిట్రిచ్ జెన్షర్ తనభార్యతోసహా నేటి ఉదయం ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చారు.

ఆయనవెంట భారతదేశంలోని పశ్చిమ జర్మనీ రాయబారి డా॥ డిర్క్ ఆన్‌కెన్ కూడా వున్నారు.

విమానాశ్రయంలో తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి. ఆర్. పణిక్కర్, పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఇ. ఎల్. స్ట్రేసీ మద్రాసులోని పశ్చిమ జర్మనీ కాన్సల్ జనరల్ లెంప్‌లాఫ్, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, మద్రాస్‌లో వుంటున్న జర్మనీ దేశస్థులు స్వాగతం చెప్పారు.

# తిరిగి డి. ఎం. కె.లో చేరే ప్రశ్నే లేదు

## —శ్రీ నెడుంచెజియన్ ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 22

డి. ఎం కె లో తిరిగి చేరబోనని ఇటీవల రాజీనామాచేసినపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. నెడుంచెజియన్ నేడు పునరుద్ఘాటించారు. వారం రోజులనుండి రహస్యంగావున్న ఆయన నేడు బయటికి వచ్చి పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగించారు.

కీ॥ శే॥ అన్నా దురై విధానాలు,సూత్రాల ప్రాతిపదికగా నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేయటానికిరేపు తాను, తనమిత్రులు నగరంలో సమావేశమౌతామని అన్నారు,

ఇతర పార్టీలతో నూతన పార్టీ సంబంధాలను తరువాత నిర్ణయిస్తామని చెప్పారు. తాము ఏర్పాటు చేయనున్న పార్టీ డి ఎం. కె, అఖిలభారత అన్నా డి.ఎం.కె ల కంటే ప్రగతిశీలమైందిగా వుంటుందని చెప్పారు.

1972 నుండి డి. యం. కె. క్రమ క్రమంగా ప్రజా తోడ్పాటును కోల్పోతున్నదని రాజీనామాకు కారణాలను వివరిస్తూ అన్నారు.

1973 లో జరిగిన దిండిగల్ లోక్‌సభ ఎన్నిక, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు, కోయంబత్తూరు నియోజకవర్గం ఉపఎన్నికలను ఆయన ప్రస్తావిస్తూ వీటిన్నింటిలో డి యం. కె. ఓడిపోయిందని అన్నారు. అయితే సార్వత్రిక ఎన్నికలలో తమ బలాన్ని తేల్చుకునేందుకు డి. యం. కె. కాలాన్ని వృధా చేసిందన్నాడు.

ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకొని పోయిందని చెప్పారు. ఈ విషయంపై నాయకత్వం తీవ్రంగా ఆలోచించగలదని భావించామని చెప్పారు. పార్టీ ఓటమికి ముగ్గురు అగ్ర నాయకులు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని తాను భావించానని అయితే ఇది అధ్యక్షులు కరుణానిధికి అంగీకారం కాలేదని చెప్పారు.

ఎన్నికల్లో గెలవటమే డి. యం. కె. ప్రధాన లక్ష్యంకాదన్న శ్రీ కరుణానిధి అభిప్రాయంతో తాను ఏకీభవించటం లేదని అన్నారు.

రాజకీయ పార్టీల పటుత్వానికి కొలబద్ద ఎన్నికలు మాత్రమేనని చెప్పారు. ఎన్నికల్లో ఓటమి ప్రజలు పార్టీనిపూర్తిగా తిరస్కరించారని భావించ నక్కర లేకపోయినప్పటికి, వరుసగా ఓటమి సంభవించినపుడు వాస్తవాలను చూడకుండా కళ్ళు మూసుకోరాదని అన్నారు.

తమిళనాడు లోక్‌సభ ఎన్నికలలో జనతా పార్టీ ఓడిపోవటానికి గ్రామీణ ప్రజలలో రాజకీయ చైతన్యం లేకపోవడం, సినిమా మోజు, రాష్ట్రమాజీ గవర్నరు శ్రీ సుఖాడియా పక్షపాత వైఖరి, కొన్ని విధానాలు డబ్బు బలం కారణమని అన్నారు.

గత 28 సంవత్సరాలలో డి. ఎం. కె ప్రజలను చైతన్య వంతులను చేయటంలో విఫలమైందని అంగీకరించారు.

డి. ఎం. కె. ప్రభుత్వాన్ని ఏకపక్షంగా రద్దుచేయడం పార్టీనాయకుల డిటెన్షన్‌కు సంబంధించి డి. ఎం. కె. ప్రచారం ప్రజలను ఆకట్టుకోలేదని అన్నారు, ఒకవేళ మేముడబ్బు యిచ్చినా ప్రజలు యితర పార్టీకే ఓటు చేసేవారని" అన్నారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇంతకంటె మరో విధంగా జరగరాదని చెప్పారు. అందుచేత తాను తన స్నేహితులు కొంత మంది పార్టీని శుద్ధి చేయాలని భావించామని దీనివల్ల కొంత పరిస్థితిమెరుగుపడవచ్చునని భావించామని అన్నారు.

ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో డి. యం. కె. వ్యతిరేక, కరుణానిధి వ్యతిరేకత వుందని చెప్పారు.

అవినీతి ఆరోపణలు డి. యం. కె. ఓటమికి దోహదం చేశాయా అని ప్రశ్నించగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం డి.యం.కె. ఒక్కటే కాదని అన్నారు.

# పాక్‌లో ప్రాథమికహక్కులరద్దు

## నేర విచారణకు ప్రత్యేక సైనిక కోర్టులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

పాకిస్థాన్‌లో మార్షల్‌లా విధించిన తర్వాత కరాచీ డివిజన్, హైదరాబాద్, లాహోర్ జిల్లాలలో ప్రజలు కోర్టుకువెళ్లే ప్రాథమిక హక్కును రద్దుచేసినట్లు పాక్ రేడియో నేడు తెలిపింది.

ఈ విషయమై నిన్న ఇస్లామాబాద్‌లో రాష్ట్రపతి ఉత్తర్వు జారీచేయబడింది.

సైన్యం కోర్టులను ఏర్పరచి నిందితులను శిక్షించేందుకు అధికారమిచ్చే విధంగా పాకిస్థాన్ సైనిక చట్టాన్ని సవరించారు.

అంతరంగిక కల్లోలం దృష్ట్యా దేశాని ముప్పు వాటిల్లిందని పాక్ ప్రభుత్వ ప్రకటన తెలిపింది. ఈ కల్లోలం వల్ల ప్రభుత్వ ప్రైవేటుఆస్తులకు అంతులేనినష్టంవచ్చింది. సామాన్య మానవుని ప్రాణానికి భద్రతలేదు, వాణిజ్య పరిశ్రమలు బాగా దెబ్బతినడంతో ఆర్థిక వ్యవస్థ కోలుకోలేనంతగా మూలపడిందని పేర్కొంది.

### త్వరలో రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు బృందం రాక

విశాఖపట్నం, ఏప్రిల్ 22

విశాఖపట్నంలో రు. 24 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సమగ్ర సముద్ర మత్స్య పరిశ్రమ ప్రాజెక్టుకు సహాయం చేసే విషయమై అధ్యయనం చేయడానికి త్వరలో ప్రపంచ బ్యాంకు బృందం ఆంధ్రప్రదేశ్‌కు రానున్నది.

మత్స్యశాఖడైరెక్టర్ శ్రీ ఎస్. నగరాజారావు, చేపల రేవు పెట్టుబడులకు సంబంధించి ముందుగా సర్వే జరిపే డైరెక్టర్ శ్రీ పి. యం. భక్త, కేంద్ర ప్రభుత్వ మత్స్య పరిశ్రమ డిప్యూటీ కమీషనర్ డా॥ మసీర్ ఇక్కడ విశాఖపట్నం పోర్టు ట్రస్టు అధికారులతో ఈ విషయమై చర్చలు జరిపారు.

ఈ అధ్యయన బృందం రు. 15కోట్ల వ్యయంతో కాకినాడలో నిర్మించనున్న చేపల రేవును కూడా సందర్శిస్తుంది. కాకినాడ చేపల రేవులో 150 యాంత్రిక పడవలకు సౌకర్యాలు కలుగచేయబడతాయి.

శ్రీ నగరాజారావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నంలో సమగ్ర సముద్ర మత్స్యపరిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టు ఏర్పాటుకు రు. 2 కోట్లు ప్రపంచ బ్యాంకు సహాయం కోరడం జరిగిందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా భావనపాడులో మరొక చేపల రేవును త్వరితంగా మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నదని తెలియచేశారు.

భారతదేశం వస్తున్న ప్రపంచ బ్యాంకు బృందం విశాఖపట్నం సముద్రయానానికి సహాయపడే విషయం మాత్రమే గాకుండా మిగతా రెండు యూనిట్ల విషయం కూడా పరిశీలిస్తుందని తెలియచేశారు.

కాకినాడలో రొయ్యల పెంపకం ప్రయోగ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రు. 18 లక్షలు మంజూరు చేసిందని, కరీంనగర్ చెరువుల్లో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి మత్స్య పరిశ్రమ అభివృద్ధి ఏజన్సీ రు. 8 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు.

మత్స్యశాఖకూడా కోస్తా ప్రాంతానికి, రాయలసీమ ప్రాంతానికి మరో రెండు అలాంటి పథకాలను రూపొందించిందని తెలిపారు.

# సంజయ్‌గాంధి, యు. పి. ముఖ్యమంత్రిపై ఫిర్యాదు: ఢిల్లీ కోర్టులో దాఖలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

నేరపరమైన కుట్ర, అధికార దుర్వినియోగం, ఆస్తి ధ్వంసానికి సంబంధించి శ్రీ సంజయ్‌గాంధీ ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ ఎన్. డి తివారి, మరో ఆరుగురు అధికార్లపై ఢిల్లీ కోర్టులో ఫిర్యాదు దాఖలు చేయబడింది,

గజియాబాద్‌కుచెందిన శ్రీరవీంద్రప్రకాశ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. కె. శ్రీవాత్సవ ముందు ఫిర్యాదు దాఖలుచేశారు. యువజన కాంగ్రెస్ నిధికి రు. 2 లక్షలు యివ్వాలని శ్రీ సంజయ్ గాంధీ డిమాండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

యు.పి. ముఖ్యమంత్రి శ్రీ తివారి మరో ఆరుగురు అధికారులు తన ఆస్తి విధ్వంసం చేయటానికి కుట్రపన్నారని చెప్పారు.

శ్రీ శ్రీవాత్సవ ఫిర్యాదును నమోదు చేసుకొని సాక్ష్యాల సేకరణకు ఏప్రిల్ 30 తేదీన నిర్ణయించారు.

గజియాబాద్‌లో తనకు 110 ఎకరాల భూమి వుంది. 1976 మార్చి 12 వరకు అది నా స్వాధీనంలో వుంది. 1960లో ప్రభుత్వం ఈభూమిని స్వాధీనం [illegible] చింది. అయితే సుప్రీంకోర్టు [illegible] నానికి సంబంధించిన [illegible] 1972 లో కొట్టివేసింది.

1974 రాష్ట్ర ప్రభుత్వం [illegible] చట్టాన్ని సవరించింది. [illegible] చెందిన భూస్వాధీన [illegible] భూమిని స్వాధీనం [illegible] న్నట్లు 1976 జనవరిలో [illegible] ఈ సందర్భంగా నేను [illegible] వున్న ముఖ్యమంత్రి శ్రీ [illegible] కొని తన భూమికి [illegible] దని తెలిపాను. [illegible] భూమి స్వాధీనాన్ని [illegible] కోరికి. ఉత్తర్వులు [illegible] అయితే ముఖ్యమంత్రి [illegible] శ్రీప్రకాశ్ తన ఫిర్యాదులో [illegible] న్నారు.

### ఢిల్లీ పాలనాయంత్రాంగం వికేంద్రీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఢిల్లీ పాలనా యంత్రాంగాన్ని వికేంద్రీకరించ నున్నారు.

ఈ విషయాన్ని తెలియచేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ డి. ఆర్. కోహ్లి నేడు వివిధ శాఖాధిపతులు, కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పరచారు. కేంద్ర స్థాయిలో యంత్రాంగం విధానాలను మాత్రమే రూపొందిస్తుంది. వివిధ శాఖల అధిపతులు తమ స్థాయిలో ఎక్కువ సమస్యలను పరిష్కరించవలసి వుంటుంది.

### నాగార్జున యూనివర్సిటీ సెనేట్‌సభ్యుల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 22

నాగార్జున యూనివర్సిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ 7 గురిని యూనివర్సిటీ సెనేట్ సభ్యులుగా ఛాన్సలర్ నియమించారు.

గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు మహిళల టి. ఇ. డి. కాలేజి, విజయవాడ యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్ ప్రభుత్వ కళాశాల, విజయవాడ లయోలా కాలేజి, గుంటూరు ఎ. సి. కాలేజి, గుంటూరు హిందూ కాలేజి విజయవాడ కాకరపర్తి భావనారాయణ కాలేజి ప్రిన్సిపాల్స్ సెనేట్ సభ్యులుగా నియమితు లయ్యారు.

మంగళగిరి మాజీ శాసన సభ్యులు శ్రీ తులాబందుల నాగేశ్వరరావు విజయవాడకు చెందిన డాక్టర్ యస్. సత్యనారాయణలను కూడా సెనేట్ సభ్యులుగా ఛాన్సలర్ నియమించారు.

### పాఠశాలల పని దినాలు 220 కి పునరుద్ధరణ

హైదరాబాద్, ఏప్రిల్ 22

పాఠశాలల పని దినాలను 220 కి పునరుద్ధరిస్తూ, సెకండరీ స్కూళ్ళకు 5½ పని గంటలు, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళకు 5 పని గంటలు నిర్ణయిస్తూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు స్టేట్ టీచర్స్ యూనియన్ ఒక ప్రకటనలో తెలిపింది.

పై ఉత్తర్వులను జారీ చేసినందుకు స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు.

# కేంద్రంచే స్మగ్లింగ్ వ్యతిరేక చర్యల సమీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

స్మగ్లింగ్, ఇతర ఆర్థిక నేరాలను అరికట్టటానికి సమర్థవంతమైన నూతన వ్యూహాన్ని రూపొందించే నిమిత్తం స్మగ్లింగ్ వ్యతిరేక చర్యలను కేంద్రప్రభుత్వం సమీక్షిస్తున్నది.

ఎక్సైజు, కస్టమ్స్ కేంద్రబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. జి. అబ్రోల్ సమాచార విలేకరికి పై విషయాన్ని నేడు తెలియజేశారు. ఆర్థిక నేరస్తులు వుపయోగించుకొనేందుకు అవకాశంగల చట్టపరమైన లోపాలను తొలగించడం కూడా సమీక్షలో ఒక భాగమని అన్నారు.

స్మగ్లర్లు ఉపయోగించే బోట్లను పట్టుకొనే నిమిత్తం బోట్ల సంఖ్యను పెంచుతామని, అలాగే కస్టమ్స్ సిబ్బందిని పునర్వ్యవస్థీకరిస్తామని అన్నారు.

అక్రమంగా ఆర్జించిన కోట్లాది రూపాయలను స్వాధీనం చేసుకొనే కార్యక్రమాన్ని ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు.

స్మగ్లరు విదేశమారక ద్రవ్యంను అక్రమంగా ఆర్జించిన వారి ఆస్తులను స్వాధీనం చేసుకొనే చట్టం క్రింద చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

స్మగ్లర్ల సంఘ వ్యతిరేక చర్యలలో పాల్గొనటాన్ని అనుమతించేదిలేదని లోక్‌సభలో ఆర్థిక మంత్రి ఇటీవల చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావించారు. స్మగ్లర్లను అనేక మందిని విడుదల చేయటమంటే వారు తిరిగి ఆ కార్యక్రమాలను చేపట్టేందుకు అనుమతించడం కాదని మంత్రి స్పష్టంగా తెలియచేశారని అన్నారు.

ఇంతవరకు వివిధ చట్టాల క్రింద అరెస్టు చేసిన 2 వేల మంది స్మగ్లర్లను విడుదల చేశామని, మరో 450 మంది డిటెన్షన్‌లో వున్నారని చెప్పారు.

చట్టంముందు అందరూ సమానులన్న సూత్రాన్ని దృష్టిలో వుంచుకొని న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశాన్ని కల్పించేందుకు స్మగ్లర్లను విడుదల చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఈ అవకాశాన్ని దుర్వినియోగంచేసే వీలులేకపోలేదని, అందుచేతనే నూతన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఇంకా డిటెన్షన్‌లో వున్నవారి కేసులను పరిశీలించాలని కేంద్రం ఆయా రాష్ట్రాలలోని సలహాబోర్డులకు సూచిస్తున్నదని అన్నారు.

### దేశంలో కనీసం రెండు వార్తా సంస్థలు

శ్రీ ఇరాని సూచన

బొంబాయి, ఏప్రిల్ 21

కనీస స్థాయిలో, ఆరోగ్యకరమైన పోటీ వుండాలంటే దేశంలో కనీసం రెండు వార్తా సంస్థలు వుండాలని "స్టేట్స్‌మెన్" పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. ఆర్. ఇరాని నేడు చెప్పారు.

సమాచార్ భవిష్యత్ స్వరూపం గురించి సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం నియమించిన 12 మంది కమిటీ సభ్యులయిన శ్రీ ఇరాని, ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని, కమిటీలో సభ్యుడైన తాను ఇంతకు మించి చెప్పరాదని అన్నారు.

ఇక్కడి అడ్వర్‌టైజర్స్ క్లబ్‌లో భారత ప్రజాసంబంధాల సంఘం ఏర్పరచిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

మనకు ఒకే ఒకవార్తాసంస్థ వున్నపుడు, దేశంలోని వార్తా పత్రికలో విదేశీ వార్తాసంస్థలిచ్చే వార్తలను తీసుకోవటాన్ని అనుమతించాలి అయితే ఇది పత్రికలకు విదేశీమారక ద్రవ్య సమస్యలను తెచ్చిపెడుతుంది అని ఆయనన్నారు.

### శ్రీ రవీంద్రవర్మ మద్రాసు రాక

మద్రాసు ఏప్రిల్ 22

కేంద్ర కార్మికమంత్రి శ్రీ రవీంద్రవర్మ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్రలేబర్ కమిషనర్ శ్రీ టి.వి అంథోని యితర అధికారులు స్వాగతం చెప్పారు.

విశాలాంధ్ర

1977 ఏప్రిల్ 23 శనివారం

# పాకిస్తాన్ సంక్షోభం

గత మార్చిలో పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి (పార్లమెంటుకు) ప్రాంతీయ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పాలక పార్టీ అయిన పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ ప్రధాని భుట్టో ప్రభుత్వం నిర్బంధ చర్యలకు, అన్యాయాలకు, అక్రమాలకు ఒడికట్టి తమ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకున్నదనీ, అలాంటి ఎన్నికలను గుర్తించేది లేదని 9 మితవాద పార్టీలతో ఏర్పడిన ప్రతిపక్ష పార్టీ పాకిస్తాన్ నేషనల్ అలయన్స్ (పి. యన్. ఎ.) ప్రకటించింది. అప్పటి నుండీ పాకిస్తాన్ అగ్నిగుండంగా మారిపోయింది. నిరసన ప్రదర్శనలు, సమ్మెలు, సహాయ నిరాకరణోద్యమంతో పాటు అన్నిరకాల ప్రతిఘటనోద్యమాలు కొనసాగుతున్నవి. కాల్పులు, కర్ఫ్యూ చివరకు ప్రధాన నగరాలైన కరాచి, లాహోర్, హైద్రాబాద్‌లలో మార్షల్‌లా (సైనిక శాసనం) ప్రకటించడం వరకు వచ్చింది.

ఇంతవరకు పోలీసు కాల్పుల్లో 200 మంది మరణించి వుంటారని అధికారులు అంగీకరిస్తున్నా యీ సంఖ్య వెయ్యి వరకు వెళ్ళినట్లు అనధికారుల పి. యన్. ఎ. వర్గాలద్వారా తెలుస్తున్నది. ఏమైనా పాకిస్తాన్‌లో యిలాంటి తీవ్రమైన ప్రమాదకరమైన పరిస్థితి యిదివరకెన్నడూ ఏర్పడలేదు వాస్తవం చెప్పాలంటే అంతర్యుద్ధ అంచులకు యీ దేశం నెట్టబడిందంటే అతిశయోక్తి కాజాలదు. ప్రధాని భుట్టో అనుసరించిన నిర్బంధ చర్యలు, ప్రజాతంత్ర వ్యతిరేక విధానాలు యీ పరిస్థితికి కొంత కారణం కాకపోవు. నేషనల్ అవామీ పార్టీల వంటి ప్రతిపక్ష పార్టీలను నిషేధించడం, ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించడం, కొందరినైతే ఎత్తుకపోవడం, తీరా ఎన్నికల్లో అక్రమ చర్యలకు పాల్పడడం వంటి వికృత చర్యలలో భుట్టో, ఆయన మంత్రివర్గానికి పూర్తి భాగస్వామ్యం లేకపోలేదు. ఈ ఎన్నికల ముందు కూడా భుట్టో అనుసరించిన ప్రజాతంత్ర వ్యతిరేక చర్యలు తక్కువేమీ కాదు. వీటన్నింటి పరాకాష్టయే నేడు పాకిస్తాన్‌లో నెలకొన్న అసాధారణ పరిస్థితులు.

ప్రధాని భుట్టో ముందు రాజీనామా చేయాలనీ, సైన్యం ఆధిపత్యాన తిరిగి జాతీయ, ప్రాంతీయ అసెంబ్లీలకు ఎన్నికలు జరిపించాలనీ, యీ క్రమం మినహా మరో మార్గం లేదనీ పి.యన్.ఎ. స్పష్టీకరిస్తున్నది. అది జరగకపోతే తెగిందాకా లాగడమే అనికూడా హెచ్చరిక చేస్తున్నది. ఎన్నికల కమిషన్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికైన నలుగురు పీపుల్స్ పార్టీ సభ్యుల ఎన్నికలను రద్దు చేయడం, మరి కొన్నింటిని అధికారికంగా ప్రకటించకుండా నిలుపుదల చేయడం వల్ల ప్రతిపక్ష పార్టీల ఆందోళనకు మరికొంచెం వూతం వచ్చింది. అలాగే స్పెయిన్, గ్రీస్ వంటి దేశాలలో రాయబారులుగా వున్న పూర్వపు సైనికాధికారులు, ముఖ్యులు రాజీనామా చేయడం వలనకూడా యీ ప్రతిఘటనోద్యమానికి బలం చేకూరింది. ఈ పరిణామాలన్నీ పాకిస్తాన్ సైన్యంలో గణనీయమైన భాగం భుట్టోకు వ్యతిరేకంగానూ, పి ఎన్.ఎ. ఆందోళనకు అనుకూలంగా జరుగుతున్నాయనీ కూడా చెప్పేవారు లేకపోలేదు.

ప్రధాని భుట్టో మాత్రం యిటీవల అనేక ప్రతిపాదనలు చేశాడు. ప్రాంతీయ అసెంబ్లీలకు తిరిగి ఎన్నికలు జరుపుతాననీ, వాటిలో తమ పార్టీ ఓడిపోతే జాతీయ అసెంబ్లీలకు ఎన్నికలు జరిపిస్తామనేవరకు వచ్చాడు. కానీ ముందు భుట్టో రాజీనామా చేస్తేనే సైన్యం అజమాయిషీ క్రింద తిరిగి ఎన్నికలు జరిగితేనే యీ ప్రతిష్టంభన ముగుస్తుందని పి యన్.ఎ. పట్టుబడుతున్నది. చట్టబద్ధమైన ప్రభుత్వంగా భుట్టో ప్రభుత్వాన్ని గుర్తించే సమస్యే లేదనిస్పష్టీకరిస్తున్నది. ఏమైనా తిరిగి పాకిస్తాన్‌లో సైనికనియంతృత్వం ఏర్పడే పరిస్థితులు కోరి తెచ్చుకోవడం ఎవరికీ శ్రేయస్కరం కానేరదు పీపుల్స్ పార్టీ అధినేత భుట్టో, పి. యన్.ఎ. నాయకులు సంయుక్తంగా చర్చలు జరుపుకోవడానికి వీలైన వాతావరణాన్ని భుట్టో కల్పించాల్సి వుంది. తద్వారా వచ్చే ఫలితమే పాకిస్తాన్ సంక్షోభానికి పరిష్కారం అవుతుంది.

## పత్రికలపై డి.ఎం.కె. దౌష్ట్యం

### —తమిళనాడు ప్రభుత్వ న్యాయవాది వాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

రాష్ట్రంలో పత్రికలను తన చెప్పు చేతల్లో పెట్టుకోవడానికి మాజీ డి ఎం. కె ప్రభుత్వం దుష్టవిధానాలను అనుసరించిందని తమిళనాడు ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఎన్ టి వానమామలై సర్కారియా కమిషన్‌కు చెప్పారు.

1972 సెప్టెంబరు 26 న రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కోత ప్రకటన చేసిందనీ. కోటాను మించిన పత్రికలకు విద్యుత్ ఉపసంహరించడం జరుగవచ్చునని తెలిపిందనీ, అయితే అన్ని పత్రికలు తమ కోటాకు మించి వాడుకున్నా. శ్రీ కరుణానిధిని విమర్శించిన పత్రికలకు వ్యతిరేకంగా మాత్రమే చర్య తీసుకోవడం జరిగిందని శ్రీ వానమామలై అన్నారు.

సెన్సార్ అనుమతిపొంది ప్రచురించిన వార్తలను కూడా అభ్యంతరకర విషయాల ప్రచురణ, అని వివాదాలోస్తూ పత్రికా వ్యతిరేకంగా ప్రదర్శనలను నిషేధాజ్ఞలున్నప్పటికీ పోలీసు బందోబస్తుతో ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

"ఆనంద వికటన్" పత్రిక నుండి క్షమాపణ పొందటానికి శ్రీ కరుణానిధి చేసిన ప్రయత్నం విషయం శ్రీ ఎం. కళ్యాణసుందరం తన అఫిడవిట్‌లో పేర్కొన్నారని శ్రీ వానమామలై వివరించారు.

పత్రికకు వ్యతిరేకంగా కొందరు రౌడీలను ఉసికొలపడం వలన ఆ పత్రిక క్షమాపణ చెప్పుకోక తప్పింది కాదన్నారు.

క్షమాపణ 1972 జూలై 2 వ తేదీ సంచికలో చెప్పుకున్న దన్నారు.

అదే విధంగా "అలై ఒసై" సాయుధ దాడులను శ్రీ కరుణానిధి జరిపించారని ఇందుకు సంబంధించి ఎన్నో సాక్ష్యాలున్నాయనీ, డి యం. కె. సాయుధ ముఠా దాడి చేసి ఆ పత్రికకు అపార నష్టం కలిగించిందని శ్రీ వానమామలై చెప్పారు.

శ్రీ కళ్యాణసుందరమ్ న్యాయవాది శ్రీ పార్‌పాండియన్ వాదిస్తూ మద్రాసు పోలీసు కమిషనర్‌ను మందలించారన్నారు.

సీనియర్ పోలీసు అధికారులు చట్టపర రక్షకులుగా కాకుండా విచ్ఛిన్నకారులుగా ప్రవర్తించారన్నారు.

## సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన

### ఉరవకొండ సబ్ తాలూకాలో

హైదరాబాద్, ఏప్రిల్ 22

అనంతపురం జిల్లా ఉరవకొండ సబ్ తాలూకాలోని విడపనకల్, మరో మూడు గ్రామాలకు సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకానికి రాయలసీమ అభివృద్ధి బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎన్. పి. వీరరాఘవులు నాయుడు ఈనెల 20 న విడపనకల్ గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి రు. 19 లక్షలు వ్యయమవుతుందని అంచనావేసినట్లు ఆయన చెప్పారు. ఈ పథకం సాధ్యమైనంత త్వరలో పూర్తికాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

రు. 1 70 లక్షల వ్యయంతో అమలు జరిపే లిఫ్ట్ యిరిగేషన్ పథకానికి కూడా ఇంద్రావతి గ్రామంలో ఆయన శంకుస్థాపన చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రెండు వందల ఎకరాలకు ఈ పథకంవల్ల లాభం కలుగుతుంది.

చిన్నకొత్తూరు గ్రామంలో రక్షిత నీటి సరఫరా పథకానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. కొత్తపల్లి గ్రామంలో ఓవర్‌హెడ్ టాంక్‌కు ఆయన శంకుస్థాపన చేశారు.

## ఈనెల 28 నుండి శ్రీ రుద్రేశ్వరరావు నిరాహారదీక్ష

### యన్. సి. సి. యూనిట్ల కొనసాగింపుకై

కర్నూలు, ఏప్రిల్ 22

రాష్ట్రంలోని యన్. సి. సి. యూనిట్లను రద్దు చేయాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని, అందుకుఅమోదించకపోయినట్లయితే ఈ నెల 28 నుండి తాను అమరణ నిరాహార దీక్షకు పూనుకుంటానని కర్నూలులోని యన్. సి. సి. యూనిట్లకు చెందిన సివిల్ ఉద్యోగుల కార్యాచరణ కమిటీ చైర్మన్ శ్రీ రుద్రేశ్వరరావు ప్రకటించారు.

పై నిర్ణయాన్ని పునఃపరిశీలించి ప్రస్తుతం మాదిరిగానే వాటి నిర్వహణను కొనసాగించాల్సిందిగా ఆయన ఒక టెలిగ్రాములో ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీకి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో 20 యన్. సి. సి. యూనిట్లు మే 1 నుండి రద్దవుతాయి. ఫలితంగా 220 మంది సివిల్ వుద్యోగులు రిట్రెంచ్ గావడమో, రివర్షన్ గావడమో జరుగుతుంది.

## సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌కు శంకుస్థాపన

### కల్యాణదుర్గంలో

హైదరాబాద్, ఏప్రిల్ 21

కల్యాణదుర్గంలో రు 1.5 లక్షల వ్యయంతో నిర్మించే సాంఘిక సంక్షేమ బాలుర హాస్టలుకు రాష్ట్ర పునరావాసశాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి శంకుస్థాపన చేశారు. ఈ హాస్టల్‌లో 60 మంది బాలురకు వసతి సౌకర్యం లభిస్తుంది. ఈ ప్రాంతంలో మంచినీటి కొరతవల్ల మంత్రి ఆందోళన వెలిబుచ్చుతూ కరువు నివారణ పనులకు రు. 4 లక్షలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు.

బలహీన వర్గాల ప్రజలకు 50 ఇళ్ళ స్థలాల పట్టాలను, భూమి పట్టాలనుకూడ శ్రీమతి లక్ష్మీదేవి పంపిణీ చేశారు.

(వి. వి.)

## నాగార్జున గ్రామీణబ్యాంక్ బ్రాంచి ప్రారంభోత్సవం

### రెబ్బవరం గ్రామంలో

మధిర, ఏప్రిల్ 21

మధిర తాలూకా రెబ్బవరం గ్రామంలో నాగార్జున గ్రామీణ బ్యాంకు బ్రాంచికి యీనెల 15 వ ప్రారంభోత్సవం జరిగింది:

రెబ్బవరం మిషన్ హాస్పిటల్ ఫాదర్ శ్రీ పాలెటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ కె. రామచంద్రరావు అధ్యక్షతన సభ జరిగింది. గ్రామీణ బ్యాంకు చైర్మన్ శ్రీ ఎన్. మధుసూదనబాబు ముఖ్య అతిధిగా హాజరై, ఇది 41వ బ్రాంచి యని, యీనెల చివరికోగా మరో 9 బ్రాంచీలు ఖమ్మం, నల్గొండజిల్లాలలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

జనరల్ మేనేజర్ శ్రీ పి. కె. టి. ఆచార్యులు బ్యాంకు ముఖ్యోద్దేశాలు తెలిపారు.

జిల్లా పౌర సంబంధశాఖాధికారి శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యం జిల్లాలో వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యక్రమాలు వివరించారు.

రెబ్బవరం "సమత" యువజన సంఘ సభ్యులు ఒక్కరోజున రు. 50 వేలు బ్యాంకులో డిపాజిట్ చేయుటకు మేనేజరుకు సహాయపడ్డారు. మేనేజరు శ్రీ కె. శ్రీ హరి వందన సమర్పణ చేశారు.

## ఉపాధ్యాయిని సహజాదేవి మృతిపై దర్యాప్తు జరపాలి!

అనకాపల్లి, ఏప్రిల్ 21

విశాఖపట్నం సరస్వతీ ఓరియెంటల్ హైస్కూల్ ఉపాధ్యాయిని శ్రీమతి సహజాదేవి అకాల మరణంవల్ల అనకాపల్లి పెద్ద రాజుపేట యు పి. స్కూలులో యీ నెల 17 వ ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యకర్తల సమావేశం గాఢ సంతాపం ప్రకటించింది.

ఆమె అకాల మృతికి దారితీసిన ఆర్థిక దుస్థితి కారణాలపై న్యాయమూర్తితో దర్యాప్తు జరిపించాలని, తక్షణమే ఆ పాఠశాలను స్వాధీనం చేసుకొని, పాఠశాల మేనేజరు అకృత్యాలపై విచారణ జరపాలని. ఏప్రిల్ 14 నుండి అమరణ నిరాహారదీక్ష చేస్తున్న యిరువురు ఉపాధ్యాయుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది.

రాష్ట్ర ఫెడరేషన్ కార్యవర్గం తీర్మానానుసారం రాష్ట్ర స్థాయి కార్యకర్తల ఉద్యమ అధ్యయన తరగతులు మే మూడవ వారంలో అనకాపల్లిలో జరపాలని తీర్మానించారు.

## పాలేరు ప్రాజెక్టుక్రింద చెరకు తోటలకు నీటి సరఫరా

### కలెక్టర్‌కు ఖమ్మంజిల్లా రైతు సంఘం మెమొరాండం

ఖమ్మం, ఏప్రిల్ 22

పాలేరు ప్రాజెక్టు క్రింద ప్రభుత్వం ప్రోత్సాహంతో నూతనంగా వేయబడిన చెరకు పైరుకు సక్రమంగా నీరందించని కారణంగా యిప్పటికే వందల యకరాల్లో వేసిన పైరు ఎండి పోయిందని. మిగిలిన పైరుకైనా సరిపోను నీరు సప్లయి చేయించంతోపాటుగా ఎండిపోయిన పైరుకు నష్టపరిహారం యిప్పించాలని కోరుతూ ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీ కర్నాటి కృష్ణయ్య జిల్లా కలెక్టరుకు ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ మెమొరాండంలో ఇంకా యీ క్రింది విధంగా వుంది.

పాలేరు ప్రాజెక్టు క్రింద నూతనంగా స్థాపించబోయే సహకార పంచదార ఫ్యాక్టరీ క్రింద యీ సంవత్సరం ప్రాజెక్టు ఏరియాలోని రెండు వేల యకరాలలో చెరకు పండించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అనుభవంలేని రైతులు యీ పైరు వేయుటకు అనుమానించి నిరాకరించినప్పటికి అధికార్లు రైతులకు అనేక విధాల ప్రోత్సాహాన్నిచ్చి వారికి కావలసిన అప్పులను సహకార సంఘాలద్వారా యిప్పించిన ఫలితంగా రైతుల నమ్మకంతో చెరకు పండించి మంచి ఫలితాలు పొందవచ్చునే ఆశతో యీ పైరు వేయుటకు పూనుకున్నారు.

యకరానికి సరిపోయే నారు తెప్పించేందుకు 6 వందల రూపాయలు సరిపోతవని మొదట అధికార్లు అంచనా వేసినప్పటికి వెయ్యి కిలోమీటర్ల దూరానవున్న నిజామాబాద్ ప్రాంతంనుంచి నారు తెప్పించి పొలం వద్దకు చేర్చేసరికి అది అంచనాకు మించి రు. 10 వందలదాకా అయింది, ఇది కాక యకరం 1కి నాటు కూలి 100, దుక్కిదున్ని దమ్ము చేయుటకు 2 వందలు, రసాయనిక ఎరువులు 250, కలుపుతీతకు 150, పశువుల ఎరువుతోలకం క్రింద 2 వందలు కలిసి ఒక యకరంలో నాటు వేయుటకు మొత్తంగా 2 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు.

రైతులు తమ భూములను దమ్ము చేసుకొని తయారుగా వున్నప్పటికి వారు అందదంలో ఆలశ్యం జరిగిన కారణంగా కొంత భాగం జనవరి లోనూ, కొంత ఫిబ్రవరిలో నాటువేస్తూ చివరకు మార్చి 10 వ తేదీతో పూర్తయింది.

నాటు వేసిన తరువాత నారు అందించడంలో అధికార్లు తమ బాధ్యతలను పూర్తిగా విస్మరించి జాప్యం చేసిన ఫలితంగా సకాలంలో నీరు అందని కారణంగా వందల యకరాలలో వేసిన నారు పూర్తిగా ఎండిపోయింది. మిగిలిన పైరుకు కూడా పాలేరు రిజర్వాయరులో ప్రస్తుతం వున్న నీరు సరిపోయేట్లుగా లేదని అధికార్లు చెప్పడంవల్ల రైతులు భయాందోళన చెందుతున్నారు.

కాబట్టి ప్రభుత్వం తక్షణమే జోక్యం కలిగించుకొని యీ ప్రాజెక్టు క్రింద ప్రభుత్వం ప్రోత్సాహంతో వేయబడిన చెరకు సకాలంలో నీరందించక పోయి సందువల్ల ఎండిపోయిన పైరుకు నష్టపరిహారం చెల్లించాలని, మిగిలివున్న పైరును రక్షించేందుకు పాలేరు రిజర్వాయరుకు భారీ ఇంజన్లు అమర్చి వాటి ద్వారా నీరుతోడి పొలాలకు అందించాలని కోరారు.

[వి.వి.]

## కావలి మున్సిపాలిటీ బడ్జెటు వివరాలు

కావలి, ఏప్రిల్ 21

కావలి మున్సిపాలిటీ బడ్జెట్ వివరాలను మున్సిపల్ కమీషనర్ శ్రీ సి. హెచ్. రామసుబ్బారెడ్డి తెలియచేశారు.

కావలి మునిసిపాలిటీ యిళ్ళ పన్ను 6 నెలలకు 15 శాతంనుండి 12 శాతం దాకా తగ్గించినట్లు ప్రభుత్వంవారు ఉత్తర్వులు యిచ్చినట్టు ఆయన తెలిపారు.

బడ్జెటులో రహదారుల నిర్వహణకు రు 2 50 000, కాపిటల్ వర్క్సుకు రు. 3,00,000, కల్వర్‌లకు రు. 3500. పునరావాస కాలనీతో రెండు రేడియో రూమ్‌లకు రు. 20,000, ట్రాక్టర్, ట్రెయిలర్‌కు రు. 75000, షాపురూమ్‌లకు రు. 1,50,00, వీధి దీపాలకు రు. 70,000, డ్రైన్స్‌కు రు. 1.50,000; నీటి సప్లయి క్రింద ఓవర్ హెడ్ ట్యాంకు కట్టుబడి నిమిత్తం, రు. 80:000 నీటి సప్లయి అభివృద్ధి పైపులైనులకు (పునరావాస కాలనీతో సహా) రు. 3 70 000 కమిషనర్ క్వార్టర్లకు రు. 75000 కేటాయించినట్లు తెలిపారు.

## నిడదవోలు డిగ్రీ కాలేజీలో పట్టాల ప్రదానోత్సవం

నిడదవోలు, ఏప్రిల్ 21

నిడదవోలు యస్. వి ఆర్. ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఆవరణలో జరిగిన సభలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. సభకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యస్. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిధిగా జాయింట్ డైరెక్టర్ హైయ్యర్ ఎడ్యుకేషన్ శ్రీ కె. వి. వి. సుబ్బరాజు వచ్చారు. శ్రీ సుబ్బరాజు తన ప్రసంగంలో విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, అందుకు అధ్యాపకవర్గం దోహదం చేయాలని అన్నారు.

### శ్రీ కె. వి. వి. సుబ్బరాజు ప్రసంగం

18 వ తేదీన నిడదవోలు కాలేజీ కమిటీ సభ్యులు, పురప్రముఖుల సమావేశంలో శ్రీ కె. వి. వి. సుబ్బరాజు (జాయింట్ డైరెక్టరు హయ్యర్ ఎడ్యుకేషన్ హైదరాబాదు) డిగ్రీ కాలేజి అభివృద్ధికి అవసరమైన కృషి, ప్రజలనుండి బాగా లభించిందని. సుమారు పది లక్షల రూపాయలతో కాలేజి భవనాలను నిర్మాణం జరిగినందులకు సంతోషం తెలియచేస్తూ, యిదే విధంగా కాలేజి కమిటీవారు పట్టణ ప్రజలు ఉత్సాహంతో కలసి పనిచేస్తే ప్రభుత్వం పైపున అవసరమైన సహాయ సహకారాలు ఉంటాయని తెలియచేశారు. సభకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ. అచ్యుతరామారావు అధ్యక్షత వహించారు. కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ సి. కె. వి. దేవర అభినందనలు తెలియచేశారు.

## ఇల్లెందు వ్యవసాయాభివృద్ధి బ్యాంకు రుణాలు

ఇల్లెందు, ఏప్రిల్ 19

ఖమ్మంజిల్లా ఇల్లెందు వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు గత 9 మాసాలలో 22 లక్షల రుణాలను పంపిణీ చేసింది. దీనితో 1966 లో స్థాపించబడిన ఈ బ్యాంకు యిచ్చిన రుణాల మొత్తం రు. 50 లక్షలకు చేరుకున్నాయి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బ్యాంకు అధ్యక్షులు శ్రీ రాఘవేంద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో శాసనమండలి సభ్యులు శ్రీ కె. వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ బ్యాంకు జరిపిన కృషిని అభినందించారు.

శ్రీ అబ్దుల్‌వహీద్, శ్రీ వర్సా లక్ష్మీనరసింహారావు కూడా సభలో ప్రసంగించారు.

బ్యాంకు కార్యదర్శి శ్రీ యస్. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

### అగ్నిమాపక దినోత్సవం

ఈనెల 14 న ఇల్లెందులో అగ్నిమాపక దినోత్సవం జరిగింది. అగ్నిమాపకదళ శకటాలను పట్టణంలో వూరేగించుతూ అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలను ప్రజలకు వివరించారు.

అనంతరం జరిగిన సభకు సింగరేణి కాలరీస్ జోనల్ సూపరింటెండెంటు శ్రీ పంత్‌భాయి అధ్యక్షత వహించారు.

## అమాయక లంబాడీలపై ఆబ్కారీవాళ్ళ జులుం

### బూర్గుంపాడు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఖండన

బూర్గుంపాడు, ఏప్రిల్21

బూర్గుంపాడు తాలూకాకుచెందిన అంజనాపురం, పాండురంగాపురం గ్రామాలలో, ప్రత్యేకించి, లంబాడీ తండాలపై "కాపుసారా తయారు చేస్తున్నా"రంటూ ఆబ్కారీ వాళ్లు గూండాలతో దాడులుచేసి, ఆడ, మగ అనే విచక్షణ కూడా లేకుండా స్వైర విహారం చేస్తున్నందున ఆ అమాయక పేద ప్రజలు భయకంపితులై పోతున్నారు.

సారా లేని వాళ్ళ యిళ్ళమీదకూడా దాడి చేసి, యిళ్ళలలో వున్న కుండలలో సారాయి పోసి, బూతులు తిడుతూ, విపరీతంగా కొట్టడం, యిళ్ళల్లోవున్న వస్తువులు, డబ్బు తీసుకొని పోవడం జరుగుతున్నది.

ఇళ్ళలో మగవారు లేని సమయాలలో కూడా దాడులుచేసి, ఆడవారిని లాఠీలతో కొట్టడమే గాకుండా అఘాయిత్యాలకు కూడా పాల్పడినట్లు తెలియవచ్చింది.

ఈ పేద లంబాడీలు నిత్యం ఏ పూటకా పూట పనులు చేసుకొని బ్రతికేవారు. పనులకోసం 10 మైళ్ళు వెళ్ళి వస్తుంటారు. అలాంటివారి యిళ్ళపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ దొంగ కేసులుపెట్టి, పోలీసు స్టేషన్‌లచుట్టూ, కోర్టులచుట్టూతిప్పుతున్నారు. లంబాడీలను బెదిరించి, వాళ్ళ యిళ్ళలో వున్న కోళ్ళు, మేకలను కోసుకుని తినటం, జీపులలో వచ్చిన రౌడీలు సారా త్రాగి, స్వైర విహారం చేయడంతో అనేకమంది వూరు విడిచి పోయే ప్రయత్నంలో కూడా వున్నారు.

కనుక వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, యీ అబ్కారీవాళ్ళ దౌర్జన్యాలను అరికట్టాలని, పేద లంబాడీలపై జరిపిన అఘాయిత్యాలపై బహిరంగ విచారణ జరపాలని బూర్గుంపాడు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి డి శ్రీపున్నంచంద్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## భూపంపకంలో గిరిజన హరిజనులకు తగాదాలు సృష్టించిన ప్రభుత్వం

### శ్రీ కాశయ్య విమర్శ

ఖమ్మం, ఏప్రిల్ 22

వెంగళరావు ప్రభుత్వం పేదలకు భూములు పంచామని, ఇండ్లస్థలాలు యిచ్చామని, అప్పు లిచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నదని, ఖమ్మంజిల్లాలో గిరిజనులకు పంచిన భూములను తిరిగి హరిజనులకు యిచ్చి వారిలో వారికి తగాదాలు సృష్టించిందనీ, భూసంస్కరణల విధానం బూటకంగా తయారైందని శాసన సభ్యులు శ్రీ చేకూరి కాశయ్య ఇచ్చట జనతాపార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

ఖమ్మంజిల్లా జనతాపార్టీ కార్యాలయాన్ని ఈనెల 14 వ తేదీన జిల్లా జనతాపార్టీ నాయకులు, శాసనసభ్యులు చేకూరి కాశయ్య ప్రారంభించాడు. ఈ సందర్భంలో జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశానికి జిల్లా జనతాపార్టీ అధ్యక్షులు డా. బి. ఉపేంద్రరావు అధ్యక్షత వహించారు.

జిల్లా జనతాపార్టీ కార్యదర్శి శ్రీ గంద్ర సుబ్బారెడ్డి రాష్ట్రంలో జనతాపార్టీ నిర్మాణ పరిస్థితి గురించి జిల్లాలో పార్టీని పటిష్టపరచం చెయ్యాల్సిన పరిస్థితులను వివరించారు.

చేకూరి కాశయ్య తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ జిల్లాలో శ్రీ జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా వుండి గావించిన అధికార దుర్వినియోగం గురించి వివరిస్తూ కొత్తగూడెంలో బొగ్గు గనులకు మేనేజింగ్ డైరెక్టర్‌గా వున్న శ్రీ రామన్ కాంగ్రెసు పార్టీకి ఏజంటుగానే ప్రవర్తించాడని విమర్శించారు.

కుటుంబనియంత్రణ ఆపరేషన్‌లుచేయించుకున్న వారికి అప్పులిస్తామని, భూములిప్పిస్తామని అనేక ఆశలు గొల్పి చివరకు వారికి తొంటిచేయి చూపించారు, గిరిజనులకు యివ్వబడిన భూములపైననే తిరిగి హరిజనులకు పట్టాలిచ్చి వారిలో వారికి తగాయిదాలు సృష్టించారని, భూసంస్కరణలు అమలుతీరు మధ్యతరగతి రైతులలో ఆందోళనకు దారితీసిందనీ తప్ప యీ చట్టం అమలుపర్చటంలో ఇచ్చట భూస్వాములకు ఎలాంటి నష్టాలు జరుగ లేదని ఇలాంటి అక్రమా లన్నిటినీ ఎదిరించేందుకు జిల్లాలో జనతాపార్టీ కార్యకర్తలంతా పూనుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమానికి తిర్మలాయపాలెం పంచాయితీ మాజీ అధ్యక్షులు శ్రీ బండి రామయ్య, పాల్వంచ పవర్‌హౌస్ ఉద్యోగుల సంఘ నాయకులు శ్రీ జంగయ్య శ్రీ యస్. పద్మనాభమూర్తి (అడ్వకేటు)తో పాటుగా ప్రజాస్వామ్య కాంగ్రెస్ కార్యకర్తలుజిల్లా నలుమూలలనుంది అనేకమంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి

సత్తుపల్లి, ఏప్రిల్ 19

సత్తుపల్లి తాలూకా అయ్యగారిపేటలో డా॥ అంబేద్కర్ జయంతి సభ సమితి బాలుకిషన్‌లో శ్రీమతి డా॥ అంకేకుమారి అధ్యక్షతన జరిగింది.

ఆమె మాట్లాడుతూ డా॥ అంబేద్కర్ జాతీయ వాదిగా సేవ చేయటమేగాక అస్పృశ్యతా నిర్మూలనోద్యమ కార్యకర్తగా నిమ్న జాతులకు సేవ చేశారన్నారు.

డా॥ అంకే వెంకటేశ్వర్లు డా॥ అంబేద్కర్ జీవిత విశేషాలు వివరించారు. ఎ. సమితిబాబు వందన సమర్పణ చేశారు.

### కొల్లూరులో

గుంటూరు జిల్లా కొల్లూరులో యీ నెల 14 న స్థానిక అరుణశ్రీ కళానికేతన్ ఆధ్వర్యాన ప్రజా నాట్యమండలి కళాకారులు శ్రీ కొలకలూరి ప్రకాశరావు అధ్యక్షతన డా॥ అంబేద్కర్ 86 వ జయంతి సభ జరిగింది.

నాటక రచయిత శ్రీ డి. ఆర్. రాజ్‌పాల్ అంబేద్కర్ జీవిత ఘట్టాలను వివరించారు.

శ్రీ ఎం. శ్యాంసన్, శ్రీ కె. కోటేశ్వర రావు కూడా మాట్లాడారు.

శ్రీ జి. కృష్ణ వందన సమర్పణ చేశారు.

## రాజమండ్రి అల్యూమినియం కార్మికుల సమ్మె కొనసాగింపు

రాజమండ్రి ఏప్రిల్ 20

రాజమండ్రిలో అల్యూమినియం కార్మికులు గత నెల 30 న ప్రారంభించిన సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నది.

యజమానులతో గతంలో కుదుర్చుకున్న ఒప్పందం గత ఆగస్టుతో ముగిసినందున నూతన ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు కార్మికులు పలుమార్లు ప్రయత్నించినప్పటికి ఫలితం లేకపోవటంతో కార్మికులు సమ్మె ప్రారంభించారు.

పట్టణంలోని ప్రజా సంఘాలవారు, పుర ప్రముఖులు సమ్మెను బలపరచవలసిందిగానూ, ఈ విషయంలో ప్రభుత్వం. కార్మికశాఖ తక్షణమే జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేకూర్చవలసిందిగానూ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ గర్లంక ముత్యంరాజు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఓల్డ్ గన్నీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సమ్మె విరమణ

జిల్లా పారిశ్రామిక సంబంధాల అధికారి సారథ్యంతో జరిగినసంప్రతింపులలో ప్రస్తుత కూలిరేట్లలో రూపాయికి 10 పైసలచొప్పున పెంపు చేసేందుకు యజమానులు అంగీకరించినందున రాజమండ్రి ఓల్డ్ గన్నీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సమ్మెను విరమించారు.

సంప్రదింపులలో యజమానుల తరఫున శ్రీ గంపి సుబ్రహ్మణ్యం, కార్మికుల తరఫున శ్రీ గర్లంక ముత్యంరాజు, శ్రీ గుమ్మడి అప్పారావు పాల్గొన్నారు.

## వ్యవసాయకార్మికులపై భూస్వాముల దౌర్జన్యాలు; చట్టవ్యతిరేకచర్యలు

### వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గం ఖండన

### తునికి ఆకుకూలిరేటు 12 పైసలకు పెంచాలని డిమాండ్

వరంగల్, ఏప్రిల్ 21

వ్యవసాయ కార్మికుల వేతన చట్టం అమలు జరపాలని, తునికి ఆకు (100) కట్టకు 12 పైసలు యివ్వాలని - వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం డిమాండ్ చేసింది. వేతన రేట్లు తగ్గిస్తూ దౌర్జన్యాలు సాగిస్తున్న భూస్వాముల చర్యలను కార్యవర్గం ఖండించింది.

తునికి ఆకు విషయంలో కంట్రాక్టర్లకు కట్టకు 5 పైసలు యిచ్చి లక్షలాది రూపాయలు కాజేస్తూ కూలీల పొట్టగొడుతున్నారని 12 పైసల సాధనకు తునికి ఆకుకార్మికులు పోరాడాలని విజ్ఞప్తి చేసింది.

ఈ కార్యవర్గం జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ బి. అబ్రహాం ఆధ్వర్యాన యిటీవల వరంగల్‌లో సమావేశమయి జిల్లా వ్యవసాయ కార్మికవర్గ స్థితిగతులను సమీక్షించారు.

జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ మావత్తిని వెంకటమల్లు వివరమయిన రిపోర్టిచ్చారు. వివిధ తాలూకాల కార్యవర్గ సభ్యులు ఆయా ప్రాంతాలలో భూస్వాములు సాగిస్తున్న దౌర్జన్యాలను వివరించారు.

"ఎన్నికల తర్వాత భూస్వామ్య, ధనిక వర్గాలు వ్యవసాయ కార్మికులపై దౌర్జన్యాలు ఎక్కువచేశారు, చట్ట వ్యతిరేక చర్యలను సాగిస్తున్నారు.

గతంలో పోరాడి సాధించుకున్న భూములపై అక్రమాలు సాగిస్తున్నారు. వేతనాల రేట్లు తగ్గిస్తున్నారు. నిర్బంధంగా అప్పులు వసూలు చేస్తున్నారు.

భూస్వాములుసాగిస్తున్న యీ చర్యలను ఖండిస్తూ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని యీ దౌర్జన్యాలను అరికట్టాలని వేతన చట్టాన్ని, ఋణ విమోచన చట్టాన్ని అమలు జరపాలని కార్యవర్గం ఒక తీర్మానంలో విజ్ఞప్తిచేసింది.

వ్యవసాయ కార్మికుల యీ హక్కుల సాధనకు కార్యకర్తలు ఎక్కడికక్కడ చొరవ తీసుకోవాలని కూడా పిలుపు యిచ్చింది.

## కీ॥ శే॥ దామెర్ల రామారావు వర్ధంతి సభ

రాజమండ్రి, ఏప్రిల్ 21

ప్రసిద్ధ చిత్రకారుడు కీ॥ శే॥ దామెర్ల రామారావు చిత్రించిన ప్రపంచ ప్రఖ్యాత చిత్రాలను నాశనంకాకుండా భవిష్యత్తు వారి కోసం భద్రపరచబడి వారి పేరుతో స్మారక చిత్రశాల, కళాశాల ఏర్పడి 52 సంవత్సరాలుగా పని చేయడం ముదావహం అంటూ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి 16 వ తేదీన దామెర్ల రామారావు వర్ధంతి ఉత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొంటూ చెప్పారు.

ఈ సందర్భంగా వారు చిత్రకళాశాల భవనానికి శంకుస్థాపనచేసి ఈ కళాశాల నిర్వహణకు ప్రభుత్వం సహాయం అందివ్వగలదని చెప్పారు.

కళాశాల కమిటీ కార్యదర్శిగా డాక్టరు దామెర్ల రాజారావు స్వాగతం చెప్పి నివేదిక సమర్పించారు.

ప్రిన్సిపాల్ శ్రీ రావు దీని నిర్వహణను ఆర్కియాలజికల్‌శాఖకి వప్పగించడం మంచిదన్నారు.

చిత్రకళాశాలవారు నిర్వహించిన పోటీలో నెగ్గిన వారికి శ్రీమతి టి. యస్. ప్రభావతి బహుమతి ప్రదానం చేశారు.

శాసనమండలిసభ్యులు శ్రీ తప్పిన దుబ్బియ్య చిత్రకళా ప్రదర్శనను ప్రారంభించారు.

శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

## ఆంధ్రకేసరి యువజన సమితి జనరల్‌బాడీ సమావేశం

ఆంధ్ర కేసరి యువజన సమితి జనరల్ బాడీ సమావేశం శ్రీ తాడూరి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ శెట్టి ప్రసాదరావు నివేదిక సమర్పించారు.

నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ ఎం. చిరంజీవి, ఉపాధ్యక్షులుగా శ్రీ మద్దుల బాబూరావు ప్రధానకార్యదర్శిగా శ్రీ పున్నంరాజు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ కాకినాగేశ్వర రావు, కోశాధికారిగా శ్రీ పి. మాధవరావు, గవర్నింగ్‌బాడీ సభ్యులుగా శ్రీ తాడూరికృష్ణారావు,శ్రీ రావుల పద్మజలపతిరావు ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రకేసరి సెంటినరీ జూనియర్ కాలేజీ గవర్నింగ్ సభ్యులుగా శ్రీయుతులు పి వి. కృష్ణామూర్తి, తమ్మన నరసింహారావు, శెటి ప్రసాదరావు. వి. పూర్ణచంద్రరావులు ఎన్నికైనారు. (వి వి.)

## కొత్తగూడెం లయన్స్ క్లబ్

కొత్తగూడెం, ఏప్రిల్ 22

కొత్తగూడెం లయన్స్‌క్లబ్ యిటీవల సమావేశమై 1977-78 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ బాబూలాల్ అగర్వాల్ అధ్యక్షులుగా శ్రీ బి. బి. సింగ్, శ్రీ టి. సి. దామోదరన్, శ్రీ మోహనరావు మొదటి, రెండవ, మూడవ ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎ. వీరయ్య కార్యదర్శిగా, శ్రీ మదన్‌లాల్ ఖండేల్వాల్ సంయుక్త కార్యదర్శిగా, శ్రీ టి. నాగేంద్రరావు కోశాధికారిగా, శ్రీనరసింగరావు లయన్ టేమర్‌గా, శ్రీ కె. ఎస్. ప్రకాశరావు టైల్ ట్విస్టర్‌గా ఎన్నికయారు.

## గీత కార్మికుని హత్య

గూడూరు, ఏప్రిల్ 22

నెల్లూరు జిల్లా గూడూరుకు 4 మైళ్ళ దూరంలోని యిందూరు ఖండ్రిక గ్రామ కాపురస్తుడు కొడుగు వీరరాఘవయ్య శవం యీనెల 14న గ్రామానికి పడమటవైపు వున్న పాత మైకా గనిలో కనిపించింది.

అతను 12వ తేదీ ఉదయం యిందూరు ఖండ్రికనుంచి చెన్నూరు పొలంలో వున్న తాటి చెట్లు గీసుకొని కల్లు అమ్ముకుని వస్తుండగా ఉదయం గం 10.11 మధ్య దారిలో అడ్డగించిఅతనినిహత్యచేసి, శవాన్ని గనిలో పడవేయటం జరిగిందని తెలుస్తున్నది.

చెన్నూరు గ్రామంలోని ఒక స్త్రీతో సంబంధమున్న కారణంగా ఆ గ్రామంలోని వారు యీ హత్యచేసి వుండవచ్చని అనుకుంటున్నారు.

ఈ సందర్భంగా చెన్నూరు గ్రామంలోని ఒక స్త్రీని, 10 మంది పురుషుల్ని గూడూరు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా ముగ్గురు యువకులకోసం పోలీసులుగాలిస్తున్నట్లు తెలుస్తున్నది.

## లారీకి కారు ఢీకొని ఒకరి మృతి

గూడూరుకు దక్షిణంగా ట్రంకురోడ్డు మీద యీనెల 20 వ తేదీ ఉదయం 5 గంటలకు చిల్లకూరు సమీపంలో రైసు మిల్లువద్ద ఒక రెండెడ్ల బండి, లారీ మధ్యగా పోయే ప్రయత్నంలో లారీకి కారు ఢీకొని కారులో వున్న బి. గోపాలరెడ్డి అనే అతను చనిపోయాడు. డ్రైవర్ తప్పించుకున్నాడు.

## లేబరు కమిషనరుకు మెమొరాండం

రీజనల్ లేబరు కమిషనర్(గుంటూరు)కు యీనెల 16 న గూడూరు పట్టణ ట్రావెలర్స్ బంగాళాలో క్యాంపుచేసిన సందర్భంగా మైకాగని కార్మికుల తరపున ఆంధ్రప్రదేశ్ మైకా లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వి. సుబ్బయ్య కలుసుకొని ఒక మెమొరాండం యిచ్చారు. నెల్లూరు జిల్లాలో కార్మికుల నష్టపరిహారం కేసులు అమలు జరపటంలో ఆలశ్యం జరుగుతున్నదని ఆ మెమొరాండంలో తెలిపారు.

జిల్లాకలెక్టరుకు వ్రాసి త్వరగా నష్టపరిహారం యిప్పించగలమని కమిషనర్ సమాధానమిచ్చారు.

## కడపజిల్లా రైతు సంక్షేమ సమితి ఏర్పాటు

కడప, ఏప్రిల్ 22

కడపజిల్లా రైతుల హక్కులకొరకు పోరాడేందుకుగాను ఇటీవల ఇక్కడ జరిగిన రైతు ప్రతినిధుల సమావేశంలో జిల్లా రైతు సంక్షేమ సమితి ఏర్పాటు చేయబడింది.

కడప మున్సిపల్ ట్రావెలర్స్‌బంగాళాలో జరిగిన ఈ సమావేశానికి 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు,

సంక్షేమ సమితి అధ్యక్షులుగా శ్రీ యస్. వి. గంగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి, శ్రీ డి. శివారెడ్డి, కార్యదర్శులుగా శ్రీ షేక్ హుసేన్, శ్రీ కె. బి. గోపాలయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ యం. కె. సుబ్బరామిరెడ్డి, కోశాధికారిగా శ్రీ టి. పెద్దిరెడ్డి, మరో 18 మంది కార్యవర్గ సభ్యులను సమావేశం ఎన్నుకుంది.

కొండపేట దగ్గర చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణంలో జాప్యం జరగటానికి గల కారణాలపై హైకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని, ఇందువలన నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, ప్రస్తుత పసలీకి కూడా వాణిజ్య పన్నులను రద్దు పరచాలని, అయిదు యెకరాల మెట్ట, 2½ యెకరాల మాగాణి కమతాలు కలిగివున్న వారిపై పన్నును రద్దు పరచాలని తదితర కోర్కెలను రైతు సంక్షేమ సమితి జిల్లా కలెక్టరుకు ఒక మెమొరాండం సమర్పించింది.

## తిరుపతిలో ఆర్. టి. సి. కార్మికుల రిలే నిరాహారదీక్ష

తిరుపతి ఏప్రిల్ 22

ఎ. పి. యస్. ఆర్. టి. సి. కి రెండు సంవత్సరముల క్రితం బదిలీ చేయబడిన దేవస్థానపు రవాణా కార్మికులు గత పది దినములుగా కొండకు పోవు బస్సుకు కండక్టర్‌ను నియమించాలని, ఆర్.టి.సి కి తమను బదిలీ చేసినపుడు చేసిన వాగ్దానం మేరకు కోర్కెలు తీర్చమని, తమను తిరుపతినుంచి వేరు ప్రదేశములకు బదిలీ చేయరాదని కోరుతూ, నిరసనవారము నిర్వహించారు. ప్రస్తుతం వీరు రిలే నిరాహారవ్రతం, బస్సులను నెమ్మదిగా నడుపుట (గోస్లో) నిర్వహిస్తున్నారు. యీ కార్మికుల ప్రతినిధులు శ్రీ రాజారెడ్డి నాయకత్వాన యీనెల 19వ తేదీ వుదయం తిరుపతి విమానాశ్రయంవద్ద రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డికి పై కోర్కెలు తెలియచేస్తూ విజ్ఞాపన పత్రం అందచేశారు. వారము క్రితం తమతో సంప్రదించిన ఆర్. టి. సి, జనరల్ మేనేజరు శ్రీ ఆర్. ప్రభాకరరావు అంగీకరించిన విషయాలను అమలు జరుపక వాటికి భిన్నమైన వాదనలు చేస్తున్నట్లు శ్రీ రాజారెడ్డి మంత్రికి వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫారం S. T. U

### స్కీము నెం. 209/77

*(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)*

సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటియైన, సక్రమమైన పద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా/రూటుకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారుచేసినది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాలచట్టం సెక్షన్ 68 సి. లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

### షెడ్యూలు I

| | |
|---|---|
| 1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు. | ఎ. నరసంపేట—కె సముద్రం<br>బి. కె. సముద్రం—నరసింహులపేట<br>సి. నరసంపేట—ఆత్మకూరు |

### షెడ్యూలు II

| | |
|---|---|
| 1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు). | ఎ) నరసంపేట-కె సముద్రం (వయా ఖానపూర్, భూపతిపేట, గూడూరు, ఉప్పరపల్లి (43 కి. మీ.)<br>బి) కె. సముద్రం-నరసింహులపేట (వయా) నెల్లికొడూరు (57 కి. మీ.)<br>సి) నరసంపేట ఆత్మకూర్ (వయా) అక్కపల్లి, తిమ్మంపేట, వెంకటాపురం లక్ష్మీపూర్, కేశవపూర్, పెంచికల్ పేట (30కిమీ) |
| 2. ఏరియా బయలుదేరుకేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్ల యొక్క పేర్లు) | |
| 3. పట్టణ సర్వీసా లేక మొఫిసిల్ సర్వీసా లేక రెండూనా. | మొఫిసిల్ సర్వీస్, స్టేజి కారేజి. |
| 4. పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతర్త్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నిర్వహించదగిన గరిష్ట మరియు కనిష్ట వాహనముల సంఖ్య. | దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినవి మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజికారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడినట్లుగా నడుపుటకు ఉద్దేశింపబడినది. |
| (ఎ) గరిష్ఠ సంఖ్య | 6 |
| (బి) కనిష్ఠ సంఖ్య | 2 |
| (సి) టైపు | సెలూన్ |
| (డి) కెపాసిటి | 39 60 సీటింగ్ కెపాసిటీ |
| 5. పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతర్త్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడుపవలసిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య. | దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినవి మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న అటి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది<br>గరిష్ఠ సంఖ్య : (ఎ) (బి) (సి)<br>కనిష్ఠ సంఖ్య : 4 14 6<br>1 4 2 |
| 6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చటానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ సంకల్పించ బడిన వాహనాల సంఖ్య. | ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా ఉంచబడును. |
| 7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మతులకు చేయదలచిన ఏర్పాట్లు. | ప్రస్తుతం ఉన్న మరియు ఉద్దేశించబడిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూర్తాయి. |
| 8. ప్రయాణికుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు. | ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్‌స్టేషన్లు మరియు దారిప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా వేసవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించబడినది. |
| 9. రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్టాండులు మరియు హాల్టులను చేయదలచిన ఏర్పాట్లు. | బస్ స్టేషన్‌లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలవద్ద టైము టేబుల్ బోర్డులు ప్రదర్శింపబడతాయి. |
| 10. ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించ బడిందా! | ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తాపత్రికల పార్శిళ్ళు వ్యక్తులు వెంటరాని పార్శిళ్ళు మరియు పోస్టలు మెయిల్ సంచులు అనుమతించబడతాయి |
| 11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా. | |

(సం) ఆర్. ప్రభాకరరావు,
హోదా : జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ.)

ముషీరాబాద్
హైదరాబాదు.20
ది. 28 3.77

*నోట్ స్కీము ఈ దిగువవాటికి వర్తించదు.*

1. ప్రకటింపబడిన రూటులో 8 కిలోమీటర్ల కంటె దూరంలేని రూటు లక రూటు మీద స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు.

---

## తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు

మద్రాసు, ఏప్రిల్ 22

తమిళనాడు పి. సి. సి. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిపించాలని పార్టీలో కొంతమంది డిమాండ్ చేయడంతో ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని పరిష్కరించేందుకు మాజీ కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపారు.

శ్రీ సుబ్రహ్మణ్యంతో టి. ఎన్. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. కరుప్పయ్య మూపనార్ వేసి చర్చలు జరిపి రాజీనామా చేయడానికి తన సంసిద్ధతను పునరుద్ఘాటించినట్లు తెలియవచ్చింది.

శ్రీ సుబ్రహ్మణ్యంను కలుసుకున్న మరి కొంతమంది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాయకత్వ మార్పును వ్యతిరేకించారని, టి.ఎన్.సి.సి. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగాలని కోరుతూ కొంతమంది కాంగ్రెసువాదులు చేపటిన సంతకాల ఉద్యమంపట్ల వారు విచారం వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది.

రాష్ట్ర శాసనసభకు బహుశా జూన్ రెండవ వారంలో ఎన్నికలు జరుగనుండగా కాంగ్రెసువాదులు నాయకత్వ మార్పు కోరటం ఆందోళనచేస్తూ తమ శక్తిని వృధా చేసుకోరాదన్న అభిప్రాయంతో వీరు వున్నట్లు తెలుస్తోంది.

ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీ ఎస్. చెల్లపాండ్యన్ నేడొక ప్రకటన చేస్తూ రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వ మార్పును వ్యతిరేకించారు.

నాయకత్వ మార్పుకై వత్తిడిచేసేందుకు కాంగ్రెసు అధిష్టాన వర్గంతో చర్చలకై తాను ఢిల్లీ వెళుతున్నట్లు వచ్చిన వార్తను పార్లమెంటు సభ్యుడు, పి. సి. సి. మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. టి. కోసల్‌రాం నేడు తిరస్కరించారు. ఈ వార్త నిరాధారమైనదని ఆయన అన్నారు. సంతకాల సేకరణ వుద్యమాన్ని నిలుపు చేసేందుకు జోక్యం చేసుకోవలసిందిగా పార్టీ అధిష్టాన వర్గాన్ని ఆయన కోరారు.

### పి. సి. సి. సమావేశానికై విజ్ఞప్తి

పి సి సి. అధ్యక్ష పదవికి, యితర ఆఫీసు బేరర్ల పదవులకు ఎన్నికలు జరిపేందుకు వెంటనే పి. సి. సి. సమావేశాన్ని జరపాలని ముగ్గురు పి. సి. సి. కార్యవర్గ సభ్యులు యం. ఆర్ముగంస్వామి, యం. వి. సుబ్రహ్మణ్యం, కె. [illegible] నేడు కోరారు.

నాయకత్వం మారాలన్నది పార్టీ కార్యకర్తల ఏకాభిప్రాయమని ప్రస్తుత నాయకత్వ కార్యక్రమాలు పార్టీని బలహీన పరిచాయని వారు పేర్కొన్నారు.

---

## చిలకలూరిపేటలో 98 శాతం పన్నుల వసూళ్ళు

చిలకలూరిపేట, ఏప్రిల్ 22

గుంటూరు జిల్లా చిలకలూరిపేట పురపాలక సంఘం 1976-77 సంవత్సరానికి పన్నులను 98 శాతం వసూలు చేసింది.

పన్ను వసూళ్ళలో తోడ్పడిన పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ స్పెషలాఫీసర్ శ్రీ వెంకటేశ్వరరావు రెవిన్యూ సిబ్బంది కృతజ్ఞతలు తెలియ చేశారు. (వి. వి.)

---

# వివిధ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన చరిత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

1967 నుండి ఏదో ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో వుంది.

భారత్‌లో "రాష్ట్రపతి పాలన" అనే శీర్షికతో నూతనంగా వెలువడిన ఒక గ్రంథములో వివిధ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన మొత్తం 20 సంవత్సరాలకు పైగా అమల్లో వున్నట్లు తెలుపబడింది.

పలు సందర్భాలలో గవర్నర్ నివేదిక అందకుండానే రాష్ట్రాలలో రాష్ట్రపతిపాలన విధించబడిందని, రాష్ట్రపతి పాలన విధించబడిన అనంతరం మాత్రమే గవర్నరు నివేదికలు అందాయని ఈ గ్రంథ రచయిత శ్రీ యస్. ఆర్. మహేశ్వరి తెలిపారు.

ఏదైనా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేందుకు రాజ్యాంగ బద్ధంగా గవర్నర్ నివేదిక అందాల్సిన అవసరంలేదు. అయితే గవర్నర్ నివేదికను పంపటం ఒక సాంప్రదాయకంగావుంది.

1950 1976 సంవత్సరాల మధ్య కాలంలో మొత్తం 22 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించబడింది. రాష్ట్రపతి పాలన విధించబడిన మొదటిరాష్ట్రం పంజాబ్ 1951 లో పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన విధించబడింది. పలు రాష్ట్రాలలో అనేక మార్లు రాష్ట్రపతి పాలన విధించబడింది. కేరళా అయిదుసార్లు, పంజాబ్, యు. పి. లలో నాలుగుసార్లు, బీహారు, గుజరాత్, పశ్చిమ బెంగాల్‌లలో మూడుసార్లు చొప్పున రాష్ట్రపతి పాలన విధించబడింది

అన్ని రాష్ట్రాలకంటే కేరళలో ఎక్కువ కాలం అంటే 1505 రోజులు రాష్ట్రపతి పాలన అమలులోవుంది.

వివిధ రాష్ట్రాలలో మొత్తం 36 సార్లు రాష్ట్రపతి పాలన విధించబడింది. రెండు మాసాలు అంతకంటే తక్కువకాలం ఐదు సార్లు, 2½మాసాలు, 6 మాసాలమధ్యకాలం 15 సార్లు, 6 మాసాలు. 12 మాసాల మధ్యకాలం 10 సార్లు, ఒక సంవత్సరానికి మించి 8 సార్లు వివిధ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన అమలులోవుంది

ఒక్కసారికూడా రాష్ట్రపతిపాలనవిధించబడని రాష్ట్రాలలో అస్సాం, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లు వున్నాయి.

ఏదైనా పార్టీ లేక మిశ్రమ ప్రభుత్వం ఓటమిపాలై ప్రత్యామ్నాయ మంత్రివర్గ ఏర్పాటుకు ప్రయత్నాలు జరగనపుడు, శాసనసభలో ఒక పార్టీ ఓడిపోయి, ఇతర పార్టీలు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచలేనపుడు, తరచుగా లెజిస్లేటర్ల ఫిరాయింపులు జరుగుతున్నపుడు, మంత్రివర్గంపై అవినీతి ఆరోపణలు వచ్చినపుడు రాష్ట్రపతి పాలన విధింపుకు గవర్నర్లు సిఫార్సు చేయవచ్చు.

అంతర్గత వివాదాల నుండి అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీకి రక్షణ కల్పించేందుకు కనీసం 5 సందర్భాలలో రాష్ట్రపతి పాలన విధించబడింది.

పంజాబ్‌లో 1951 లో మొదటిసారిగా రాజకీయ కారణాలతో రాష్ట్రపతి పాలన విధించబడింది.

శ్రీ గోపీచంద్ భార్గవ నాయకత్వాన కాంగ్రెస్ మంత్రివర్గానికి శాసనసభలో ప్రశ్నించ వీలులేని మెజారిటీ వుంది. రాష్ట్రస్థాయిలో కాంగ్రెసుపార్టీలో గ్రూపులు ఏర్పడిన దృష్ట్యా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ముఖ్యమంత్రిని రాజీనామా చేయాల్సిందిగా కోరింది. ఆయన రాజీనామాతో అక్కడ రాష్ట్రపతిపాలన విధించబడింది

పంజాబ్‌లో మొదటిసారి రాష్ట్రపతిపాలన విధించబడినపుడు రాష్ట్ర గవర్నర్ శ్రీ సి. యం. త్రివేదికి సలహాదార్లను నియమించలేదు. పశ్చిమ బెంగాల్, మైసూర్‌లలో శ్రీ ధర్మవీర గవర్నర్‌గా వున్నపుడు రాష్ట్రపతిపాలన విధించిన సమయంలో కూడా ఆయనకు సలహాదార్లను నియమించలేదు. గుజరాత్ గవర్నర్‌గా పనిచేసిన శ్రీ శ్రీమన్ నారాయణ అగర్వాల్ కూడా రాష్ట్రపతిపాలన విధించబడ్డాక కొద్ది మాసాలపాటు సలహాదార్లను కోరలేదు

1970 లో యు పి లో రాష్ట్రపతిపాలన విధింపును సిఫార్సుచేస్తూ రాష్ట్ర గవర్నర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నివేదిక రాష్ట్రపతి చూడకుండానే [illegible] పంపబడింది. ఆ నివేదిక పంపే సమయంలో రాష్ట్రపతి సోవియట్ యూనియన్ పర్యటనలో వున్నారు.

రాష్ట్రపతి పాలన విధింపు క్రమం కొన్ని సంవత్సరాలలో వారంకుపైగా కొనసాగుతుండగా, మరికొన్ని సందర్భాలలో కొన్ని గంటలలోనే జరిగిపోయింది.

1976 మార్చి 12న తేది మధ్యాహ్నం గం॥ 1 45 నిమిషాలకు గుజరాత్‌లో శ్రీ బాబూభాయి పటేల్ మంత్రివర్గం రాజీనామా చేసింది. గవర్నర్ నివేదిక న్యూఢిల్లీకి టెలెక్స్‌ద్వారా సాయంత్రం 5 గంటలకు పంపబడింది. నివేదికను చర్చించేందుకు కేంద్ర మంత్రివర్గం సాయంత్రం 6 గంటలకు సమావేశమైంది. రాష్ట్రపతి పాలన విధింపు ఉత్తర్వుపై రాత్రి 7½ గంటలకు రాష్ట్రపతి సంతకం చేశారు.

ఏదైనా రాష్ట్రానికి రాజ్యాంగంలోని 356 వ అధికరణము వర్తింప చేయటంలో రాష్ట్రపతికే పూర్తి అధికారంవుంది. 1968 లో హర్యానాలో రాష్ట్రపతి పాలన విధింపును పంజాబ్, హర్యానా హైకోర్టులో రావు వీరేంద్రసింగ్ సవాలుచేశారు ఈ పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది

1976 వరకు రాష్ట్రపతి పాలన క్రిందకు వచ్చిన 36 మంత్రివర్గాలలో 20 మిశ్రమ మంత్రివర్గాలే 36 మంత్రివర్గాలలో కనీసం 11 మంత్రివర్గాలు లెజిస్లేటర్ల పార్టీ ఫిరాయింపువల్ల కూలిపోయాయి 1954 లో పార్టీ ఫిరాయింపుకవల్ల కూలిపోయిన మొదటి ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వం.

1967 మార్చి, 1968 ఫిబ్రవరిలమధ్య కనీసం 431 మంది లెజిస్లేటర్లు పార్టీ ఫిరాయింపులు జరిపారు

1967 70 సంవత్సరాల మధ్య 3 సంవత్సరాలలో 800 మంది లెజిస్లేటర్లు పార్టీ ఫిరాయింపులు జరిపారు.

రాష్ట్రపతి పాలన విధింప బడటంతో ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటే అవకాశమున్నప్పుడే మామూలుగా లెజిస్లేటర్లు పార్టీ ఫిరాయింపులు జరిపారు.

ఎక్కువ రాష్ట్రాలలో ఫిబ్రవరి, మార్చి మాసాలలోనే రాష్ట్రపతి పాలన విధించబడింది అని ఆ గ్రంథంలో పేర్కొనబడింది.

---

## సోషలిస్టు ఇంటర్నేషనల్ దేశాలతో భారత సంబంధాలు మెరుగు

### శ్రీ ఫెర్నాండెజ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారత్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరింపబడినందున సోషలిస్టు ఇంటర్నేషనల్‌కు చెందినదేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడగలవని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చెప్పారు.

ఆమ్‌స్టర్‌డామ్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన అనంతరం ఢిల్లీ టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

1975 జూన్ 25 న అప్పటి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని వదలివేసినందున భారత్‌ను గురించి అనేక అపోహలు ఏర్పడినవని ఆయనన్నారు.

భారత్‌లో ప్రస్తుత పరిణామాలపట్ల యూరప్‌లోనూ, ఇతర ప్రాంతాలలోనూ నూతనోత్సాహాన్ని రేకెత్తించటం తనను ఆశ్చర్య చకితుడిని చేసిందని ఆయనన్నారు.

తమ మొత్తం జాతీయ ఉత్పత్తులలో కనీసం ఒకశాతం మేరకు భారత్‌కు సహాయాన్ని అందించవలసిందిగా ఈ సమావేశానికి హాజరైన సోషలిస్టుపార్టీలకు చెందిన ప్రధాన మంత్రులను విదేశాంగ మంత్రులను తాను కోరానని ఆయన చెప్పారు.

### వర్ధమాన దేశాల అభివృద్ధికి సాయం

యూరప్‌లో శాంతి, అగ్రరాజ్యాల మధ్య మరింత సదవగాహన వర్ధమాన దేశాల అభివృద్ధికి గణనీయంగా ఆర్థిక వనరులు, మానవశక్తి, సాంకేతిక పరిజ్ఞానం విడుదలకు దోహదం చేస్తుందని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు చెప్పారు.

---

## అమెరికా నుండి యురేనియం సరఫరా పునరుద్ధరణ

### భారత్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

తారాపూర్ అణువిద్యుత్ కేంద్రానికి శుద్ధిచేసిన యురేనియం సరఫరాను అమెరికా పునరుద్ధరించగలదని భారత్ ఆశిస్తోంది.

అమెరికాలోని కార్టర్ ప్రభుత్వాన్ని ఈ విషయంలో ప్రభుత్వం ఒప్పిస్తోందని అందువల్ల ఈ న్యూక్లియర్ ఇంధనం సరఫరాలో ఎలాంటి జాప్యం జరగరాదని విశ్వసనీయ వర్గాలవల్ల తెలుస్తున్నట్లు సమాచార కథనం. అమెరికాతో చేసుకున్న ఒప్పందం ప్రకారం భారత్‌కు 12 టన్నుల ఇంధనం సరఫరా చేయాల్సివుంది.

ఈ విషయంలోసంప్రదింపులకై ప్రస్తుతం యిక్కడకు వచ్చిన అమెరికాలోని భారత రాయబారి శ్రీ కేవల్ సింగ్ తిరిగి వాషింగ్టన్ వెళ్ళనున్నారు. ఢిల్లీలో వుండగా ప్రధాని మొరార్జీదేశాయ్, విదేశాంగమంత్రి శ్రీ వాజ్‌పాయ్, ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ యితర మంత్రులను శ్రీ కేవల్‌సింగ్ కలుసుకున్నారు.

భారత్‌లో యిటీవల జరిగిన ఎన్నికల తర్వాత అమెరికాలో భారత్‌పట్ల గౌరవం ఏర్పడిందని యిక్కడి దౌత్యవర్గాల కథనం. భారత్‌లో ప్రభుత్వం శాంతియుతంగా మారడంవల్ల అమెరికా హర్షాన్ని వెలిబుచ్చుతోంది. వర్ధమాన దేశాలలో భారత్‌కున్న ప్రత్యేక స్థానాన్ని అమెరికా గుర్తించింది.

---

## ఎండోమెంట్స్ కమిషనర్ కార్యాలయం

హైదరాబాద్, తేది: 8-4-1977

### వేలం ప్రకటన

*ఆర్. సి. నెం. సి. ఎల్/55399/76*

శ్రీ టి టి డి — తిరుపతి, చంద్రగిరి తాలూకా, చిత్తూరుజిల్లాకు చెందిన స్థిరమైన ఆస్తుల అమ్మకానికై ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ మరియు హిందూమత సంస్థలు, ఎండోమెంట్స్ చట్టం 1966, సెక్షన్ 74 (1) బి) క్రింద నోటీస్.

పరిశీలన: ఆర్ సి. నెం బి5-1/29677/76, తేది: 22-1-77. టి. టి. దేవస్థానం, తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు నుండి.

శ్రీ టి. టి దేవస్థానం, తిరుపతి, చంద్రగిరి తాలూకా, చిత్తూరుజిల్లాకు చెందిన ట్రస్టుబోర్డు తేది. 5-12-75 నాటి తీర్మానం నెం 2167 ద్వారా పై సంస్థకుచెందిన ఈ క్రింద జత చేయబడిన షెడ్యూల్‌లో ప్రకటించబడిన, భూములను బహిరంగ వేలంలో అమ్ముటకుగాను, పై సంస్థయొక్క ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చట్టంలోని సెక్షన్ 74 (1) (ఎ) క్రింద అనుమతి కోసం దరఖాస్తు చేశారు. దానిపై అభ్యంతరాలున్న వారు కాని, సూచనలు చేయదలచిన వారు కాని ఈ క్రింద తెలుపబడిన ఆఫీసుకు 28.5.77 లోగా చేరేలా పంపాలి.

పై విషయానికి సంబంధించి ఎంక్వయిరీ ఉమాబాగ్, నాంపల్లి, హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో 31.5.77 మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

ఎవ్వరూ హాజరు కావిఎడల వారి పరోక్షంలో నిర్ణయం తీసుకోబడుతుంది.

### షెడ్యూలు

| భూములున్న గ్రామం పేరు | సర్వేసంఖ్య | పరిమితి | హద్దులు |
|---|---|---|---|
| కొమరగిరి గ్రామం, పెద్దాపురం తాలూకా తూర్పుగోదావరి జిల్లా | 605 | 4.90<br>మాగాణి | తూర్పు : కేసరపు సుబ్బారావు భూమి<br>పడమర: మేడిశెట్టి తాతయ్య భూమి<br>ఉత్తరం: ఎగువపేర్కొనబడిన భూమి మొగలిసీడి సూర్యకాంతం భూమి<br>దక్షిణం : పంట కాల్వ |

అ) పేర్కొనబడిన వ్యవహార స్వభావం : బహిరంగ వేలం

ఆ) వ్యవహారం యొక్క పరిశీలన వివరణ : సర్వేసంఖ్య, పరిమితికి సంబంధించి సమాచారం.

ఇ) పై ఆస్తులకు సంబంధించి భూమి రెవిన్యూ, సెస్ రూపంలో రెవిన్యూ వసూలగా రు. 140 94, 48.06

ఈ) ఈ వ్యవహారానికి సంబంధించిన ఆస్తులపై ఎటువంటి బాధ్యతలు : లేవు.

ఉ) అమ్మకానికై అంచనా ధర : ఎకరానికి రు. 5000 లు

(కమిషనర్ ఉత్తర్వుద్వారా)

జి. టి. నాయుడు.
పి. ఎ (క్ర) టు, కమిషనర్

---

అప్పు లభించును

భవనములు, థియేటర్లు, షాపులు భూములు, మిల్లులు, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు పెద్ద ఇండస్ట్రీలు మొదలగు వాని తనఖాపై సహేతుకమైన షరతులకు వ్యాపారాభివృద్ధికి రు. 10 000 అంతకు మించిన మొత్తానికి ఋణములు లభించును. ఇంగ్లీషులో వ్రాయండి :

Swastik Finance Corporation
292/302-Shanti Nivas
2nd Floor, V. P. Road
Prarthana Samaj
BOMBAY-400004.
Phone : 381131.

---

## చిలకలూరిపేట మునిసిపాలిటీ

### టెండరు నోటీసు

చిలకలూరిపేట మునిసిపల్ ఏరియాలో "శ్రీ ప్రకాశం (లింగ్స్)" వెనుక వైపున స్వతంత్ర మైదానములో షాపు రూములు నిర్మించుటకు గాను రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచేగాని లేక వారిచే అనుమతి పొందబడిన వారిచేగాని ది. 10-5-77 సాయంత్రం 4 గంటల వరకు మునిసిపల్ ఆఫీసులో తీసికొనబడును. అట్లు రాబడిన టెండర్లు అదే రోజున సాయంత్రం 4.30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు ది 9 5.77 తేదీన సాయంత్రము 5 గంటల వరకు మునిసిపల్ ఆఫీసులో అమ్మబడును. టెండరు షెడ్యూలు ఖరీదు రు 15-00 లు ధరావతు డిపాజిట్టు కూడ ది 9-5-77 తేదిన సాయంత్రం 5 గంటల లోపల మునిసిపల్ ఖజానాలో చెల్లించవలెను. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసు పని చేయు కాలములో ఏ రోజునైనను తెలిసికొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 1 80 000/-
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 9 000/-

[సం.] కె. వెంకటేశ్వరరావు
కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు
చిలకలూరిపేట, మునిసిపాలిటీ.
ది 19.4-77

---

రు. 4,000/- విలువైన బహుమతులు గెలవండి-ఎంట్రీ ఫీ లేదు

సహాయం కొరకు బహుమతులు: సింగపూర్‌కు రానుపోను ఉచితం: టెలివిజన్ టేపురికార్డర్, ఆటోమేటిక్ ట్రాన్సిస్టర్లు, కన్సొలేషన్ బహుమతులు: 300 లేక ఎక్కువ. రు 270/- ఖరీదు గల 3 బ్యాండ్ నేషనల్ హెచ్. పి. ట్రాన్సిస్టర్లు సగం ధరకే ఇది అమ్మకం పాలిసీదిక మాత్రమే. ముగింపుతేది : 6-5-1977

మొత్తం 62 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 8 | 23 | 20 | 11 |
| 18 | 13 | 14 | 17 |
| 15 | 16 | 19 | 12 |
| 21 | 10 | 9 | 22 |

నమూనాలో లాగా 16 గళ్ళను గీసి 9 (తొమ్మిది) నుండి 24 (ఇరువది నాలుగు) వరకు ఒక అంకె ఒకసారి ఉపయోగించి ఎటుకూడినా మొత్తం 66 (అరువది ఆరు) వచ్చేలాగా పూరించండి గెలుపొందినవారికి పోస్టేజి ప్యాకింగ్ చెల్లించాలి అని తెలియజేయబడును బహుమతులు ఇండిమేషన్ లెటరులో లాగా పంపబడును. మొదటి ఎంట్రీకి రు 100/ నగదు బహుమతి. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. వివాదాలు ఢిల్లీ కోర్టుల.

IMPEX INDIA (VA)
BC/430, Multani Dhanda, New Delhi - 110055.

---

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ ఇబ్రహీంపట్నం-521226
కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

### టెండరు నోటీసు

No. 1/77-78 (NSHES) SE (VTPS/TECH-T3/D
No. 3020 Dt. 7-4-1977)

నాగార్జున హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్ కొరకు "కాపర్ డామ్‌కు అవతల 3 నుండి 6 యూనిట్ల కొరకు గ్రేడింగ్ టెయిల్ రేస్ ఛానెల్ త్రవ్వకం" పనికి రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్/విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్/ఇబ్రహీంపట్నం - 521226 కృష్ణాజిల్లా. ఎ పి వారిచే 2-5 77 సాయంత్రం 3.00 గంటల వరకు కోరబడుచున్నవి. టెండరు అదేరోజు సాయంత్రము 4 00 గంటలకు టెండరుదార్లు లేక వారిచే అధికారము పొందిన ఏజెంటు సమక్షంలో సూపరింటెండింగ్ ఇంజనీర్/విజయవాడ థర్మల్ పవర్‌స్టేషన్/ఇబ్రహీంపట్నం వారిచే టెండర్లు తెరువబడును.

అభిలాషగల టెండరుదార్లు టెండరు పేపర్ల ఖరీదు క్రింద రు. 20.80 స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, పై లాన్‌మీద డిమాండ్ డ్రాఫ్టును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ఎన్. ఎస్. హెచ్. ఇ స్కీమ్ పై లాన్ కాలనీ, విజయపురి నార్త్. వారిపేర తీసి అభ్యర్థనతో జతపరచి పంపి టెండరు ఫారాలు 15-4-77 నుండి 30-4. 77 వరకు పొందవచ్చును.

ఒకసారి చెల్లించిన టెండరు పేపర్ల ఖరీదు ఏటి పరిస్థితిలోనూ తిరిగి ఇవ్వబడదు.

ఎ. పి. ఎస్. ఇ బి. తో రు. 25,000/. శాశ్వత ఇ. యం. డి. ఉన్న వారు ఇ. యం డి క్రింద పని విలువలో 1 శాతము మరియు యితరులు 1½ శాతము చెల్లించాలి.

(సం.) కె. సుంకిరెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీర్
విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్

టెలిగ్రామ్స్ SETHERMAL
ఫోన్ 67—70
Lr No. 939/77-1

---

## UPSC

Advt No. 17

**APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :**

1. **One Editor, Anthropological Survey of India, Deptt of Culture** *(Post temp, likely to continue indef).* Pay: Rs. 1100-50-1600. Age. Not exceeding 40 yrs. EQ: (i) Master's deg in English or eqv. (ii) 7 yrs exp in editing journals or other publications. (iii) Adequate knowledge of printing and publications. (iv) Knowledge of sales, distribution, advtg & publicity.
2. **One Surgical Specialist, Din Dayal Upadhyaya Hospital, Delhi, Health & F.P. Min.** *(Post pmt, appt on temp basis)* Pay: Rs. 1100-50-1300-EB-60-1800 plus NPA at the following rates: 1 to 3 stages Rs. 300, 4 to 6 stages Rs. 350, 7 to 9 stages Rs. 400, 10 to 12 stages Rs. 450, 13 to 14 stages Rs. 500 p.m. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad qual in Surgery e.g M S., F R.C.S , F.A.C.S. or eqv. (iii) 3 yrs exp in respon position connected with the speciality.
3. **One Sr Research Offcr (Operational Research), Rly Board, Rlys Min.** *(Post temp, likely to continue indef).* Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 40 yrs. EQ: (i) Master's deg in Operational Res/or Statistics/Maths (with Operational Res) or eqv (ii) About 5 yrs exp of res in the field of transportation/subjects of Operational Res.
4. **One Translation Offcr (French/English), Naval HQrs, Def Min.** *(Post temp, likely to continue indef) (Resvd for ST, failing unresvd)* Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: (i) Deg or eqv, pref in Sc subjects. (ii) Dip or High Proficiency Certificate in French language. *Or* Shd have passed the Interpretership Exam in French from recog Instn in India/Abroad. (iii) 1 yr exp of teaching French or translation or interpretation work from French into English & vice-versa.
5. **One Technical Offcr (Photo-Litho), Armed Forces HQrs & Inter-Service Orgns, Def Min.** *(Post temp, likely to continue indef) (Resvd for ST, failing unresvd).* Pay: Rs. 650-30-740-35-880-EB-40-960. Age Not exceeding 35 yrs. EQ: (i) Dip in Printing & Allied Trades with special knowledge of Photo Lithography or eqv. (ii) 4 yrs pract exp in Photo Lithography in a well established printing firm or a Govt estt.
6. **One Asstt Dental Surgeon, Health & F.P. Deptt, Govt. of Pondicherry** *(Post temp, expected to be retained on pmt basis) (Resvd for SC).* Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: (i) A qual included in Part I & II of the Schedule to the Dentist Act, 1948 or a Dental qual approved by the Dental Council of India. (ii) Must be regd with a Dental Council.
7. **One Lecturer in the Instt of Criminology & Forensic Sc, New Delhi, Home Min.** *(Post temp, likely to continue on yr to yr basis).* Pay. Rs. 400-40-800-50-950 (Pre-revised) (Likely to be revised). Age: Not exceeding 35 yrs. EQ: Master's deg in Sociology/Criminology with specialisation in Sociology of Deviance. 1 yr exp of teaching in the subject concerned. [*Note*: Candidates who have already applied in response to Commission's Advt. No. 9, item No. 4 published on 26.2.1977 need not apply again.]
8. **Five Medical Specialists, CGHS, Patna, Hyderabad, Bangalore, Nagpur and Madras, Health & F.P. Min,** *(Posts temp, likely to continue indef) (1 post resvd for SC).* Pay, NPA & Age: Same as in item 2 above. EQ: (i) A recog medical qual. (ii) Post-grad qual in medicine, e.g. M.D., M.R C.P., Ph.D. (Medical), M.Sc (Medical), M.Sc. (Medicine) (Nagpur) or L.Med. (Dublin) or eqv. (iii) 3 yrs work in respon position in medicine for post-grad deg holders and 5 yrs work in respon position in medicine for post-grad dip holders.
9. **One Dy Asstt Dir Genl (Medical Stores), Medical Stores Orgn, Health & F.P. Min.** *(Post temp, likely to continue on long range basis) (Resvd for ST).* Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 50 yrs. EQ: (i) Master's deg in Chemistry, Biochemistry, Pharmacy or Pharmaceutical Chemistry or Deg in Chemical Engg/Chemical Tech or eqv. (ii) About 7 yrs exp in respon capacity in care, custody & handling of drugs & pharmaceuticals. (iii) Admin exp incl exp of controlling labour.
10. **One Lecturer (Ordinary Scale) in Commercial Art, College of Art, Delhi Admn.** *(Post pmt, appt initially on temp basis) (Resvd for ST, failing unresvd).* Pay: Rs. 650-30-740-35-880-EB-40-960. Age: Not exceeding 40 yrs. EQ: Deg or eqv Dip in Art (Commercial Art) About 3 yrs teaching or professional exp in Commercial Art.

**CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS FOR THE ABOVE POSTS IN UPSC OFFICE: 23.5.1977 (6 6 1977 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).**

★ *For application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (23×10 cm) giving name of post, item & Advt No. Application forms can also be obtained across the counter from (a) University Employment Bureaux, (b) Secretaries, State Public Service Commissions, (c) Officers of Union Territories of Andaman & Nicobar Islands, Port Blair, Govt. of Mizoram, Aizawl, Govt of Pondicherry, Pondicherry, Govt. of Goa, Daman & Diu, Panaji, Asstt Employment Officer, Lakshadweep, Kavaratti, Arunachal Pradesh Administration, Itanagar, and (d) Station Directors, All India Radio, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Passighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati and Calicut. These are also available at the Reception Counter of the U.P S C.*

★ Candidates belonging to Scheduled Castes/Scheduled Tribes communities may also ask for form of Caste Certificate along with their request for application forms.

★ Age on 23.5.1977 (age concession for displaced persons, SC, ST & Govt servants unless stated otherwise).

★ Qualifications relaxable for the above posts at Commission's discretion.

☆ Higher initial pay may be given according to qualifications.

★ Fee in Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application duly filled in. Candidates abroad pay fee to Indian Embassy and forward the receipt issued by the Embassy along with the application. The fee should in no case be enclosed with request for application forms.

ABBREVIATIONS : SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

### INDIAN ADMINISTRATIVE SERVICE ETC. EXAMINATION 1977

TO BE HELD FROM 3RD OCTOBER, 1977

*Notified on* : 16th April, 1977.

*Closing date* : 6th June, 1977 (20th June, 1977 for candidates abroad).

Details and forms for the above examination obtainable from Secretary on payment of Rs. 2 either by M O. or by crossed Indian Postal Orders payable to the Secretary, Union Public Service Commission at New Delhi General Post Office or on cash payment at Union Public Service Commission counter. Requests for supply of application form and full particulars of the examination *by post* must reach the office of the Commission before 30th May, 1977. However, the forms may be had personally from the counter in the office of the Commission upto 6th June, 1977.

ANNOUNCEMENT

### INDIAN FOREST SERVICE EXAMINATION, 1977 AND ENGINEERING SERVICES EXAMINATION, 1977

The Union Public Service Commission have decided that, in addition to the centres mentioned in their notices dated 22.1.1977 and 26.2.1977 for the Indian Forest Service Examination, 1977 and Engineering Services Examination, 1977 respectively, these examinations will also be held at Chandigarh. Candidates who have already submitted their applications for any of these examinations and wish to take the examinations at Chandigarh may write immediately and in any case *before 16th May, 1977* to the Secretary, Union Public Service Commission, New Delhi, giving particulars of the applications already submitted.

davp 560 (4) / 77

## మద్రాసుకు కృష్ణాజలాల చర్చల్లో ప్రతిష్టంభన

మద్రాసు, ఏప్రిల్ 21

మద్రాసు నగరానికి కృష్ణా జలాలు సరఫరా చేసే సమస్యపై అధికార స్థాయి చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది.

నగరానికి ఏ విధంగా నీటిని సరఫరాచేయాలనే అంశంపై విభేదాల కారణంగా ఈ ప్రతిష్టంభన ఏర్పడింది.

శ్రీశైలం నుండి మద్రాసుకు నీరు సరఫరా చేసేందుకు రు. 145 కోట్ల వ్యయంతో కాలువను త్రవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది. అయితే యీ కాలువ నీరును ఆంధ్రప్రదేశ్ భూముల సాగుకు ఉపయోగించుకుంటుందనే అభిప్రాయంతో గొట్టాల ద్వారా నీరు సప్లయి చేయాలని కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు సూచించాయి. గొట్టాల ద్వారా నీటి సరఫరా ఏర్పాటుకు రు. 400 కోట్లు వ్యయమవుతుంది.

చర్చలలో ప్రతిష్టంభన తొలగింపుకు జోక్యం చేసుకుని పరిష్కరించవలసిందిగా తమిళనాడు ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసిందని ఇక్కడి అధికార వర్గాలు తెలిపాయి.

మద్రాసుకు కృష్ణాజలాల పంపిణీపై మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ 1976 ఫిబ్రవరి 15 వ తేదీన కాంగ్రెసు జరిపిన సమావేశంలో ప్రకటన చేసిన తర్వాత ఆగస్టు 14 న అంతర్ రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగింది.

ఈ ఒప్పందం ప్రకారం తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర అధికారులతో కేంద్రప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. మద్రాసు నగరానికి 15 శతకోటి ఘనపుటడుగుల నీటిని ఎక్కడ నుండి, ఏ విధంగా సరఫరా చేయాలనే అంశాన్ని సిఫారసు చేసేందుకు యీ కమిటీ ఏర్పాటు అయింది.

గత సంవత్సరం జులై 10 వ తేదీన నగరంలో జరిగిన అధికారుల ప్రథమ సమావేశంలో ప్రాథమిక సాంకేతిక నివేదికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో తమిళనాడు అధికారులు రూపొందించాలని నిర్ణయించారు. ఈ ప్రాథమిక నివేదికలో వ్యయం, సరఫరా పద్ధతి మొదలైన వివరాలను కూడా రూపొందించవలసి వున్నది.

ఈ సంవత్సరం జనవరి 3 వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన రెండవ సమావేశంలో ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను పరిశీలించారు. ఈ ప్రాథమిక నివేదికలో శ్రీశైలం నుండి సోమశిల రిజర్వాయరుకు నీరు జూలై – అక్టోబరుల మధ్య తీసుకురావాలని, సోమశిల రిజర్వాయర్ నుండి కాలువ ద్వారా పూండి (మద్రాసు)కి మిగతా ఎనిమిది నెలలు నీరు సరఫరా చేయాలని సూచించారు.

కాలువ నీరును ఇరిగేషన్‌కు ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవచ్చుననే భయాన్ని వ్యక్తం చేస్తూ కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు మరో పద్ధతిని సూచించాయి. శ్రీశైలం నుండి గొట్టాలద్వారా మద్రాసుకు నీరు సంవత్సరంలోని మొత్తం 12 నెలల కాలంలో ఒక క్రమపద్ధతి ప్రకారం సరఫరా చేయాలని రెండు రాష్ట్రాలు కోరాయి.

కాలువ పద్ధతిలోనే నీటిని సరఫరా చేసే విషయాన్ని అంగీకరించినట్లయితే ఆ నీరు పెన్నానదికి ఇరిగేషన్ కొరకు మళ్ళించటం జరుగదనే హామీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యివ్వాలని కర్నాటక, మహారాష్ట్రలు కోరాయి.

ఈ దశలో ఇది సమస్యకాదని, ఒక వేళ చర్చించవలసివస్తే మరో స్థాయిలో చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించింది.

పైగా గొట్టాల ద్వారా నీరు సరఫరా చేయాలంటే రు 400 కోట్లు అవుతుందని, కాలువల ద్వారా అయితే రు. 145 కోట్లు సరిపోతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది.

ఏ ప్రాంతంనుండి నీటిని సరఫరా చేయాలనే అంశంపై స్థూలంగా ఒక ఏకాభిప్రాయం వున్నప్పటికీ కాలువద్వారా నీటిని సరఫరా చేసే పద్ధతిపై అంగీకారం కుదరలేదని అధికార వర్గాలన్నాయి.

గొట్టాలద్వారా నీటి సరఫరా ప్రతిపాదనకు సంబంధించి నిర్దిష్ట వివరాలు తెలపవలసిందిగా కర్నాటక మహారాష్ట్ర ప్రభుత్వాలను కోరటం జరిగింది. ఇప్పటివరకు ఎటువంటి ఒప్పందం కుదరనందున సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ జోక్యానికి తమిళనాడు విజ్ఞప్తి చేసింది.

---

## 1969 నుండి పరిష్కారం కాని విద్యుత్ డిప్లొమా ఇంజనీర్ల సమస్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమా ఇంజనీర్ల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ అధ్యక్షులు సంబంధించిన ఉన్నతాధికారులతో 142 పర్యాయాలు మొత్తం 200 గంటలు వినియోగించి విద్యుచ్ఛక్తి బోర్డుతో చర్చలు జరిపినా పరిష్కారం లేక పోయిందని నేడిక్కడ వెల్లడయింది.

విద్యుచ్ఛక్తి బోర్డులో దాదాపు 3 వేల మంది డిప్లొమా ఇంజనీర్లుగా, లైన్‌మెన్లుగా పనిచేస్తున్నారు. బోర్డు వారికి యింతవరకూ పూర్వోద్యోగ నియామావళిని రూపొందించలేదు. ప్రమోషన్లు లేవు. లైన్‌మన్‌గా వుద్యోగంలో చేరి లైన్‌మన్‌గానే పదవీ విరమణ చేయాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. గోవర్ధనరెడ్డి (ఎం. ఎల్. ఎ) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. మధుసూదనరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ డిప్లొమా యింజనీర్లు మొత్తం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలలో కీలకమైన స్థానాలలో పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని సబ్ స్టేషన్ల నిర్వహణలో ప్రధాన బాధ్యతలను వీరు నిర్వహిస్తున్నారు.

1969 నుండి తమ సమస్యల పరిష్కారానికి వివిధ పర్యాయాలు మంత్రుల దృష్టికి, బోర్డు దృష్టికి తీసుకురావటం జరిగింది. సమ్మెకు మాత్రం ఎప్పుడు తలపడలేదు కీలక స్థానాల్లో పనిచేస్తున్నాం. సమ్మె చేస్తే ప్రజా జీవితానికి, పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందనే అభిప్రాయంతో సమ్మెకు తలపడలేదు. గత్యంతరం లేక మే ఒకటవ తేదీనుండి నిరవధిక సమ్మెకు సిద్ధమైనామని అసోసియేషన్ నాయకులు ప్రకటించారు. (వి. వి.)

---

## ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాల అమలుకు తక్షణ చర్యలు

శ్రీ మహమ్మద్ యూసఫ్ విజ్ఞప్తి

కోళికోడ్, ఏప్రిల్ 21

ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా జమాయతే ఇస్లామీహింద్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ యూసఫ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

42 వ రాజ్యాంగ సవరణ ద్వారా కోల్పోయిన ప్రజల ప్రాథమిక హక్కులను, అత్యవసర పరిస్థితివల్ల కోల్పోయిన స్వేచ్ఛను వెంటనే పునరుద్ధరించాలని ఆయన కోరారు.

గత రాత్రి యిక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏ వ్యక్తిగాని, రాజకీయ పార్టీగాని ప్రజల హక్కులపై దాడి చేయడానికి వీలులేకుండా రాజ్యాంగాన్ని సవరించాలని ఆయన పేర్కొన్నారు.

మైనారిటీల కమిషన్‌ను నెలకొల్పడానికి సంబంధించి ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

జనతాపార్టీ చేపట్టె అన్ని మంచి చర్యలకు తన సంస్థ పూర్తి మద్దతు నిస్తాయని ఆయన హామీ యిచ్చారు.

---

## దివి తాలూకా హరిజనులపై భూస్వాముల అత్యాచారాలు

కృష్ణాజిల్లా వ్యవసాయకార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కాటుమూరు దేవసుందరరావు ప్రకటన

చల్లపల్లి, ఏప్రిల్ 21

కృష్ణాజిల్లా దివితాలూకా కాజ గ్రామంలోని హరిజనులపై భూస్వాములు సాగిస్తున్న అక్రమ చర్యలను వెంటనే అరికట్టి వారిని బీడు భూములనుండి తొలగించకుండా రక్షణ కల్పించవలసిందిగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ కాటుమూరు దేవసుందరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆయన ప్రకటన యింకా యిలా వుంది:

"కాజ గ్రామ హరిజనులకు 1973 సంవత్సరం నుండి సుమారు 400 మందికి ఒక్కొక్క కుటుంబానికి 10, 15 సెంట్లు చొప్పున బంజరుభూములను ప్రభుత్వంవారు బీజుకు యిచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా యీ భూములను పేదలు సాగుచేసుకొని అనుభవిస్తున్నారు. ఏదో విధంగా పేదలను యీ భూములనుండి తొలగించాలని భూస్వాములు ప్రతిసంవత్సరం ప్రయత్నించేస్తూనే వున్నారు.

వారు అలాంటిదౌర్జన్యానికి పూనుకున్నప్పుడల్లా రెవెన్యూ అధికారులు, పోలీసు డిపార్టుమెంటు అండతో, రిపోర్టుల ద్వారా వెనకి ఆ భూములను దక్కించుకుంటూ వస్తున్నారు.

గత సంవత్సరం మరల హరిజనులు నాటు వేసుకున్న పైరును భూస్వాములు దౌర్జన్యంగా కోసుకొని పోవటం ప్రయత్నించగా హరిజనులు అటకాయించారు. ఆ తగాదా పై కోర్టులో కేసులు కూడా జరుగుతున్నాయి. రెవెన్యూ అధికారుల జోక్యం, పోలీసు రక్షణతో తిరిగి పేదలు భూములలో వుండగలిగారు.

ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి వారంలో భూస్వాములు, "మీరంతా కాంగ్రెసుకు ఓటువేశారు, కేంద్రంలో జనతాప్రభుత్వం వచ్చిందని ఇక మీ పనిపడతామ'ని దౌర్జన్యంగా నాగళ్ళతో ప్రభుత్వం హరిజనుల కిచ్చిన బీజు భూములను దున్ని అక్రమంగా ఆక్రమించారు. అదే గ్రామంలో కళాయ గుంట హరిజనులకు బీజుకిచ్చిన భూములను పద్మానాయుడుతోట ప్రెసిడెంటు చెరువుగట్లు మున్సబు పేరుతో గోతులు కొట్టించి మట్టి తవ్వి చెరువుగట్లు పోయిస్తున్నారు. హరిజనులు ఇదేమిన్యాయమని అడుగగా "ఇది వరలో లాగా మీ ఆటలు సాగవు" మీకు దిక్కున్నచోట చెప్పుకోమని దబాయిస్తున్నారు.

ఇలాంటి చర్యలను చూసి పేద హరిజనులు భయాభ్రాంతులవుతున్నారు. అందువల్ల భూస్వాముల అక్రమ చర్యలను వెంటనే అరికట్టి హరిజనులకు రక్షణ కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను'.

---

## 1½ ఏడాదిలో మారుతి కి 1.5 కోట్ల నికర లాభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

మారుతి సంస్థ బస్సు బాడీలను నిర్మాణం ప్రారంభించిన అనంతరం ఒకటిన్నర సంవత్సరంలో ఆ సంస్థకు రు 1.5 కోట్లు నికరలాభం చేకూరినట్లు [illegible] మాజీ చైర్మన్, సంస్థ బోర్డు సభ్యుడు ప్రొఫెసర్ సమర్ చంద్ నేడు ధృవీకరించారు.

మారుతి సంస్థ రెండు సంవత్సరాలలోనే ఉత్తరాన బస్సు బాడీల నిర్మాణంలో దాదాపు గుత్తాధిపత్యం సంపాదించిందని, రెండు డజన్లకు పైగా గలవున్న బాడీ నిర్మాణ సంస్థలు మార్కెట్ నుండి దూరం చేయబడ్డాయని ఆయన పత్రికల వారికి తెలిపారు.

---

## జూన్‌లో నాగాలాండ్ ఎన్నికలు

కోహిమా, ఏప్రిల్ 21

రెండు సంవత్సరాలుగా రాష్ట్రపతిపాలన క్రింద వున్న నాగాలాండ్ శాసన సభకు జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని భావిస్తున్నారు.

ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ నాయకులతో జరిపిన చర్చల సందర్భంగా యీ విషయం సూచనప్రాయంగా తెలియచేయటం జరిగిందని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి రినో షైజా తెలిపారు.

వర్షాకాలంలో ఎన్నికలు జరిపే అవకాశాన్ని గురించి ప్రశ్నించగా వర్షాకాలం లేక రాజకీయ సంప్రదింపుల కారణంగా నాగా ప్రజలకు ప్రజాతంత్ర హక్కులు కల్పించడాన్ని విరోధించరాదని శ్రీమతి షైజా పేర్కొన్నారు.

షిల్లాంగ్ ఒప్పందంలోని నిబంధనల అమలుకు శాసన సభ ఎన్నికలు ఏ విధంగాను అడ్డురావని ఆమె అన్నారు. ఒప్పందానికి రాష్ట్రంలో వున్న రెండు పార్టీలు కాంగ్రెస్, యు. డి. యఫ్ కట్టుబడివున్నందున ఒప్పందం అమలుపరచటం మరింత సులువు అవుతుందని చెప్పారు.

నాగాలాండ్ సమస్యపట్ల ప్రధానమంత్రి, యితర కేంద్ర నాయకులు సానుభూతితో వున్నారని, త్వరగా నాగాసమస్య పరిష్కారం కావాలనుకుంటున్నారని అన్నారు.

---

## దగాకోరు అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

జనతాపార్టీ విజయంపై సావనీర్ ప్రచురిస్తున్నామంటూ వివిధ సంస్థల నుండి వ్యాపార ప్రకటనలకు డబ్బు సేకరించిన 28 ఏళ్ళ యువకుని అరెస్టు చేశారని క్రైం బ్రాంచి పోలీసులు తెలిపారు.

---

## కారు- బస్సు ఢీ: ఐదుగురు మృతి

బీహారషరీఫ్, ఏప్రిల్ 21

గత సాయంత్రం యిక్కడినుండి 10 కిలోమీటర్ల దూరంలోగల ధామోలివంతెనపై వేగంగా వెళుతున్న బస్సుతో ఒక కారు ఢీ కొన్న ఫలితంగా 5 గురు మరణించారు. ఒక బాలిక తీవ్రంగా గాయపడింది.

ఒకే కుటుంబానికి చెందిన వీరందరూ కారులో ప్రయాణం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.

---

## నక్సలైట్ల వైఖరిలో మార్పు

బెంగాల్ సర్వోదయ నాయకుని ప్రకటన

కలకత్తా ఏప్రిల్ 21

సమాజంలో సామాజిక, ఆర్థికమార్పులు తెచ్చేందుకుగాను ప్రజాతంత్ర ఉద్యమంలో పాల్గొనాలని కొంతమంది నక్సలైట్ నాయకులు భావిస్తున్నారని పశ్చిమ బెంగాలీ సర్వోదయ నాయకులు క్షితీశ్‌రాయ్ చౌదరి తెలిపారు.

జయప్రకాశ్ నారాయణ్ ప్రతినిధిగా నక్సలైట్ నాయకులైన అసింఛటర్జీ, కాను సన్యాల్, జంగల్ - సంతాల్, పెనిబోస్, సంతోష్‌రాణా, గణాదారమూర్చర్, మిహిర్ రాణా, సౌమెన్ సర్కార్, రాజశ్రీ, దాసు గుప్తాలతో మాట్లాడానని చెప్పారు. నక్సలైట్ ఖైదీలందరిని బేషరతుగా విడుదల చేయాలని తాను వాంఛిస్తున్నానని తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలఫలితాలపట్ల జైళ్లలో వున్న ఈ నక్సలైట్ నాయకులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. విడుదల చేసిన తర్వాత హింసాయుత పంథాను నక్సలైట్లు వదులుకుంటారనే విశ్వాసం తనకు వున్నదని శ్రీరాయ్‌చౌదరి తెలిపారు.

---

## భారత-పశ్చిమ జర్మనీల మధ్య తాత్కాలిక సంయుక్త కమిషన్

పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి గెన్షర్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

భారత - పశ్చిమ జర్మనీల మధ్య ఆర్థిక సాంకేతిక సహకారాన్ని మరింత మెరుగు పరుచుకొనే సమస్యను పరిశీలించడానికి, ప్రయివేటు పెట్టుబడిని పెంపొందించేందుకు మార్గాల నన్వేషించేందుకు ఒక తాత్కాలిక సంయుక్త కమిషన్‌ను నెలకొల్పేందుకు రెండు దేశాలు అంగీకరించాయి.

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి డాక్టర్ హాన్స్ డీట్రిచ్ గెన్షర్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, డాక్టర్ గెన్షర్‌ల మధ్య చర్చలు జరిగిన అనంతరం ఈ పత్రికా గోష్ఠి జరిగింది.

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ విదేశాంగ మంత్రి శ్రీ వాజపాయి యిరువురితో తాను జరిపిన చర్చల్లో రెండు దేశాల మధ్య అనేక రంగాలలో విస్తృత ఏకీభావం వున్నట్లు తేలిందని గెన్షర్ చెప్పారు.

భారత నాయకులతో తన చర్చలు రెండు దేశాల మధ్య నెలకొనివున్న సాంప్రదాయిక సన్నిహిత స్నేహ సంబంధాలలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించాయని ఆయన చెప్పారు.

రెండు దేశాలమధ్య సంబంధాలను మరింత మెరుగు పరచుకోవాలన్న ఆకాంక్షను యిరువక్షాలు వ్యక్తం చేశాయని ఆయన చెప్పారు.

రెండుదేశాల మధ్య స్నేహ సంబంధాలను కొనసాగించేందుకు భారత విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయిను పశ్చిమ జర్మనీ సందర్శించవలసిందిగా తాను ఆహ్వానించినట్లు ఆయన చెప్పారు.

రెండు దేశాల ప్రభుత్వాధినేతలు కలుసుకొనడం ఉపయోగకరమని తాను శ్రీ మొరార్జీకి సూచించానని ఆయన చెప్పారు. ఎవరు ఎవరిని ఆహ్వానిస్తారన్న విషయం పెద్ద సమస్య కాదని త్వరలోనే అభిప్రాయాలను మార్పిడి చేసుకోవాలన్న అభిప్రాయం వుందని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి చెప్పారు.

అణు ఇంధనం, సౌమనస్యత, నిరాయుధీకరణ, పొరుగు దేశాలలో పశ్చిమ జర్మనీ సంబంధాలకు సంబంధించి అనేక ప్రశ్నలకు గెన్షర్ సమాధానాలిచ్చారు.

ఇలాంటి ప్రాంతీయ మండలాలనేర్పాటు చేయాలనిగాని, తాను రాజకీయ సామాజిక వ్యవస్థలను, సిద్ధాంతాలను ఎగుమతిచేయాలనిగాని తమ దేశం భావించడం లేదని అన్ని దేశాలతో సహకారాన్ని నెలకొల్పుకోవటమే తమ దేశ ఉద్దేశమని శ్రీ గెన్షర్ చెప్పారు. తన స్వంత విధానాన్ని రూపొందించుకునే స్వేచ్ఛ ప్రతి దేశానికీ వుండాలని భారత్ - పశ్చిమ జర్మనీలు భావిస్తున్నాయని ఆయన చెప్పారు.

1978 లో జరుగనున్న ఐ రా. స. జనరల్ అసెంబ్లీ ప్రత్యేక నిరాయుధీకరణ సమావేశంలో సమగ్రంగా నిరాయుధీకరణ సమస్యను చర్చించేందుకు ఈ సంవత్సరం ఆగస్టులో బానలో కార్యదర్శుల స్థాయి సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు.

### ఆర్థికమంత్రితో పశ్చిమ జర్మనీ ప్రతినిధివర్గం చర్చలు

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న 20 మంది ఎంపీలుగల పశ్చిమ జర్మనీ ప్రతినిధివర్గం నేడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్‌ను కలుసుకున్నది.

పశ్చిమ జర్మనీ ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి గ్రెనర్ నాయకత్వాన గల ప్రతినిధివర్గం ఆర్థిక మంత్రితో రెండు దేశాల మధ్యగల ఆర్థిక సహకారాన్ని విస్తృతపరిచే అవకాశాలపై చర్చలు జరిపింది.

గ్రామీణ అభివృద్ధికి భారత నూతన ప్రభుత్వం ప్రాధాన్యత యిస్తుందని శ్రీ పటేల్ చెప్పారు.

భారత ఎగుమతులలో జర్మనీ పెట్టుబడులకు గల అవకాశాలను వారు చర్చించారు.

అంతకు ముందు భారత్‌లో విదేశీ పెట్టుబడుల సహకారంపై భారతీయ పారిశ్రామికవేత్తలతో ప్రతినిధి వర్గం చర్చలు జరిపింది. భారత వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ యం. వి. అరుణాచలం, శ్రీ హెచ్. పి. నందా చర్చల్లో పాల్గొన్నారు.

పిదప నగరక ద్రవ్యక్రమబద్ధి కట్టడాన్ని వారు పరిశీలించారు.

---

## లక్నో యూనివర్సిటీలో బాష్పవాయుప్రయోగం

లక్నో, ఏప్రిల్ 21

నేడిక్కడ లక్నో యూనివర్సిటీ ఆవరణలో రాళ్ళు రువ్వుతున్న విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు రెండు రౌండ్లు బాష్పవాయువు ప్రయోగించారు.

విద్యార్థులు రాళ్ళు విసిరిన ఫలితంగా అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్, నగర పోలీసు సూపరింటెండెంట్, 16 మంది యితర పోలీసులు గాయపడినట్లు అధికార ప్రతినిధి పత్రికలవారికి తెలిపారు.

పరీక్షలకు హాజరు కానీయకుండా కొంత మంది విద్యార్థులను, మరొక విద్యార్థుల విభాగం నిలుపు చేసినప్పుడు ఈ దుర్ఘటన సంభవించింది.

---

## రాష్ట్ర ఉద్యోగుల నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రతినిధివర్గం నిన్న ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయిని కలుసుకుని, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపై మోపుకున్న అన్ని రూపాల కక్ష సాధింపు చర్యలను వెంటనే వదలి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలివ్వవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

రాజ్యాంగంలోని నిబంధనలు 311 (2) (సి) క్రింద అసాధారణ అధికారాలతో చేసిన తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని ప్రతినిధివర్గం నొక్కి చెప్పినట్లు సమాఖ్య పత్రికా ప్రకటన తెలిపింది. అత్యవసర పరిస్థితిలో నిర్బంధ పదవీవిరమణలను కూడా ఉపసంహరించాలని కోరింది.

ఈ ప్రతినిధివర్గంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శివరామన్, గౌరవాధ్యక్షుడు శ్రీ అరవిందఘోష్, మండల కార్యదర్శులు శ్రీయుతులు సుకుమార్ సేన్, ఇ. పద్మనాభన్, ఆర్. జి. కార్నిక్ లు వున్నారు.

40 లక్షల మంది ఉద్యోగులకు ఆందోళన కలిగిస్తున్న తక్షణ సమస్యలను పేర్కొంటూ ప్రతినిధివర్గం ఒక మెమోరాండం సమర్పించింది.

వాటిలో తొలగింపులు, నిర్బంధ పదవీ విరమణ సమస్యలతో పాటుగా నిర్బంధ డిపాజిట్ పథకం రద్దు చేయాలని, జాతీయ వేతన విధానం, డి. ఎ సూత్రం రూపొందించాలని తదితరాలకు సంబంధించిన సమస్యలు వున్నాయి.

---

## ప్రపంచ బ్యాంక్ సమావేశానికి కేంద్ర ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంక్ కమిటీల సమావేశాలలో పాల్గొనేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్.ఎం. పటేల్ ఈనెల 23న వాషింగ్టన్ బయలుదేరి వెళ్తారు.

ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. మోహన్ సింగ్, ఆర్థిక సలహాదారు శ్రీ ఆర్. ఎం. హోనవార్, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. మైగల్, మంత్రి ప్రైవేటు కార్యదర్శి శ్రీ జె. శివకుమార్‌లు కూడా శ్రీ పటేల్ వెంట వెళతారు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు రాబర్టు మెక్‌నమారా అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టరు డాక్టర్ జె. హెచ్. విట్టువన్, అమెరికా విదేశాంగ మంత్రి, ఆర్థిక మంత్రులను కూడా శ్రీ పటేల్ కలుసుకుంటారు.

---

## బెంగాల్‌లో సీట్ల సర్దుబాటుకు జనతా పార్టీ వైముఖ్యం

కలకత్తా, ఏప్రిల్ 21

శాసనసభ ఎన్నికలలో సీట్ల సర్దుబాట్లకు సంబంధించి "అతివాద లేక మితవాద" రాజకీయ పార్టీలతో ప్రస్తుతానికి ఎటువంటి సంప్రదింపులు జరపరాదని పశ్చిమ బెంగాల్ జనతాపార్టీ నేడిక్కడ నిర్ణయించింది.

ఢిల్లీలో మే ఒకటవ తేదీన జరిగే జనతా పార్టీ జాతీయ సదస్సులో నిర్ణయం తీసుకొనే వరకు చర్చలు జరపరాదని రాష్ట్ర కమిటీ నేటి సమావేశంలో భావించింది.

సమావేశానంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్‌ముఖర్జీ విలేకరులతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో రెండు లక్ష్యాల కారణంగా సర్దుబాట్లు చేసుకోవటం జరిగిందని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పి. సి. సేన్ సమావేశంలో చెప్పారని అన్నారు. ఈ రెండు లక్ష్యాలు – ప్రజాస్వామ్యం, పౌరహక్కుల పునరుద్ధరణ, కాంగ్రెసేతర ఓట్లు చీలిపోకుండా నివారించటం అని శ్రీ సేన్ తెలిపారని శ్రీ ముఖర్జీ అన్నారు.

ఎన్నికల అనంతరం పరిస్థితి భిన్నమైందని ఆయన చెప్పారు.

శాసనసభ ఎన్నికలలో సీట్లు సర్దుబాటు చేసుకునే విషయమై మార్క్సిస్టుపార్టీతోను, ఇతర పార్టీలతోను కొంతమంది జనతాపార్టీ నాయకులు చర్చలు జరుపుతున్నట్లు వచ్చిన వార్తలను శ్రీ ముఖర్జీ త్రోసిపుచ్చారు.

శ్రీ పి. సి. సేన్ అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశం వెంటనే శాసనసభను రద్దు చేసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. నాలుగు గంటలపాటు జరిగిన సమావేశానికి 44 మంది సభ్యులలో 37 మంది హాజరయ్యారు.

క్రిందిస్థాయిలో జనతాపార్టీ పేరుతో 25 కమిటీలు ఏర్పడటాన్ని ప్రస్తావిస్తూ వాటికి ఎటువంటి అనుమతి లేదని సమావేశం పేర్కొంది. జనతాపార్టీ కి ఎటువంటి విద్యార్థి యువజన విభాగాలు లేవని కూడా కమిటీ ప్రకటించింది.

---

## జనసంఘ్ పత్రికల పునర్ముద్రణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

జనసంఘ్ ఇంగ్లీషు దినపత్రిక మదర్‌లాండ్, వారపత్రిక ఆర్గనైజర్ల ప్రచురణలపై నిషేధాన్ని రద్దు చేశారు.

ఈ పత్రికల డిక్లరేషన్లపై గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసింది.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం యీ రెండు పత్రికల కార్యాలయాలకు సీల్ వేశారు. ఈ పత్రికల కార్యాలయాలను తిరిగి మేనేజ్‌మెంట్ కు యివ్వటం జరిగింది.

పత్రికల పునర్ముద్రణకు అవకాశం కల్పించవలసిందిగా జిల్లా అధికారుల ముందు మేనేజ్‌మెంట్ పెట్టుకున్న దరఖాస్తులను ఆమోదించటం జరిగింది.

---

## ఆమోద యోగ్యం కాని అసెంబ్లీ రద్దు సూచన

రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రకటన

జైపూర్, ఏప్రిల్ 21

శాసనసభల రద్దుకు కేంద్ర హోంమంత్రి చేసిన సూచన ప్రజాతంత్ర, రాజ్యాంగ విరుద్ధం కనుక దానిని తాను ఆమోదించలేనని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి నేడిక్కడ అన్నారు.

హోంమంత్రి లేఖ అందిందని, ఈ రోజే సమాధానం పంపుతున్నానని శ్రీ జోషి తెలిపారు.

గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందిందని, ప్రజలు యిచ్చిన తీర్పు కాలపరిమితి పూర్తి అయ్యేవరకు ప్రభుత్వం కొనసాగాలని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మామూలుగా వుందని, అందువల్ల శాసనసభను రద్దుచేయటం ఏమాత్రం సమర్థనీయంకాదని పేర్కొన్నారు.

1971 లో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లలో కాంగ్రెసుపార్టీ అనేకసీట్లు గెలుచుకున్నప్పటికీ ఆరెండురాష్ట్రాలలో యస్.వి.డి. ప్రభుత్వాలు కొనసాగాయనిఅన్నారు. కాంగ్రెసుపార్టీ పూర్తి విజయాలు సాధించిన తర్వాత కాంగ్రెసేతర నాయకులెవరూ యస్. వి. డి. ప్రభుత్వాలు రాజీనామా చేయాలని సూచించలేదన్నారు. రాజస్థాన్‌లో 1971 లో ఉదయపూర్, చిత్తోర్‌ఘర్, చిత్వార్, కోటా లోక్‌సభ స్థానాలను ప్రతిపక్షాలు గెలుచుకున్నాయి. అయితే 1972 శాసనసభ ఎన్నికల్లో యీ పార్లమెంటరీ నియోజకవర్గాలలోని అన్ని శాసనసభ స్థానాలను కాంగ్రెసుపార్టీ గెలుచుకున్నది. లోక్‌సభకు గెలిచిన ప్రతిపక్షసభ్యులు రాజీనామా చేయాలని "మేము కోరలేదు" అని ఆయన పేర్కొన్నారు.

---

## కలకత్తా రేవు కార్మికుల సమ్మె కొనసాగింపు

కలకత్తా, ఏప్రిల్ 21

ప్రయివేట్ ఆపరేటర్ల అధీనంలోగల 5 వేల మంది రేవు కార్మికుల సమ్మె నేడు రెండవ రోజు కూడా కొనసాగడంతో కలకత్తా రేవులో లోడింగ్, అన్‌లోడింగ్ పని పూర్తిగా స్తంభించిపోయింది.

రేవు డాక్ కార్మికులతో సమానంగా వేతనాలు యివ్వాలన్న తమ డిమాండ్‌కు తోడ్పాటుగా వారు నిరవధిక సమ్మె చేస్తున్నారు.

ఈ కార్మికుల డిమాండ్లు ఆమోదించే దాకా సమ్మె కొనసాగుతుందని కలకత్తా రేవు కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మకన్‌ఛటర్జీ పేర్కొన్నారు.

---

## రెసిడెన్షియల్ పాఠశాల పిల్లలకు స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

1977 – 78లో ఆమోదించిన రెసిడెన్షియల్ సెకండరీ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 500 స్కాలర్ షిప్పులు ఇస్తుంది.

పిల్లలకిచ్చే ఈ స్కాలర్ షిప్పులను అర్హత, ఆర్థిక స్తోమత ప్రాతిపదికపై యివ్వడం జరుగుతుంది. అన్ని మినహాయింపులుపోగా తలిదండ్రులఆదాయం నెలకు రు. 500 లోపున్న పిల్లలకు ఈ స్కాలర్ షిప్పులిస్తారు. వేతనాలు పొందే వారికి సంబంధించి, మూల వేతనం, యితర వనరులనుండి లభించే ఆదాయాన్ని దృష్టికి తీసుకోవడం జరుగుతుందని అధికార పత్రికా ప్రకటన తెలిపింది.

---

## తాబేలు మాంసంతిని 5 గురు పిల్లల మృతి

తిరునల్వేలి ఏప్రిల్ 21

నిన్న యిక్కడి నుండి 60 కిలో మీటర్లదూరంలోగలవున్నకాయల్‌గ్రామంలో తాబేలు మాంసం తిన్న అనంతరం 2, 6 సంవత్సరాల మధ్య వయసున్న 4 గురు పిల్లలు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

ఆ మాంసాన్ని తల్లి తిన్నందున ఒక పసికందు కూడా మరణించింది.

తీరప్రాంతంలో కొంతమంది మత్స్యకారులు ఒక పెద్ద తాబేలును పట్టి గ్రామస్తులకు అమ్మారు.

ఈ మాంసం తిన్న మరికొందరు వాంతులు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

---

బెంగుళూరు, ఏప్రిల్ 22

ఒక క్రిమినల్ కేసులో న్యాయమూర్తిపై వత్తిడి తేవడానికి కొందరుమంత్రులు ప్రయత్నించారన్న ఆరోపణకు సంబంధించి ఆ మంత్రుల పేర్లను వెల్లడించడానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరాకరించిన దృష్ట్యా, ఈ విషయంలో ప్రభుత్వం యిక ఏలాంటి చర్యలు తీసుకోదని ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నిన్న శాసనమండలిలో చెప్పారు.

---

## రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించటం సరికాదు

– స్వరణ్ సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

కేంద్రంలో అధికారంలోవున్న మిశ్రమ ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను అతిక్రమించితే రాజ్యాంగానికి, నైతిక ప్రమాణాలకు తీరని అన్యాయం చేసినట్లు కాగలదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం సూత్రాల ప్రాతిపదికపై ఏర్పడివున్నాయని, ఆలిండియా రేడియో ఇంటర్వ్యూలో పాల్గొంటూ చెప్పారు. కొన్ని వాదనలతో వీటిని అతిక్రమించడం సరికాదని తెలిపారు. రాజ్యాంగ ప్రమాణాలను అతిక్రమించితే న్యాయంపట్ల ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని తెలిపారు.

కాంగ్రెస్‌ను ప్రజలు పూర్తిగా తిరస్కరించారనడం పొరపాటు. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసుకు 34శాతం ఓట్లువచ్చాయి. ఇది చాల పెద్ద సంఖ్య. అలాగే 9 రాష్ట్ర శాసనసభలకూ ఐదేళ్ళ కాలం ముగిసిందనడం కూడా పొరపాటు.

ఉత్తరప్రదేశ్, బీహార్ శాసనసభలు తమ సాధారణ పదవీ కాలంలో మూడు సంవత్సరాలు మాత్రమేపూర్తి చేశాయి.

ఓటర్లు తిరస్కరించారన్న వాదన పెట్టే పక్షంలో దక్షిణాదిలో తమ ఫలితాల తీరుకు కేంద్ర మిశ్రమ ప్రభుత్వం సమాధానమేమి ఇస్తుందో నాకు తెలీదు. అధికార మిశ్రమ ప్రభుత్వాన్ని దక్షిణాది ప్రజలు పూర్తిగా నిరాకరించారు.

అసెంబ్లీల రద్దుకై తొమ్మిది మంది ముఖ్యమంత్రులకు హోంమంత్రి విజ్ఞప్తి రాజకీయ దురుద్దేశంతో కూడినది పని తీరు కాక, వాగ్దానాలతో ప్రజల ముందుకెళ్లాలని అధికార మిశ్రమ ప్రభుత్వం చూస్తున్నట్లుందన్నారు.

అత్యవసర పరిస్థితిని ప్రస్తావిస్తూ దాని విధింపు అనివార్యమయింది. అయితే అత్యాచారాలు జరిగినమాట నిజం. దానికి తీవ్రంగా విచారిస్తున్నాం. అత్యాచారాలు అసలు మా విధానం కావు. అత్యాచారాలు జరపరాదని స్పష్టమైన ఉత్తర్వులున్నప్పటికీ అవి జరిగాయి. ప్రజల తీర్పును కాంగ్రెస్ నమ్రతతో స్వీకరించింది. అయితే ఇంకా ఇదే విషయాన్ని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు పదేపదే లేవనెత్తడం భావ్యంకాదు.

రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఫక్రుద్దీన్‌అహ్మద్ మరణించిన సమయానికి ఉన్న ఎలక్టోరల్ కాలేజ్ ప్రతినిధులే "నిజమైన ప్రతినిధులు". ఎలక్టోరల్ కాలేజ్‌కి మరే ఇతర నిర్వచనమిచ్చినా అది రాజ్యాంగంతో పొందికలేని దవుతుంది అన్నారు.

---

## ఈ నెల 23 న తీర్పు

కేరళ హైకోర్టు నిర్ణయం

కొచ్చిన్, ఏప్రిల్ 21

రాజన్ కేసులో హైకోర్టు యిచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకొనేందుకు అనుమతిని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్ పై హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు విచారించింది. ఈ పిటిషన్ పై తన తీర్పును యీ నెల 23 న ప్రకటించడం జరుగుతుందని తెలిపింది.

అయితే ఆ విద్యార్థి పోలీసు కస్టడీలోగాని నిర్బంధంలోగాని లేడని ఆ విద్యార్థి ఎక్కడ వున్నదీ తెలుసుకొనడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని అడ్వొకేట్ జనరల్ శ్రీ యం. యం. అబ్దుల్ ఖాదర్ గత మంగళవారం కోర్టులో ఒక మెమో సమర్పించారు.

---

## శ్రీ జయప్రకాశ్‌కు పూర్తి విశ్రాంతి

డాక్టర్ల సూచన

బొంబాయి, ఏప్రిల్ 21

ఇక్కడి జస్లోక్ ఆస్పత్రిలో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, సందర్శకులను ఎవరినీ కలుసుకోరాదని ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లు సూచించారు.

నిన్న శ్రీ జయప్రకాష్‌కు జ్వరంగా వున్నా, అయన పరిస్థితి మెరుగుపడుతున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు నేడు తెలిపాయి.

---

## కర్నాటక ప్రభుత్వంచే ఏకసభ్య కమిషన్

లారెన్స్ స్నేహలతారెడ్డిలపై అత్యాచారాల, విచారణకు

బెంగుళూరు, ఏప్రిల్ 21

అత్యవసర పరిస్థితి కాలంలో లారెన్స్ ఫెర్నాండెజ్, కీ॥ శే॥ శ్రీమతి స్నేహలతా రెడ్డిలపై అత్యాచారాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలను విచారించేందుకు కర్నాటక ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం. సంతోష్‌తో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది.

ఆరు నెలలలోగా నివేదిక సమర్పించాల్సిందిగా కమిషన్‌ను కోరడం జరిగిందని నేడిక్కడ విడుదలచేసిన ఒక అధికార ప్రకటన తెలిపింది.

---

## కేంద్ర సచివాలయంలో పోలీసు అధికారుల నియామకం

కేంద్ర పరిశ్రమల మంత్రి వెల్లడి

రాయపూర్, ఏప్రిల్ 21

అత్యవసర పరిస్థితి అమలులో వున్నప్పుడు కేంద్ర సచివాలయంలో పలువురు పోలీసు అధికారులను వివిధ హోదాలలో నియమించిందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్‌వర్మ యిక్కడ చెప్పారు.

సచివాలయంలో పాలన అధికారుల పని తీరుకు పోలీసు అధికారుల పని తీరుకు చాలా వ్యత్యాసమున్నదని, సచివాలయం పని తీరులో ఇది గందరగోళాన్నిసృష్టించిందని ఆయనన్నారు.

ఈ పరిస్థితిని జనతాపార్టీ ప్రభుత్వం తొలగిస్తున్నది. సచివాలయం పని తీరును మెరుగుపరుస్తున్నది. పాలన అధికారులు పని చేసే చోట పోలీసు అధికారులను గత ప్రభుత్వం ఎందుకు నియమించిందో తనకు ఇంకా అర్థంకాలేదని ఆయనన్నారు.

---

## కావలి మున్సిపాలిటీచే సాంస్కృతికోత్సవాలు

మున్సిపల్ కమిషనర్ ప్రకటన

కావలి, ఏప్రిల్ 21

విద్యార్థులలో కళా నైపుణ్యాన్ని పెంపొందించేందుకుగాను కావలి మున్సిపాలిటీ ప్రతి సంవత్సరం సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించగలదని మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. హెచ్. రామసుబ్బారెడ్డి ప్రకటించారు.

ఈ నెల 17 న ఇక్కడ మున్సిపల్ ఆఫీసు ఆవరణలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

ప్రముఖ జర్నలిస్టు శ్రీ కె. యస్. ఆర్. శర్మ ఆంధ్రుల సంస్కృతి, చరిత్రను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ 20 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి స్టేట్ బ్యాంకు ఏజెంట్ శ్రీ కె. రామమూర్తి బహుమతులు అందజేశారు.

నవంబరులో సంభవించిన తుపాను కారణంగా ఈ బహుమతి ప్రదానోత్సవసభ వాయిదా వేయబడింది.

టి. పి. ఆర్. ఓ. శ్రీ వై. వి. రత్నం వందన సమర్పణ చేశారు. అనంతరం ఓ. మురళీకృష్ణ, కుమారి యస్. విజయలక్ష్మి లలిత సంగీతం కార్యక్రమాన్ని నిర్వహించారు.

---

## క్రీడావని

### మచిలీపట్నంలో బ్యాడ్మింటన్ పోటీలు

మే 13 నుండి 15 వరకు

మచిలీపట్నం, ఏప్రిల్ 21

మచిలీపట్నం స్పోర్టింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యాన మే 13 నుండి 15 వరకు యిక్కడ కీ॥ శే॥ గోవరాజు నారాయణరావు మెమోరియల్ ఓపెన్ నాకౌట్ లీగ్ డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయి.

పోటీలలో పాల్గొన దలచినవారు మే 5వ తేదీలోగా తమ ఎంట్రీలను శ్రీ ఎస్. పాండురంగారావు కేరాఫ్ డాక్టర్ డి. సుబ్బారావు మచిలీపట్నంకు పంపాలి.

### గోల్డ్ కప్ ఫుట్ బాల్

హైదరాబాద్, ఏప్రిల్ 21

ఇక్కడ గోషామహల్ స్టేడియంలో జరుగుతున్న నిజాం గోల్డ్ కప్ ఫుట్ బాల్ క్వార్టర్ ఫైనల్ పోటీలలో నేడు హైదరాబాద్ సెంట్రల్ ఎక్సైజ్ జట్టు 1.0 గోలుతో రాజస్థాన్ పోలీసు జట్టును ఓడించి అందరికి ఆశ్చర్యాన్ని కల్గించింది.

1973–74 లో రాజస్థాన్ పోలీసు జట్టు రాజస్థాన్ ఆర్మ్‌డ్ కాన్‌స్టబులరీ పేరుతో గోల్డ్‌కప్పు ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొంది.

### రాయనపాడులో చెడుగుడు పోటీలు

రాయనపాడు, ఏప్రిల్ 22

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా రాయనపాడులో శ్రీ సి. సీతారామయ్య అండ్. శ్రీ వి. బి. పూర్ణచంద్రరావు మెమోరియల్ చెడుగుడు పోటీ జూనియర్లు ఏప్రిల్ 28వ తేదీన నుండి మే ఒకటవ తేదీ వరకు జరుగుతాయి.

గుంటూరు, కృష్ణాజిల్లాల వారికిమాత్రమే ఈ పోటీలలో పాల్గొనుటకు అనుమతించబడును.

టీములు పంపదలచువారు 24వ తేదీ లోపుగా పంపాలి. కమిటీ నిబంధనలకు బద్ధులై వుండాలి. శ్రీ వేణుగోపాలస్వామి యువజన సంఘంవారు పోటీలు నిర్వహిస్తున్నారు.

విన్నర్సుకు రు. 116, 6 కప్పులు, రన్నర్సుకు రు 58 6 కప్పులు, రెండు ప్రత్యేక బహుమతులు వుంటాయి.

"శ్రీ వేణుగోపాలస్వామియువజనసంఘం రాయనపాడు, విజయవాడ తాలూకా" చిరునామాకు వ్రాయాలి.

# పాకిస్థాన్ నగరాల్లో సైనికశాసనం

ఇస్లామాబాద్, ఏప్రిల్ 21

పాకిస్థాన్‌లోని మూడు పెద్ద నగరాలు కరాచి, లాహోర్, హైదరాబాద్‌లలో ప్రభుత్వం నేటిరాత్రి మార్షల్‌లా ప్రకటించినట్లు పాక్ రేడియో తెలియజేసింది.

ప్రధాని భుట్టోకు వ్యతిరేకంగా కొనసాగుతున్న రాజకీయ ఉద్యమం సందర్భంగా ఘర్షణలు జరుగుతున్నందువల్ల కరాచీ, హైదరాబాద్‌లలో యిప్పటికే నిరవధికంగా కర్ఫ్యూ విధించారు.

మార్షల్‌లా విధించడానికి గల కారణాలను పాక్ రేడియో వివరించలేదు.

మార్చి 7న జరిగిన ఎన్నికలలో పీపుల్స్‌పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రధాని భుట్టో అనేక అవకతవకలు, అక్రమాలకు పాల్పడ్డారని, అందువల్ల ఆయన రాజీనామాచేసి తిరిగి ఎన్నికలు జరపాలని డిమాండ్‌చేస్తూ ప్రతిపక్షాలు గత ఆరు వారాలుగా ఆందోళన చేస్తున్నాయి.

అప్పటినుండి జరుగుతున్న ఘర్షణలలో యిప్పటికి కనీసం 200 మంది మరణించారు.

భుట్టో రాజీనామాకై రేపు దేశవ్యాపితంగా సమ్మె, ప్రదర్శనలు జరపాలని ప్రతిపక్ష సంఘటన పిలుపిచ్చిన సమయంలోనే మార్షల్‌లా ప్రకటించబడింది.

రేపటి సమ్మె ప్రదర్శనతో భుట్టో వ్యతిరేక ఆందోళన మరింత ఉధృతరూపం దాలుస్తుందని పరిశీలకుల అంచనా.

హైద్రాబాద్‌లో నేడు కర్ఫ్యూను ఉల్లంఘించిన యిరువురిని కరాచీలో ఒకరిని పోలీసులు కాల్చి చంపినట్లు అధికారవర్గాల కథనం.

### ప్రతిపక్ష నాయకుని అరెస్టు

ప్రతిపక్ష జాతీయ సంఘటన నాయకుడు రిటైర్డ్ మేజర్ జనరల్ ఎ ఎ కె నియాజీని నేడు హైదరాబాద్ సింధ్‌లో అరెస్టుచేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

అభ్యంతరకర ప్రసంగాలు చేసినందుకు అత్యవసరపరిస్థితి నిబంధనల క్రిందఆయనను అరెస్టు చేశారు.

భారత - పాకిస్థాన్‌ల మధ్య 1971 యుద్ధంలో ఢాకాలో లొంగుబాటు పత్రాలపై మేజర్ జనరల్ నియాజీ సంతకం చేశారు.

మరో రిటైర్డ్ ఆర్మీ మేజర్ ఇంటిలో నియాజీని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. రిటైర్డు మేజర్‌నుకూడా అరెస్టు చేశారు.

### సహాయక దేశాల సమావేశం వాయిదా

ఈ నెల 26 28 తేదీలలో వాషింగ్టన్‌లో జరుగనున్న పాక్ సహాయక దేశాల సంస్థ సమావేశాన్ని వాయిదా వేయాల్సిందిగా పాక్ ప్రభుత్వం కోరింది

పాక్‌లో రాజకీయ అనిశ్చితవల్ల పాక్‌కు ఋణాల నివ్వడానికి కొన్ని దేశాలు వెనుకాడ వచ్చునన్న ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని జులై వరకు వాయిదా వేయాలని పాక్ కోరిందని విశ్వసనీయవర్గాలు తెలిపాయి ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన ప్రపంచ బ్యాంకు కూడా యిందుకు అంగీకరించింది.

### తొలి వార్తలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

పాకిస్థాన్‌లోని సింధ్ రాష్ట్రంలోని హైద్రాబాద్ నగరంలో నేటి మధ్యాహ్నం నుండి నిరవధికంగా కర్ఫ్యూ విధించారు. రోడ్లపై ఎవరైనాకనిపిస్తే కాల్చివేయాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసిందని పాక్ రేడియో తెలిపింది

కనిపిస్తే కాల్చివేసే ఉత్తర్వును నేటి సాయంత్రం 4-30 గంటలకు హైదరాబాద్ జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసినట్లు రేడియో తెలిపింది.

సింధ్ రాష్ట్ర రాజధాని కరాచీలో నేటి ఉదయం నుండి నిరవధికంగా కర్ఫ్యూ విధించబడిన విషయం పాఠకులకు విదితమే.

హైదరాబాద్‌లో కర్ఫ్యూ నిరవధికంగా కొనసాగుతుందని రేడియో తెలిపింది.

# అన్ని దేశాలతో భారత్ మైత్రి

### మంత్రి శ్రీ వాజ్‌పాయ్ వెల్లడి

ఫిరోజ్‌పూర్, ఏప్రిల్ 21

శాంతికాముక దేశంగా భారత్ అన్ని దేశాలకు తన మైత్రీ హస్తాన్ని విస్తరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ పేర్కొన్నారు.

విదేశీ వ్యవహారాల మంత్రి పదవి స్వీకరించిన అనంతరం ప్రప్రథమంగా పంజాబ్‌లో పర్యటిస్తున్న సందర్భంగా పెద్ద బహిరంగసభలో ఆయన మాట్లాడారు.

ధరల పెరుగుదలను సహించేది లేదని ఆయన వ్యాపారులను హెచ్చరించారు. సహేతుకమైన రీతిలో కొద్ది లాభాలు సమకూర్చుకోవాలని, తద్భిన్నంగా వ్యవహరించే వారిపై తీవ్రమయిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

పీడనకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన రోజున జనతాపార్టీ అధికారంనుండి వైదొలగుతుందని, తిరిగి దేశంలో అలాంటి రోజు ఎన్నటికీ రాదని ఆయన పేర్కొన్నారు

నూతన గోధుమ విధానంపై కొన్ని వర్గాలు చేస్తున్న విమర్శ నిరాధారమైందని, రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాలని భావించినందునే జనతా ప్రభుత్వం గోధుమ ధరను పెంచలేకపోయిందని ఆయన అన్నారు.

# ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ రద్దు : తాత్కాలిక రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ కాలపరిమితిని అయిదేళ్ళనుండి ఆరేళ్ళకు పొడిగిస్తూ గత ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సును ఉపసంహరించుకొంటూ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి నేడొక ఉత్తర్వు జారీచేశారు.

మెట్రోపాలిటన్ కౌన్సిల్‌కు సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరుగుతాయని ఒక పత్రికా ప్రకటన తెలిపింది.

కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ్ యితర ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లను పదవీ బాధ్యతలనుండి తొలగిస్తూ తాత్కాలిక రాష్ట్రపతి మరో ఉత్తర్వు జారీ చేశారు. ఈ తొలగింపు వెంటనే అమలులోకి వస్తుంది.

ఇంతకు ముందు అధికారంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ఒక బిల్లును నూతన ప్రభుత్వం పార్లమెంట్ ముందుంచింది. ఆ బిల్లును లోక్‌సభ ఆమోదించింది కాని కాంగ్రెసుకు మెజారిటీవున్న రాజ్యసభచే నిలిపివేయబడింది.

అందువల్ల ఆర్డినెన్సును ఉపసంహరించుకొంటూ తాత్కాలిక రాష్ట్రపతి ఉత్తర్వు జారీ చేశారు.

### రాధారమణ్ విమర్శ

మెట్రోపాలిటన్ కౌన్సిల్ పదవీకాలాన్ని పెంచే ఆర్డినెన్సును ఉపసంహరించుకున్న రాష్ట్రపతి ఉత్తర్వు అసాధారణపద్ధతిలో మెట్రోపాలిటన్ కౌన్సిల్‌ను రద్దుపరిచిందని కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాధారమణ్ విమర్శించారు.

### జనతా నాయకుని హర్షం

రాష్ట్రపతి ఉత్తర్వువల్ల మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో జనతా పార్టీ నాయకుడు శ్రీ మదన్‌లాల్ ఖురానా హర్షం ప్రకటించారు.

మెట్రోపాలిటన్ కౌన్సిల్‌ను రద్దు చేయడంతో గత రెండేళ్లుగా జరుగుతున్న అత్యాచారాలు ఆగిపోయాయని ప్రజలకు యీ ఉత్తర్వు ఆశలను కల్పిస్తుందన్నారు

ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లకు వ్యతిరేకంగా కొన్ని ఆరోపణలతో ఒక మెమొరాండం తయారు చేశామని దానిని ఈనెల 23న హోంమంత్రి చరణ్‌సింగ్‌కు సమర్పిస్తామని ఆయన చెప్పారు

# బంగ్లాదేశ్ అధ్యక్షునిగా జియావుర్ రహ్మాన్

### 'అనారోగ్య కారణాలపై" ప్రస్తుత అధ్యక్షుని రాజీనామా

ఢాకా, ఏప్రిల్ 21

అనారోగ్య కారణాలపై బంగ్లాదేశ్ అధ్యక్షులు ఎ. యమ్. సయామ్ నేడు తమ పదవికి రాజీనామా చేశారు.

చీఫ్ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ జియావుర్ రహ్మాన్‌ను నూతన అధ్యక్షునిగా నామినేట్ చేయటం జరిగిందని అధికార ప్రకటనలో తెలిపారు.

జనరల్ జియావుర్ రహ్మాన్‌చే అధ్యక్షునిగా ఈరోజు మధ్యాహ్నం ప్రధాన న్యాయమూర్తి ఎ. బి. మహ్మద్ హుస్సేన్ ప్రమాణస్వీకారం చేయించారు.

41 సంవత్సరాల జనరల్ జియావుర్ రహ్మాన్ బంగ్లాదేశ్ ఆరవ అధ్యక్షునిగా బంగభవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఐదు సంవత్సరాల క్రితమే బంగ్లాదేశ్ ఏర్పడింది.

1975 నవంబరు 7న అధికారంలోకి వచ్చిన 61 సంవత్సరాల సయామ్ 1975 ఆగస్టు 20న అధ్యక్ష ఉత్తర్వు ప్రకారం జియావుర్ రహ్మాన్‌ను నామినేట్ చేశారు. పదవీకాలం పూర్తికాకముందే అధ్యక్షులు రాజీనామా చేస్తే వారసుడిని నామినేట్ చేసేందుకు 1975 ఆగస్టు 20 ఉత్తర్వు అవకాశంకల్పిస్తుంది

గత సంవత్సరం నవంబరు 29న బంగ్లాదేశ్ చీఫ్ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్‌గా జనరల్ జియా నియమితులయ్యారు

గతంలో బంగ్లాదేశ్ అధ్యక్షులుగా షేక్ ముజిబుర్ రహ్మాన్, అబూ సయీద్ చౌదరి, మొహమ్మదుల్లా, కొండకర్ ముస్తాక్ అహ్మద్‌లు పనిచేశారు.

ఐదు నెలల క్రితం గుండెపోటుకు గురైన సయామ్ దేశాధినేతగా కొనసాగలేనని నెల రోజుల క్రితం తెలియజేశారు.

సైన్యాధిపతి పదవినుండి వైదొలిగేందుకు నిరాకరిస్తూ వచ్చిన జియావుర్ రహ్మాన్ చివరకు అధ్యక్ష బాధ్యతలను స్వీకరించేందుకు అంగీకరించారు.

# అనంత్ ప్రకటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ప్రజాస్వామ్య కాంగ్రెస్‌లో చేరాలన్న అభిప్రాయాన్ని తాను వ్యక్తం చేసినట్టు వచ్చిన వార్తలను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా ఖండించారు.

ఈ విషయంలో కాంగ్రెసు మాజీమంత్రి శ్రీ గణేష్‌రామ్ అనంత్ తన ప్రకటనను దురుద్దేశ పూర్వకంగా వక్రీకరించారని ఆయన అన్నారు.

నిన్న ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరిన శ్రీ అనంత్ ఒక ప్రకటనలో శ్రీ శుక్లా టెలిఫోన్‌లో తనతో మాట్లాడుతూ "మేమెందుకు తొందరపడతాం మనమంతా సి. ఎఫ్. డి లో చేరబోతున్నాం" అని శ్రీ శుక్లా చెప్పినట్లు తెలిపారు.

ఆ విధంగా తాను చెప్పలేదని, వాస్తవానికి ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరవద్దని శ్రీ అనంత్‌కు తాను సలహా యిచ్చినట్లు చెప్పారు.

# కర్నాటక మంత్రివర్గ సభ్యులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు

### రాష్ట్ర ఆరోగ్య మంత్రి వివరణ

బెంగుళూరు ఏప్రిల్ 21

రాష్ట్ర మంత్రివర్గ సభ్యులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకునేందుకు ఎంత మంది అర్హులో, ఎంత మంది మంత్రులు ఆపరేషన్‌లు చేయించుకున్నారో తనుగాని సభకు తెలియ పరచలేనని నేడు కర్నాటక శాసన మండలిలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ హెచ్. యం. చెన్నబసప్ప తెలియ చేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన సభ్యులమధ్య పై విషయం చెప్పారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కు సంబంధించి 1976-77 సంవత్సరానికి మొదటిలో నిర్ణయించిన 1.44 లక్షల లక్ష్యం మొదటి ఆరుమాసాలలోనే సాధించబడిందని అనంతరం ఈ లక్ష్యం 6 లక్షలుగా మార్పు చేయబడిందని ఇప్పటికి 4 31లక్షల ఆపరేషన్‌లు చేయటం జరిగిందని ఆయన తెలిపారు

పోలీసులు, ఉపాధ్యాయులకు ఇతరులకు ప్రత్యేక కోటాలు నిర్ణయించబడినాయని, బలప్రయోగం జరిగిందని చేయబడిన విమర్శలను ఆయన నిరాకరించారు.

బలవంతంగా ఆపరేషన్‌లు చేయటంవల్ల ఎవరూ మరణించలేదు ఇతర కారణాలవల్ల మరణించిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించబడింది అని ఆయన చెప్పారు.

# మరో 3 భూసంస్కరణల అప్పిలేట్ ట్రిబ్యునళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 21

కొన్ని అప్పిలేట్ ట్రిబ్యునళ్ళలో అనేక భూసంస్కరణల అప్పీళ్ళు పెండింగ్‌లో వున్న దృష్ట్యా ఈ క్రింద తెలిపిన ప్రదేశాలకు ఈ నెల 15 నుండి మరో మూడు ట్రిబ్యునళ్ళను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

1. భూసంస్కరణల అప్పిలేట్ ట్రిబ్యునల్-కేంద్ర కార్యాలయం, ఏలూరు: పరిధి. పశ్చిమ గోదావరి జిల్లా.
2. భూసంస్కరణల అప్పిలేట్ ట్రిబ్యునల్ మచిలీపట్నం - పరిధి కృష్ణాజిల్లా.
3. భూసంస్కరణల అప్పిలేట్ ట్రిబ్యునల్ మహబూబ్‌నగర్ పరిధి - మహబూబ్‌నగర్ జిల్లా.

విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, ఖమ్మం కరీంనగర్‌లలో గత డిసెంబర్‌లో ఎనిమిది భూసంస్కరణల అప్పిలేట్ ట్రిబ్యునళ్ళను ప్రభుత్వం నెలకొల్పింది.

---

రాయపూర్, ఏప్రిల్ 22

గ్రామీణ యువకులకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం కుటీర, గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్య పెట్టినట్లు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ వెల్లడించారు.

# వినోద యాత్రా కేంద్రాల అభివృద్ధికి బృహత్ పథకం

### రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం

విశాఖపట్నం, ఏప్రిల్ 21

రాష్ట్రంలోని వినోద యాత్రా కేంద్రాల అభివృద్ధికి బృహత్ పథకాన్ని రూపొందించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించినట్లు రాష్ట్ర వినోదయాత్ర శాఖ మంత్రి శ్రీ సి హెచ్. దేవానందరావు తెలియజేశారు.

విశాఖపట్నం, భీమునిపట్నం బీచ్‌లను అభివృద్ధి చేయటానికి పథకాలు సిద్ధంచేయబడతాయని పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు

వినోదయాత్రా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ అజీజ్‌సింగ్ టూరిజం డైరక్టరు శ్రీ మహాప్రకాష్‌లతోపాటు ఆయన విశాఖపట్నం బీచ్‌ని సందర్శించారు. విశాఖ బీచ్‌లో పిక్నిక్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, అరకు లోయలో టూరిస్టు కాంప్లెక్సును ఏర్పాటు చేస్తామని అన్నారు.

సిటీలో 20 లక్షల రూపాయలతో హోటల్ సముదాయాన్ని నెలకొల్పుతామని అన్నారు.

హైదరాబాదులోని హుస్సేన్‌సాగర్ వద్ద రు.20 లక్షలతో జలక్రీడల కాంప్లెక్సును ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు సర్వే జరిపే నిమిత్తం క్రీడా మండలి త్వరలో ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నదని, గ్రామీణ క్రీడల ప్రోత్సాహానికి తీసుకోవలసిన చర్యలను ఉప సంఘం సూచిస్తుందని అన్నారు.

# ఎయిర్‌స్టాఫ్ డిప్యూటీ ప్రధానాధికారిగా ఎయిర్ మార్షల్ జహీర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఎయిర్ మార్షల్ జె. జహీర్‌ను వైమానికదళ కేంద్ర కార్యాలయంలో ఎయిర్‌స్టాఫ్ డిప్యూటీ ప్రధానాధికారిగా నియమించినట్లు నేడిక్కడ ఒక అధికార ప్రకటన తెలిపింది.

ఎయిర్ మార్షల్ జహీర్ వైమానిక దళంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. ఎయిర్ స్టాఫ్ ప్రధానాధికారికి విధానాలు, ప్రణాళికల అసిస్టెంట్‌గా జహీర్ పని చేశారు.

అనుభవం గల్గిన పైలెట్‌గా ఎయిర్ మార్షల్ జహీర్ పూనాలోని ఆర్మమెంట్ టెక్నాలజీ సంస్థ నుండి ఉన్నత సాంకేతిక పట్టాలను పొందారు.

ఎయిర్ మార్షల్ జహీర్‌కు 1972 లో అతి విశిష్టసేవా పతకం, 1976 లో పరమ విశిష్టసేవా పతకం లభించాయి

# రహస్య కార్యకలాపాల్లో 30 వేల ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు

### ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ జోషి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్‌లో పరిగణించదగ్గ ప్రతిపక్షం లేనందువల్లనే కాంగ్రెసు విజయం సాధించగలిగిందని ఆర్. యస్. యస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యాదవరావు జోషి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్టిలో అన్నారు.

ఆర్. యస్. యస్ పైన చేసిన ఆరోపణలను జయప్రకాష్ దేశద్రోహి అనిచేసిన ఆరోపణలను ప్రజలు ఎన్నికల ద్వారా తిరస్కరించారని ఆయన అన్నారు. 'ఆర్. యస్. యస్. మంచి సంస్థ కాదని, జయప్రకాశ్ దేశద్రోహి అని దక్షిణ భారతదేశ ప్రజలు భావించినట్లు దీని అర్థమా" అని ఒక విలేకరి ప్రశ్నించగా పరిగణించదగ్గ ప్రతిపక్షం లేనందువల్లనే కాంగ్రెసు యిక్కడ విజయం సాధించిందని, యిక్కడ ఎన్నికల ఫలితాలను అవివరంగానే భావించాలని ఆయన అన్నారు.

"జమైతే ఇస్లామ్"తో సత్సంబంధాలు నెలకొల్పుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ముస్లిములలో పవిత్రులు, దేశభక్తులు వుంటారని కొన్ని వందల సంవత్సరాల అనంతరం అత్యవసర పరిస్థితిలో ఆర్.ఎస్.ఎస్ గ్రహించగలిగిందన్నారు ఆర్. ఎస్. ఎస్. దే బాధ్యత అని జమైతే ఇస్లామీ అన్నట్లు విమర్శించిందిగదా యని ఒక విలేకరి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తనరాజకీయ ప్రయోజనాల కొరకే కాంగ్రెసు దేశంలో మత కలహాలను సృష్టించిందని, ఆర్. యస్. యస్, జమైతే ఇస్లామీలు పరస్పరం తెలుసుకున్నాయన్నారు.

తమ సంస్థ రాజకీయాలలో జోక్యం చేసుకోదని ఆయన అన్నారు. పత్రికా విలేకరుల గోష్టిలో రాజకీయాలపై చర్చ జరగటాన్ని గురించి ప్రశ్నించగా విలేకరులు ప్రశ్నించినందువలన తాను చెప్పవలసి వచ్చిందన్నారు.

జనసంఘ్ ఆర్. యస్. యస్‌ల సంబంధాలపై పలు ప్రశ్నలకు జవాబు చెబుతూ రాజకీయ పార్టీలలోచేరే స్వేచ్ఛ ఆర్.ఎస్.యస్. కార్యకర్తలకు వున్నదన్నారు. ఇతరపార్టీలు అనుమతించినందువల్లనే ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలుజనసంఘ్‌లో చేరారన్నారు. కాంగ్రెస్, సోషలిస్టు పార్టీలలో కూడ ఆర్. ఎస్. ఎస్ సభ్యులున్నారని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అత్యవసర పరిస్థితి కాలంలో ఆర్. యస్. యస్. నిర్వహించిన పాత్రను ఆయన వివరించారు. ఢిల్లీలో ఒక కార్యక్రమానికి పిలుపునిస్తే అది చిట్టచివరి కార్యకర్తవరకు సమాచారం అందేలా ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. నవంబరు 14న 125 వేల మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారన్నారు.

అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా రహస్యంగా సాహిత్యాన్ని పంపిణీ చేశారని, సమావేశాలు జరిపారని తెలిపారు. 30 వేల మంది రహస్య కార్యకలాపాలలో పాల్గొనగా కనీసం ఒక శాతం మందినికూడ ప్రభుత్వం అరెస్టు చేయలేకపోయిందన్నారు.

దేశంలో 60 లక్షలమంది సభ్యులున్నారని ఆంధ్రప్రదేశ్‌లో ఏడు లక్షల మంది వున్నారని ఆయన చెప్పారు

"ప్రజాస్వామిక" దేశాలలో ఆర్.యస్.యస్. కు "శాఖలు"న్నాయని ఆయన వెల్లడించారు. అత్యవసర పరిస్థితి కాలంలో లండన్‌లో 500 మంది ఒక సమావేశాన్ని నిర్వహించామన్నారు.

పత్రికా విలేకరులగోష్టికి ఆంధ్రప్రదేశ్ ప్రచారక్ శ్రీ యస్. సోమయ్య, డాక్టర్ యం. డి.రామారావులుకూడా హాజరయ్యారు.

# చరణ్‌సింగ్ ఆదేశాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో రిట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

శాసనసభను రద్దు చేయాల్సిందిగా గవర్నరుకు సలహా యిచ్చి ప్రజల తీర్పును పొందాల్సిందిగా పంజాబ్ ముఖ్యమంత్రికి కేంద్ర హోం మంత్రి యిచ్చిన ఆదేశాన్ని సవాల్‌చేస్తూ నలుగురు పంజాబ్ శాసన సభ్యులు నేడు ఢిల్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. రిట్‌పిటిషన్ వేసినవారు శ్రీమతి సజిద్‌బేగం, సర్దార్ దర్బారాసింగ్ సర్దార్ హరి చరణ్‌సింగ్ గోర్డియార్ సైని.

# నిర్బంధ డిపాజిట్ రద్దుకై ప్రభుత్వోద్యోగుల విజ్ఞప్తి

### ప్రధాన మంత్రితో ఉద్యోగుల నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

నిర్బంధ డిపాజిట్ పథకాన్ని తక్షణం రద్దుచేసి యిప్పటివరకు జమకట్టిన మొత్తాన్ని తిరిగి యివ్వాలని కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త సంప్రదింపుల యంత్రాంగ ప్రతినిధివర్గం ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకుని డిమాండ్ చేసింది

సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ యీ విషయాన్ని నేడు పత్రికా ప్రకటనలో తెలియచేశారు ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయి వాయిదా కరువుభత్యంను ఏకపక్షంగా నిలుపుచేయటంపై ప్రభుత్వ ఉద్యోగుల వైఖరిని ప్రధాన మంత్రికి వివరించటం జరిగింది.

వినిమయ ధరల సూచిక తయారు చేయటంలో తప్పులను ప్రతినిధివర్గం వివరిస్తూ యీ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతూ కార్మిక మంత్రికి ఆదేశాలు జారీ చేయాలని ప్రతినిధివర్గం కోరింది.

పత్రికాస్వేచ్ఛ, యితర పౌరహక్కులను పునరుద్ధరించటం ద్వారా అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన అన్యాయాల తొలగింపుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలపట్ల ప్రతినిధివర్గం కృతజ్ఞతలు తెలిపింది.

వగసాధింపు చర్యలకు గురైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరినీ తిరిగి చేర్చుకొనే విషయాన్ని పునఃపరిశీలించాలని వారు విజ్ఞప్తి చేశారు.

దేశ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పారిశ్రామిక సామరస్యాన్నికాపాడేందుకు ప్రయత్నిస్తే ఉద్యోగుల ప్రయోజనాలను ప్రభుత్వం చూస్తుందని శ్రీ దేశాయ్ చెప్పినట్లు శ్రీ బెనర్జీ తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధాన మంత్రిని కలుసుకొన్న ప్రతినిధి వర్గంలో శ్రీ బెనర్జీతోపాటు శ్రీ రఘువీర్ సింగ్, యస్ మధుసూదన్, ప్రియగుప్తా, ఓ. పి. చౌబే, పి. యస్. శర్మ, విమల్ దే, కె యం. మాథ్యూలున్నారు.

# బొగ్గు రంగానికి వార్షిక ప్రణాళికలో 10 శాతం కోత

న్యూఢిల్లీ, ఏప్రిల్, 21

బొగ్గురంగానికి సంబంధించి 1977-78 వార్షిక ప్రణాళిక మొత్తంలో 10 శాతం కోతకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఇంధన మంత్రిత్వ శాఖలు నిన్న అంగీకరించాయి.

నేడిక్కడ ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. యం. పటేల్, ఇంధన మంత్రి శ్రీ పి. రామచంద్రన్ మధ్య జరిగిన సమావేశంలో పై నిర్ణయం తీసుకోబడినట్లు తెలుస్తున్నది.

పై నిర్ణయం ఫలితంగా బొగ్గుపరిశ్రమ రంగ వార్షిక ప్రణాళిక మొత్తం రు. 248 కోట్ల నుండి రు. 224 కోట్లకు తగ్గుతుంది.

# మరింత కృతనిశ్చయంతో ఆర్థిక కార్యక్రమం అమలు

### — ముఖ్యమంత్రి ప్రకటన

వరంగల్, ఏప్రిల్ 21

మరింత దీక్షతో 20అంశాలకార్యక్రమం అమలును కొనసాగించాలన్న కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం వున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ చెప్పారు.

గత రాత్రి ఎన్నాలలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో 41 సీట్లలో కాంగ్రెసు గెలుపొందడం, కాంగ్రెసుపట్ల ప్రజలకు గల విశ్వాసాన్ని సూచిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం బంజరు భూముల పంపిణీతో పాటు చేనేత కార్మికులకు అన్ని సౌకర్యాలను కల్పించటం జరుగుతుందన్నారు

హరిజనులు, ఇతర బలహీన వర్గాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని హెచ్చరిస్తూ, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కూడా అన్నారు.

గ్రామాలలో భూస్వాములకు మద్దతుగా బలహీన వర్గాల వారిని వేధిస్తున్న పోలీసు అధికారులను కూడా ఆయన హెచ్చరించారు

వన్నాలవద్ద రక్షిత మంచినీటి సరఫరా పథకానికి,బస్‌స్టేషన్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

# ప్రధానితో చెన్నారెడ్డి భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ యం. చెన్నారెడ్డి నేడు ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ను కలుసుకున్నారు.

# త్వరలో ప్రారంభం కానున్న రెండు భారీ పరిశ్రమలు

### చిత్తూరు జిల్లాలో

తిరుపతి ఏప్రిల్ 22

చిత్తూరు జిల్లాలో రు. 3¼ కోట్ల పెట్టుబడితో ఆరునెలల లోపుగా పని ప్రారంభం కానున్న రెండు భారీ పరిశ్రమల్లో 330 మందికి వుద్యోగ అవకాశం లభించనున్నట్లు పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంకట్రామయ్య తెలియ జేశారు.

రేణిగుంట సమీపంలో గాజుల మాండ్యం వద్ద రు. 1¼ కోట్ల పెట్టుబడితో ప్రారంభం కానున్న ఇంజనీర్ స్టీల్ అండ్ కాస్టింగ్ పరిశ్రమలో 80 మందికి, సత్యవేడుతాలూకా వరదయ్య పాలెంలో రు. 2 కోట్ల పెట్టుబడితో ప్రారంభం కానున్న అవంతి చర్మ పరిశ్రమలో 250 మందికి వుద్యోగావకాశాలున్నట్లు పై రెండు పరిశ్రమలకు భవన వసతి కూడా పూర్తయినట్లు శ్రీ వెంకట్రామయ్య వివరించారు.

రు, 40 లక్షలతో డి ఆయిల్డు కేక్ అండ్ సాల్వెంట్ ఆయిల్, రు 30 లక్షలతో బేరియంకార్బొనేట్ అండ్‌సోడియమ్‌సల్ఫేట్ మధ్య రకం పరిశ్రమలు గాజులమాండ్యం పారిశ్రామిక వాడలో 1976లో పని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ రెండు పరిశ్రమలు గాకుండా రు 102 లక్షల పెట్టుబడితో 620 మందికి ఉద్యోగ వసతి కల్పించే 80 చిన్నతరహా పరిశ్రమలు ప్రారంభించబడినట్లు కూడా చెప్పారు.

జిల్లాలో స్వయం ఉపాధికల్పనా పథకం క్రింద రు 31 లక్షలవ్యయంతో 65 మంది విద్యావంతులైన నిరుద్యోగులకు వృత్తి కల్పించినట్లు చెప్పారు.

ఇందులో రు 25 లక్షల వరకు బ్యాంకుల ద్వారా పెట్టుబడి లభించినట్లు తెలిపారు.

(వి. వి )

# వినుకొండలో దొంగతనం

వినుకొండ, ఏప్రిల్ 21

గుంటూరుజిల్లా వినుకొండలో శ్రీ గర్రె సత్యం యింటిలో యీనెల 15న దొంగలు పడి సుమారు రు 8 వేల విలువగల వస్తువులు దొంగిలించారు.

ఇందులో రు. 5 600 నగదు, కొంత బంగారం వుంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి.)

---

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫా S. T. U.

స్కీము నెం. 208/77

(ఆంధ్రప్రదేశ్ మోటారువాహనముల రూల్సు
1964 యొక్క 315వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటియైన, సక్రమమైన పద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా/రూటుకు సంబంధించిన రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయపడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయుండినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారు చేసినది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68-సిలో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియజేస్తున్నాం.

### షెడ్యూలు I

| | |
|---|---|
| 1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు. | వినుకొండ-పుల్లలచెరువు |

### షెడ్యూలు II

| | |
|---|---|
| 1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు), | వినుకొండ-పుల్లలచెరువు (వయా) వెంకుపాలెం, వెల్లటూరు (45 కి. మీ.) |
| 2 ఏరియా బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవుతో రూట్లయొక్క పేర్లు) | |
| 3. పట్టణ సర్వీసా లేక మొఫిషల్ సర్వీసా లేక రెండూనా. | మొఫిషల్ సర్వీస్ స్టేజి కారేజి. |
| 4 పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతరవ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపవలసిన గరిష్ఠ మరియు కనిష్ఠ వాహనముల సంఖ్య. | దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజి కారేజిపర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువతెలియపర్చబడిన బస్సులు నడుపుటకు ఉద్దేశించబడినది. |
| (ఎ) గరిష్ఠ సంఖ్య | 3 |
| (బి) కనిష్ఠ సంఖ్య | 1 |
| (సి) టైపు | సెలూన్ |
| (డి) కెపాసిటి | 39.60 సీటింగ్ కెపాసిటి |
| 5 పూర్తిగాలేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడుపవలసిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య. | దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది.<br>గరిష్ఠ సంఖ్య : 12<br>కనిష్ఠ సంఖ్య : 4 |
| 6 ప్రత్యేక సందర్భాలలో సమకూర్చటానికి వీలుగాను సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య. | ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా ఉంచబడును. |
| 7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మతులకు చేయదలచిన ఏర్పాట్లు. | ప్రస్తుతం ఉన్న మరియు ఉద్దేశించబడిన ఎ పి ఎస్.ఆర్.టి సి, డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను సమకూరుస్తాయి. |
| 8 ప్రయాణీకుల సౌకర్యానికి చేయదలచిన ఏర్పాట్లు. | ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారిప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా వేసవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి సంకల్పించబడినది. |
| 9 రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్థానాలు మరియు హాల్టులకు చేయదలచిన ఏర్పాట్లు. | బస్ స్టేషన్‌లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలవద్ద టైము టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి. |
| 10. ప్రయాణీకులు అదనంగా సామాగ్రిని తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడిందా ? | ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజికి అదనంగా వార్తా పత్రికల పార్శిళ్ళు వ్యక్తులు వెంటరాని పార్శిళ్ళు మరియు పోస్టలు మెయిల్ సంచులు అనుమతించబడతాయి. |
| 11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా, | — |

(సం.) ఆర్. ప్రభాకరరావు,

ముషీరాబాద్
హైదరాబాదు -20
ది 28.3.77

హోదా జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ)

---

*నోటు : స్కీము ఈ దిగువవాటికి వర్తించదు :*

1. టౌన్ సర్వీస్ రూట్లకు సంబంధించి స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు మరియు ప్రకటించబడిన ప్రాంతంలో పూర్తిగా ప్రయాణించే రూటు కల్గి మంచి వాతావరణం ఉన్న రూటుమీద స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు

మరియు

2. ప్రకటించబడిన రూటులో 8 కిలోమీటర్లకంటె దూరంలేని రూటు లేక రూట్లమీద స్టేజి క్యారేజి పర్మిట్లున్నవారు.

# రేడియో

ఆదివారం ఏప్రిల్ 24
శక 1899 .*. వైశాఖ 4

## హైదరాబాద్-ఎ

ప్రసారము I

6 00 వందేమాతరం. 6.55 వార్తలు వసినేమా 7-45 చిత్రపీమ 9.45 ఈనాటి పుస్తకం 9 50 ప్రత్యేక 10.00 ... గోదావరి జిల్లా వ్యవసాయ లేఖ 7 15 ఆన ప్రసారసమాప్తి

ప్రసారము II

12 05 టి ఎస్ చంద్ర శరన్ సేఋవు 1 00 చిత్రపీమ 2-10 బాలవినోదం 3 00 నాటిక, 4 00 ప్రసార సమాప్తి

ప్రసారము III

5 15 సంగీతసుధ చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్లై గానం 8 00 మీ కోరిన పాటలు 9.30 కరెంట్ ఎఫైర్స్: 10 00 హరికథ: 11.00 ప్రసార సమాప్తి.

## విజయవాడ

ప్రసారము

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచారలేఖ; 7.15 జానపద గేయాలు; 7.30 చెరకులు; 7-45 చిత్ర తరంగిణి; 10.10 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్ర తరంగిణి: 1.10 సినిమా పాటలు: 3 00 నాటిక; 4 00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 బుర్రకథ / భజనావళి: 7.00 హాస్య-ప్రియ: 8 00 జనవాణి: 9 15 లలిత సంగీతం: 9.30 కరెంట్ ఎఫైర్స్: 10.00 హరికథ: 11-10 ప్రసారసమాప్తి.

# మార్కెట్ ధరలు

విజయవాడ ఏప్రిల్ 22

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ సెక్రటరీ నేడు అందజేసిన 21—4—77 నాటి టోకు ధరలు క్వింటాల్‌కు (వంటి ఖర్చులు, పన్నులు మినహా)

### ధాన్యం

| | మసూరి | అక్కుళ్ళు |
|---|---|---|
| విజయవాడ | 1[illegible]8 00 | 92 00 |

### బియ్యం

| | | |
|---|---|---|
| విజయవాడ | 184 00 | 155.00 |

### అపరాలు

| | కందులు | మినుములు |
|---|---|---|
| విజయవాడ | 230 00 | 255.00 |
| రాజమండ్రి | 205 00 | 260 00 |
| గుంటూరు | 23[illegible] 00 | 255.00 |

| | పెసలు | శనగలు |
|---|---|---|
| విజయవాడ | 195 00 | 155.00 |
| రాజమండ్రి | 205 00 | — |
| గుంటూరు | 180 00 | 150 00 |

### వేరుశెనగ

| | పప్పు | నూనె |
|---|---|---|
| విజయవాడ | — | 870 00 |
| నంద్యాల | 400 00 | 820 00 |

### బెల్లం

| | 1వ రకం | 2వ రకం |
|---|---|---|
| అనకాపల్లి | 179 00 | 156 00 |
| తాడేపల్లిగూడెం | 165.00 | 150 00 |

### ధనియాలు

| | |
|---|---|
| విజయవాడ | 660.00 |

### పసుపు

| | కొమ్ములు | దుంపలు |
|---|---|---|
| దుగ్గిరాల | 520 00 | 49 00 |
| కడప | 516 00 | 462 00 |

### మిర్చి

| | 1వ రకం | 2వ రకం |
|---|---|---|
| గుంటూరు | 800 00 | 700 00 |

### చింతపండు

| | 1వ రకం | 2వ రకం |
|---|---|---|
| విజయవాడ | 390 00 | 300 00 |

### బంగారం-వెండి

| | 10 గ్రాములు |
|---|---|
| బంగారం స్టాండర్డు | 606 00 |
| వెండి ప్యాట (కిలో) | 1300.00 |


నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
విజయవాడ...అప్సర A.C.
గుంటూరు...శ్రీవిజయలక్ష్మి
J.S. ఫిలింస్....
ఖలీఫా కలర్
వెరైటీ రిలీజ్...
రణధీర్ కపూర్ రేఖా, ప్రాణ్
దర్శకత్వం: ప్రకాష్ మెహ్రా
సంగీతం: R.D. బర్మన్


“పుట్టినప్పుడు విన్నాన్నను, నాకు ఎవరికీ మాటలు రావు, మా అంత పెద్దయింతర్వాత నువ్వు మా కంటే బాగా మాట్లాడతావ్”
మూగ పిల్ల మనోవేదన చూడండి!
ఏప్రిల్ 28 విడుదల!
సత్యచిత్ర
అడవి రాముడు
సినిమాస్కోప్ ఈస్ట్‌మన్ కలర్
పాల్ డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీకంబైన్స్
విడుదల లక్ష్మీ ఫిలింస్
దర్శకత్వం కె.రాఘవేంద్రరావు B.A.
నిర్మాతలు సత్యనారాయణ, సూర్యనారాయణ




విశాలాంధ్ర ప్రేక్షకులకు, అభిమానులకు బంగారు బొమ్మలు మొదటివారం
వసూలైన మొత్తాన్ని మిగిలిన చిత్రాలతో పోల్చి ప్రకటిస్తున్నాము.

| చిత్రములు | వసూలైన మొత్తం | కేంద్రములు | ప్రదర్శనలు |
|---|---|---|---|
| దసరాబుల్లోడు | 1039440 | 38 | 1090 |
| బంగారుబాబు | 1026760 | 39 | 941 |
| మంచిమనుషులు | 1141200 | 37 | 744 |
| బంగారుబొమ్మలు | 1245197 | 33 | 848 |

నేడే జగపతి ఆర్ట్ పిక్చర్స్ బంగారు బొమ్మలు 10 వ, రోజు
కథ నిర్మాత దర్శకత్వం వి బి రాజేంద్రప్రసాద్ B.Sc.
ఈస్ట్‌మన్ కలర్
అన్నపూర్ణ
బంగారుబొమ్మలు మిగిలిన 7 కేంద్రములు అమ్మకటవలన ఇందులో కలపలేదు.


మీ ప్రోత్సాహమే-ఈ శతదినోత్సవం! సాహసాత్మకమైన నా ప్రయోగాన్ని
ఆదరించి నవ్యతకు నివాళులర్పించిన అఖిలాంధ్ర ప్రజాసముదాయానికి,
కళాత్మలకు కృతజ్ఞతాపూరితమైన నా నమస్సులు.
మీ -

దాన వీర శూర కర్ణ
కలర్
100
శతదినోత్సవము

మాటలు
కవిరాజు, కళాప్రపూర్ణ
డా॥ కొండవీటి వెంకటకవి
పాటలు
పద్మశ్రీ, డా॥ సి నారాయణరెడ్డి
డా॥ దాశరధి
సంగీతం
సంగీతసామ్రాట్ పెండ్యాల నాగేశ్వరరావు
నృత్యం
వెంపటి సత్యం

ఛాయాగ్రహణం
కన్నప్ప
కళాసహకారం
కె యస్ యస్ మూర్తి
సోమనాథ్
కూర్పు
జి డి జోషి
వేషధారణ
ముత్తు
అలంకరణ
మేకా రామారావు
పబ్లిసిటి డిజైన్స్
గంగాధర్

ఆంధ్రా: విజయా పిక్చర్స్
నైజాం: శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్

21-4-77 నుండి పటమట-రామకృష్ణలో ఉదయం ఆటతో ప్రారంభం.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : సి. రాఘవాచారి, ముద్రణ విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No 3118/57.